ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY




బుధవారం 06 మే 2026 | సంపుటి: 28 సంచిక: 40
Wednesday 06 May 2026 | Vol.No 28 Issue No .40
హైదరాబాద్ | Hyderabad
పేజీలు: 12+12
వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
www.visionandhra.in

## ఏరోస్పేస్ దిగ్గజాలకు తెలంగాణ వ్యూహాత్మక భాగస్వామి

- డ్రోన్ టెక్నాలజీ, శాటిలైట్ కమ్యూనికేషన్స్ లోనూ గ్లోబల్ లీడర్
- ఎకోసిస్టమ్, ఇన్నోవేషన్, ఆర్అండ్ డీ, ఇండస్టీ రెడీ వర్క్ ఫోర్స్ పైదృష్టి
- 'ఐటీపీ ఏరో - ఇండియా' ప్లాంట్ కు మంత్రి శ్రీధర్ బాబు భూమిపూజ



హైదరాబాద్,మే5 : అంతర్జాతీయ ఏరోస్పేస్ దిగ్గజాలకు తెలంగాణను ఒక వ్యూహాత్మక భాగస్వామిగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. రాష్ట్రాన్ని కేవలం విడిభాగాల తయారీకే పరిమితం చేయకుండా.... గ్లోబల్ ఏరోస్పేస్ ఆర్ అండ్ డీ హబ్‌గా మార్చేందుకు అవసరమైన 'కాంప్రహెన్సివ్ రోడ్డు మ్యాప్'ను సిద్ధం చేస్తున్నామన్నారు. మిగతా 2లో..

## ప్రాణహిత-చేవెళ్లకు జాతీయ హోదా కల్పించాలి

- పోలవరంకు జాతీయ హోదా ఇచ్చి, తెలంగాణను విస్మరిస్తే ఎలా
- ఒక్క ప్రాజెక్టుకు కూడా జాతీయ హోదా ఇవ్వక పోవడం వివక్షే
- ధాన్యాన్ని కేంద్రం తీసుకోకుండా కొర్రీలు పెట్టడం సరికాదు
- నిధుల విడుదలలో జాప్యం చేయడం రైతుల్ని మోసం చేయడమే
- పంట వ్యర్థాలను కాల్చకుండా బయో గ్యాస్ ప్లాంట్‌లకు సరఫరా
- ప్రధాని మోడీకి భట్టి విక్రమార్క విజ్ఞప్తి




రాజన్నసిరిసిల్ల,మే5 : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ పర్యటనను పురస్కరించుకుని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో డిజైన్ చేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును తక్షణమే జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. సిరిసిల్లా జిల్లా గంబిరావుపేట గ్రామంలోని పంతులుగారి తోటలో బయోస్ట్రాటమ్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ నిర్మాణానికి మంగళవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వర్ రావు, పొన్నం ప్రభాకర్ లతో కలిసి భూమి పూజ చేశారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం తెలంగాణలోని ఒక ప్రధాన సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పిస్తామని నాటి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాల్సిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వంపై ఉందని ఆయన గుర్తు చేశారు. 2014లో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లోని పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించినప్పటికీ, తెలంగాణలో ఏ ఒక్క మిగతా 2లో..

## బిఆర్ఎస్, బిజెపి కుమ్మక్కు రాజకీయాలు

- కాళేశ్వరంపై సిబిఐ విచారణ ఎందుకు తొక్కి పెట్టారు,
- వరంగల్ రైతుమేళా కార్యక్రమంలో మంత్రి పొంగులేటి



హనుమకొండ,మే5 : బిఆర్ఎస్, బిజెపిలవి కుమ్మక్కు రాజకీయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. బిఆర్ఎస్‌తో కుమ్మక్కు కాకపోతే కాళేశ్వరంపై సిబిఐ విచారణకు ఎందుకు ఆదేశించడం లేదన్నారు. మోడీకి దమ్ముంటే తెలంగాణకు వచ్చేలోగా సిబిఐ విచారణకు ఆదేశించాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రైతుల పక్షపాత ప్రభుత్వం నడుస్తోందని మంత్రి పొంగులేటి మిగతా 2లో..

## ఇద్దరు భారతీయ జర్నలిస్టులకు పులిట్జర్




న్యూఢిల్లీ,మే5 : భారతీయ ఇలుస్ట్రేటర్ ఆనంద్ ఆర్కే, జర్నలిస్టు సుపర్ణ శర్మ.. 2026 పులిట్జర్ అవార్డును గెలుచుకున్నారు. ఇలుస్ట్రేటెడ్ రిపోర్టింగ్ అండ్ కామెంటరీ విభాగంలో వాళ్లు ఈ అవార్డు చేజిక్కించుకున్నారు. ట్రాప్డ్ అనే కథనం కోసం ఆ ఇద్దరు జర్నలిస్టులతో మిగతా 2లో..

## బెంగాల్, అసోంలలో ఓట్ చోరీ

### జనాదేశ్‌ను చోరీచేసిన బిజెపి

### మరోమారు రాహుల్ విమర్శలు

న్యూఢిల్లీ,మే5 : బెంగాల్, అసోంలో ఓటు చోరీ జరిగిందని విపక్షనేత రాహుల్ మరోమారు ఆరోపించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు దేశ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మిగతా 2లో..

## బెంగాల్, అసోంలకు బిజెపి పరిశీలకుల నియామకం

- అమిత్ షా, జెపి నడ్డాలకు పార్టీ బాధ్యతలు



న్యూఢిల్లీ,మే5 : పశ్చిమ బెంగాల్, అసోంలలో బీజేపీ ఘన విజయం సాధించిన నేపథ్యంలో అక్కడ ప్రభుత్వాల ఏర్పాటుకు బిజెపి రంగం సిద్ధం మిగతా 2లో..

## కాళేశ్వరంపై సిబిఐ విచారణ ఎందుకు చేయరు

- బిఆర్ఎస్‌తో బిజెపి కుమ్మక్కు రాజకీయాలకు నిదర్శనం
- కేంద్రమంత్రులు బండి, కిషన్ రెడ్డిలు సమాధానం చెప్పాలి
- టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్



హైదరాబాద్,మే5 : కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో అవినీతిపై సీబీఐ విచారణ ఎందుకు ఆలస్యం అవుతుందో సమాధానం చెప్పాలని తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలను టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈనెల 10వ తేదీన ప్రధాని మోదీ తెలంగాణలో పర్యటించనున్నారని.. ఆ లోపు దీనిపై స్పష్టత ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్ గాంధీ భవన్‌లో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టు విషయం లో సీబీఐ దర్యాప్తుపై ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. దీనిపై కేంద్ర మంత్రి బండి సంజయ్ సమాధానం చెప్పాలని పేర్కొన్నారు. బండి సంజయ్ కేంద్ర మంత్రి అనే ఫీలింగే రావటం లేదని చెప్పారు. గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో రూ. వేల కోట్ల అవినీతికి పాల్పడిందని విమర్శించారు. మిగతా 2లో..

## ప్రధాని పర్యటనలో భారీ భద్రత

- కట్టుదిట్టమైన భద్రతా చర్యలు,
- అధికారులతో సమీక్షలో సిఎస్ ఆదేశం



హైదరాబాద్,మే5 : ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ మే 10వ తెలంగాణలో పర్యటించనున్న నేపథ్యంలో భద్రతా పరంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణా రావు ఆదేశించారు. అలాగే తగిన భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడా పొరపాట్లు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రధాని పర్యటన ఏర్పాట్లపై మంగళవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణా రావు సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రధాన మంత్రి పర్యటనకు సంబంధించి జరుగుతున్న ఏర్పాట్ల మిగతా 2లో..

## ఇచ్చిన హామీలకు ..పాలనకు పొంతన లేదు

- కాంగ్రెస్ సర్కార్‌ను సాగనంపడమే ఉత్తమం
- గజ్వేల్ బిజెపి సభలో ఈటెల రాజేందర్ వ్యాఖ్య



సిద్దిపేట,మే5 : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి చెప్పిన మాటలకు ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఆయన చేస్తున్న పనులకు ఎక్కడా పొంతన లేదని ప్రజలు చెప్పుకొనే పరిస్థితి వచ్చిందని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీని ఎన్ని శాపనార్థాలు పెట్టినా వేస్ట్ అని.. మళ్ళీ ఎన్నికలు వచ్చినప్పుడు ఓడిస్తే తప్ప మనకు మన:శాంతి లేదని ప్రజలు అనుకుంటున్నారని చెప్పారు. మంగళవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో బీజేపీ నేతల సమావేశంలో ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ.. రిటైర్ మిగతా 2లో..

## బెంగాల్లో నేను ఓడిపోలేదు... రాజీనామా చేయను

- బిజెపి కుట్రలతో గెలిచింది.. తొత్తుగా మారిన ఎన్నికల సంఘం
- ప్రధాన విలన్ ఎన్నికల కమిషనర్ ..మమతా బెనర్జీ వ్యాఖ్యలు



కోల్‌కతా,మే5 : పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో బీజేపీ కుట్రలతోనే గెలిచిందని టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ అన్నారు. బీజేపీకి ఈసీ ఏజెంట్‌గా మారిందని ఆక్షేపణ తెలిపారు. ఈ ఎన్నికలో ప్రధాన మిగతా 2లో..

## మక్కల కొనుగోళ్లలో కావాలనే జాప్యం

- రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వం
- నేటిలోగా సమాధానం రాకపోతే ఆందోళన తీవ్రం
- ప్రభుత్వాన్ని హెచ్చరించిన కెటిఆర్



జనగామ,మే5 : రాష్ట్రంలో సుమారు 14 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న పండించారని, అయితే ఆ మేరకు కొనుగోలు ప్రణాళికలు రూపొందించలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వం కేవలం 10 లక్షల టన్నుల పంటను మాత్రమే కొనుగోలు చేయాలని భావిస్తోందని, మిగతా పంటను నిర్లక్ష్యం చేస్తున్నదని విమర్శించారు. పంటను కొనుగోలు చేయకుండా ఆలస్యం చేయడం వల్ల వర్షాల కారణంగా పంట దెబ్బతింటుందని, దీంతో రైతులు మిగతా 2లో..

## రైల్వేజోన్ ఏర్పాటుపై సిఎం చంద్రబాబు హర్షం

- చిరకాల స్వప్నం నెరవేరిందని ఎక్స్‌లో పోస్ట్



అమరావతి,మే5 : విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు చేస్తూ గెజిట్‌ను విడుదల చేయడంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం మిగతా 2లో..

## తమిళనాట కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు కసరత్తు



- 7న ప్రమాణం చేస్తామని ప్రకటించిన టివికె
- గవర్నర్‌కు లేఖ రాసిని టివికె చీఫ్ విజయ్

చెన్నై,మే5 : తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఏకైక పెద్ద పార్టీగా నిలిచిన తమిళగ వెట్రి కళగం పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు సన్నాహకాలు చేస్తోంది. పార్టీ అధినేత విజయ్ శాసనసభాపక్ష నేతగా ఎన్నిక కావడంతో ఈనెల 7న కొత్త ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో ప్రమాణస్వీకర కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నాయి. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే అనూహ్యంగా 108 స్థానాల్లో విజయం సాధించిన ప్పటికీ ప్రభుత్వం ఏర్పాటు అవసరమైన మ్యాజిక్ ఫిగర్ 118 సీట్లను దక్కించుకోలేకపోయింది. మెజారిటీకి మిగతా 2లో..

## చురుకుగా రబీ ధాన్యం సేకరణ

- మిల్లుల వద్ద అన్‌లోడింగ్ పెంచాలి,
- ధాన్యం తరలించేందుకు లారీలు పెంచాలి
- నల్లగొండలో ఆకస్మిక పర్యటన చేసిన స్టీఫెన్ రవీంద్ర



నల్లగొండ,మే5 : రబీ ధాన్యం సేకరణలో భాగంగా మిల్లుల వద్ద అన్‌లోడింగ్ పెంచాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర ఆదేశించారు. అన్‌లోడింగ్ తోపాటు, వెహికల్ రోటేషన్, కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం తరలించడం,లారీలు, హమాలీలను పెంచాలని ఆయన ఆదేశాలు జారీ మిగతా 2లో..

## రైల్వేజోన్ ఏర్పాటుపై సీఎం చంద్రబాబు హర్షం

చేశారు. ఈ రైల్వే జోన్ ఏర్పాటు చిరకాల ప్రజల స్వప్నం నెరవేరిందని తెలిపారు. మంగళవారం విశాఖపట్నం రైల్వే జోన్ ఏర్పాటు చేస్తూ కేంద్ర ప్రభుత్వ గెజిట్ విడుదల చేసింది. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా స్పందించారు. ఏపీ విభజన్న మన్నించి చరిత్రాత్మక గెజిట్‌ను విడుదల చేసిన ప్రధాని నరేంద్ర మోదీ, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కు ధన్యవాదాలు తెలియ జేస్తున్నట్లు చెప్పారు. 2026, జూన్ 1వ తేదీ నుంచి విశాఖపట్నం కేంద్రంగా జోన్ అధికారిక కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయని సీఎం చంద్రబాబు వివరించారు. వాల్తేరు డివిజన్ పునర్వ్యవస్థీకరణలో భాగంగా పలాస - ఇచ్ఛాపురం వంటి కీలక సెక్షన్లను విశాఖ డివిజన్‌లో విలీనం చేయడం ద్వారా ఉత్తరాంధ్ర రవాణా రంగం ముఖచిత్రాన్ని మారుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నూతనంగా ఏర్పాటైన విశాఖపట్నం డివిజన్, రాయగడ డివిజన్ల మధ్య సమన్వయంతో రైల్వే వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని ఏపీ సీఎం ఆకాంక్షించారు. రాష్ట్రాభివృద్ధికి.. ప్రత్యేకించి ఉత్తరాంధ్ర పారిశ్రామిక వృద్ధికి ఈ రైల్వే జోన్ ఏర్పాటు దోహద పడుతుందని సీఎం చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. ఇదిలావుంటే విశాఖ రైల్వేజోన్ ఏర్పాటు రాష్ట్ర ప్రగతిపై కూటమి ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు నిదర్శనమని ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు అన్నారు. కొత్త రైల్వేజోన్‌తో రైళ్ల సంఖ్య పెరిగి కనెక్టివిటీ పెరుగుతుందన్నారు. రాయగడ డివిజన్ పరిధిలోకి కేకేలైన్ వెళ్లినా ఎలాంటి నష్టం ఉండదని తెలిపారు

## తమిళనాట కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు కసరత్తు

మరో 10 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం ఉంది. టీవీకే సారథ్యంలోని ప్రభుత్వానికి మద్దతిచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ సుముఖంగా ఉందని వినిపిస్తోంది. వామపక్ష పార్టీలు సైతం టీవీకే నేతలతో సంప్రదింపులు సాగించనున్నట్లు చెబుతున్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్-5, వీసీకే-2, సీపీఐ-2, సీపీఎం-2 సీట్లు గెలుచుకున్నాయి. ఐయూఎంఎల్, డీఎండీకే, పీఎంకే పార్టీలను నుంచి కూడా టీవీకేకు మద్దతు లభించే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. కాగా, ప్రభుత్వం ఏర్పాటుకు తమను ఆహ్వానించాల్సిందిగా గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్‌కు విజయ్ మంగళవారంనాడు లేఖ రాసినట్లు తెలుస్తోంది. మెజారిటీ నిరూపించు కునేందుకు రెండు వారాలు గడువివ్వాలని ఆ లేఖలో కోరినట్టు సమాచారం. మరోవైపు, ఓటమి నేపథ్యంలో ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ తన పదవికి రాజీనామా చేశారు. గవర్నర్‌ను కలిసి రాజీనామా పత్రాన్ని సమర్పించారు. దానిని గవర్నర్ వెంటనే ఆమోదించారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యేంత వరకు ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగాలని స్టాలిన్‌ను గవర్నర్ కోరారు.

## ప్రధాని పర్యటనలో భారీ భద్రత

వివరాలను ఆయన సమీక్షించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పర్యటనలో ప్రధానమంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నారు. దీంతో పాటు అదేరోజు బహిరంగసభలో పాల్గొననున్నారు. అందుకు అనుగుణంగా బ్లూ బుక్ ప్రకారం తగిన భద్రతా ఏర్పాట్లు, శాంతిభద్రతలు, ట్రాఫిక్, బందోబస్తు ఏర్పాట్లు చేయాలని పోలీసుశాఖకు ప్రధాన కార్యదర్శి సూచించారు. బేగంపేట్ విమానాశ్రయం, హెలిప్యాడ్‌లతో పాటు అన్ని వేదికల వద్ద తగినన్ని అగ్నిమాపక వాహనాలు ఏర్పాటు చేయాలని ఫైర్ సర్వీసెస్ శాఖ అధికారులను, అవసరమైన వైద్య సదుపాయాలు కూడా ఏర్పాటు చేయాలని, ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి కాన్వాయ్ పర్యటించే మార్గాలలో రోడ్లను పరిశీలించాలని ఏ వైన మరమ్మత్తులు ఉంటే యుద్ధప్రాతిపధికన పూర్తి చేయాలని పోలీసు, ఉఊఓఅ, రోడ్లు భవణాల శాఖల అధికారులను ఆదేశించారు. ప్రధాని పర్యటించే అన్ని ప్రాంతాల్లో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖను ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని, ప్రధానమంత్రి పర్యటన విజయవంతంగా జరిగేలా చూడాలని సూచించారు. సమావేశంలో డీజీపీ సీవీ ఆనంద్, స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్ , నవీన్ మిట్టల్, దానకిషోర్, వాణిప్రసాద్, హోంశాఖ ముఖ్య కార్యదర్శి శిఖా గోయల్, ఇంటిలిజెన్స్ అడిషనల్ డిజి అనిల్ కుమార్, హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి పోలీస్ కమిషనర్లు విసి సజ్జనార్, రమేష్ , సుమతి,్గ÷ర్ సర్వీసెస్ డీజీ, విక్రమ్ సింగ్ మన్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ముకుంద రెడ్డి, హైదరాబాద్ వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్, బిజెపి కుమ్మక్కు రాజకీయాలు

శ్రీనివాసరెడ్డి అన్నారు. రూ.లక్ష రుణమాఫీ చేసేందుకు గత ప్రభుత్వానికి పదేళ్లు పట్టిందని విమర్శించారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టినా రైతులకు రూ.21వేల కోట్లు చెల్లించామని చెప్పారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మెగా రైతు మేళా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో వరి వేస్తే ఉరి అన్నారని, కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వరివేసిన రైతులకు మద్దతు ధర కల్పిస్తూ.. సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నామన్నారు. 'రైతులకు ఎకరానికి రూ.12వేల ఆర్థిక సాయంతోపాటు వ్యవసాయ పరికరాలు ఇస్తున్నాం. కేంద్ర ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంట్‌కు రూ.1200 కోట్లు చెల్లిస్తున్నాం. రైతును రాజు చేసే వరకు విశ్రమించబోము' అని పొంగులేటి అన్నారు.

## ఇద్దరు భారతీయ జర్నలిస్టులకు పులిట్జర్

కలిసి నాటాలీ ఒబికో పియర్సన్ కూడా పనిచేశారు. ఈ ముగ్గురూ అవార్డును షేర్ చేసుకున్నారు. డిజిటల్ అరెస్టుకు చెందిన కథనాన్ని చాలా సునిశితంగా ప్రజెంట్ చేశారు. చాలా బలమైన విజువల్స్‌తో ఆ కథనాన్ని ప్రసారం చేశారు. దక్షిణాసియాలో సైబర్ నేరగాళ్ల ముఠా ఎలా పనిచేస్తుందన్న కోణంలో ట్రాప్డ్ కథనంలో చూపించారు. న్యూయార్క్‌లో సోమవారం జరిగిన కార్యక్రమంలో పులిట్జర్ ప్రైజ్ విజేతలను ప్రకటించారు. ఆరితేరిన సైబర్ నేరగాళ్లు ఎలా ఓ భారతీయ న్యూరాలజిస్టును బోల్తా కొట్టిస్తారో ట్రాప్డ్ స్టోరీలో ప్రజెంట్ చేశారు. ఇన్వెస్టిగేట్ జర్నలిజం విధానంలో ఈ కథనం సాగుతుంది. కథనంలో ఎడిటోరియల్ గాఢత ఎక్కువగా ఉన్నట్లు పులిట్జర్ బోర్డు ప్రశంసించింది. ట్రాప్డ్ ప్రాజెక్టు కోసం ముంబై ఆర్టిస్టు ఆనంద్ ఆర్కే బొమ్మలను గీశారు. గ్రాఫిక్ స్టోరీటెల్లింగ్‌లో అతను మాస్టర్. గతంలో ఆయన 2021లో ఈస్నర్ అవార్డు గెలుచుకున్నారు. బ్లూ ఇన్ గ్రీన్ అనే గ్రాఫిక్ నవలకు ఆ అవార్డు వచ్చింది. ఇక జర్నలిస్టు సుపర్ణ శర్మ ఈ కథనానికి రిపోర్టింగ్ చేశారు. బ్లూమ్‌బర్గ్‌కు చెందిన టోక్యో రిపోర్టర్ నటాలీ ఒబికో పియర్సన్ కూడా ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్ చేశారు. అంతర్జాతీయ రిపోర్టింగ్ కేటగిరీలో మరో భారతీయ జర్నలిస్టు అనిరుద్ధ్ ఘోసల్ పులిట్జర్ ప్రైజ్ గెలిచారు. అమెరికా బోర్డర్ పెట్రోలింగ్ పోలీసులకు చెందిన నిఘా వ్యవస్థల టెక్నాలజీ గురించి ఇన్వెస్టిగేట్ చేశారు.

## బెంగాల్, అసోంలలో ఓట్ చోరీ

మారాయి. పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) ఓటమి చెందడంతో కొందరు కాంగ్రెస్ నేతలు సంబరాలు చేసుకోవడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బెంగాల్, అస్సాం రాష్ట్రాల్లో జనాదేశాన్ని బీజేపీ చోరీచేసిందని ఆరోపించారు. ఇది కేవలం ఓ పార్టీ ఓటమి కాదని, దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను కూనీ చేసే ప్రమాదకర పరిణామం అని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. సంకుచిత రాజకీయ ప్రయోజనా లను పక్కనపెట్టి.. దేశ ప్రజాస్వామ్య పరిరక్షణపై అన్ని పార్టీలు దృష్టి సారించాలని ఈ సందర్భంగా రాహుల్ పిలుపునిచ్చారు. 'ఇది ఒక పార్టీకి సంబంధించిన విషయం కాదు. దేశ అస్తిత్వానికి సంబంధించిన సమస్య' అని ఆయన పేర్కొన్నారు. విపక్ష పార్టీల మధ్య అనైక్యత పెరుగుతున్న నేపథ్యంలో.. అది బీజేపీకి వరంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. బెంగాల్, అస్సాం రాష్ట్రాల్లో చోటుచేసుకున్న పరిణామాలు దేశ ప్రజాస్వామ్య వినాశనానికి సంకేతాలుగా పరిగణించాల్సిన అవసరం ఉందని రాహుల్ హెచ్చరించారు. విపక్షాలు పరస్పర విభేదాలను తగ్గించి, ప్రజాస్వామ్య రక్షణ కోసం ఒకే వేదికపైకి రావాలని సూచించారు. దేశ భవిష్యత్తు దృష్ట్యా రాజకీయ పార్టీలన్నీ బాధ్యతతో వ్యవహరించాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన అభిప్రాయపడ్డారు.

# శాసనసభా పక్ష నేతగా విజయ్ ఎన్నిక

చెన్నై,మే5 : తమిళనాడులో అత్యధిక స్థానాలు సాధించిన టీవీకే పార్టీ మెజారిటీకి కొద్ది దూరంలో ఉంది. ఇదే సమయంలో పార్టీ లెజిస్లేటివ్ లీడర్‌గా విజయ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆ పార్టీ ప్రకటించింది. మంగళవారం జరిగిన పార్టీ సమావేశంలో విజయ్‌ను శాసనసభాపక్ష నేతగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ఏర్పాటుపై కూడా చర్చించారు. ప్రభుత్వ ఏర్పాటుకు కొన్ని సీట్లు తక్కువగా ఉన్న అంశాన్ని నేతలు ప్రస్తావించారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు మాట్లాడుతూ.. రాజకీయపరంగా ఆత్మగౌరవం విషయంలో తమ పార్టీ రాజీపడబోదన్నారు. పొత్తు విషయంలోనూ తమ పార్టీ స్పష్టమైన వైఖరితో ఉందని ఆ పార్టీ నేతలు తెలిపారు. అధికారం చేపట్టేందుకు అవసరమైన మద్దతు కోసం తమ పార్టీ ఎవరినీ అడుక్కోబోదని తెలిపారు. ఇక, మెజారిటీ నిరూపించుకునేందుకు టీవీకే నేతలు గవర్నర్‌ను కలిసి 15 రోజుల సమయం కోరారు. 234 అసెంబ్లీ స్థానాలున్న తమిళనాడులో టీవీకే 108 సీట్లు సాధించి, అతిపెద్ద పార్టీగా మారింది. అధికారం చేపట్టాలంటే మరో 10 సీట్లు అవసరం. టీవీకేకు 35 శాతం ఓట్లు పోలయ్యాయి. మరోవైపు కాంగ్రెస్‌తో పొత్తు కోసం టీవీకే ప్రయత్నిస్తోందని ప్రచారం జరుగుతోంది. ఈ మేరకు కాంగ్రెస్‌తో రాయబారం నడుస్తోందని తెలుస్తోంది. విజయ్ తండ్రి చంద్రశేఖర్ కూడా కాంగ్రెస్ పార్టీవైపు మొగ్గు చూపుతున్నారు. విజయ్ పార్టీ టీవీకే అధికారం చేపట్టాలంటే పొత్తు పెట్టుకోక తప్పని పరిస్థితి.

**CHANGE OF NAME**
BOTA SANTHOSH S/o MALLAIAH R/o H.No. 2-97 Vill: Kaleshwaram, Mdl: Mahadevpoor, Dist: Jayashankar bhupalapally, T.G. Solemnly declare that BOTA SANTHOSH and B. SANTHOSH both names are same one person.

# ప్రాణహిత-చేవెళ్లకు జాతీయ హోదా కల్పించాలి

ప్రాజెక్టుకు కూడా ఆ హోదా కల్పించకపోవడం తెలంగాణ రాష్ట్రం పట్ల చూపుతున్న వివక్షతకు నిదర్శనమన్నారు. తెలంగాణలో రైతులు పండించే ప్రతి పంటను కేంద్రం నిర్ణయించిన కనీస మద్దతు ధర ప్రకారమే రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అయితే, రాష్ట్ర ప్రభుత్వం సేకరించిన ధాన్యాన్ని కేంద్రం తీసుకోకుండా కొర్రీలు పెట్టడం, నిధుల విడుదలలో జాప్యం చేయడం రైతుల్ని మోసం చేయడమేనని ఆయన విమర్శించారు. కేవలం కొన్ని పంటలకే మద్దతు ధర ప్రకటించి మిగిలిన వాటి విషయంలో కేంద్రం తప్పించుకునే ప్రయత్నం చేయవద్దని, రాష్ట్రం సేకరించిన ప్రతి గింజను కేంద్రమే సేకరించి సకాలంలో నిధులు విడుదల చేయాలని కోరారు. గత కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతు సంక్షేమం కోసం బహుళార్థక సాధక ప్రాజెక్టులను నిర్మించి, వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి రైతులకు అనేక రకాల ప్రోత్సహకాలు అందించి రైతులకు అండగా నిలబడిందన్నారు. వ్యవసాయ రంగంలో సరికొత్త విప్లవానికి నాంది పలుకుతూ వరి గడ్డిని ముడిసరుకుగా ఉపయోగించి బయో గ్యాస్ ఉత్పత్తి చేసే బృహత్తర ఆలోచనను కాంగ్రెస్ ప్రభుత్వం కార్యరూపంలోకి తెస్తోందన్నారు. సాధారణంగా పంట కోతల అనంతరం రైతులు పొలాల్లోనే గడ్డిని కాల్చివేయడం వల్ల వాతావరణం కలుషితమై ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ పడిపోతున్న తరుణంలో, ప్రభుత్వం ఈ వినూత్న కార్యక్రమాన్ని ప్రోత్సహిస్తోందన్నారు. దీనివల్ల పర్యావరణానికి రక్షణ కలగడమే కాకుండా, రైతులకు వ్యర్థాల ద్వారా అదనపు ఆదాయం లభించే అవకాశం ఉందని వివరించారు.

ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా క్లీన్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్న నేపథ్యంలో, అభివృద్ధి చెందిన దేశాల బాటలో మన రైతాంగం కూడా అడుగులు వేయాలని ప్రభుత్వం ఆకాంక్షిస్తోందన్నారు.

సమాజానికి ఆహారాన్ని అందించే రైతు, ఆరోగ్యకరమైన గాలిని కూడా అందించాలనే ఉద్దేశంతో పంట వ్యర్థాలను కాల్చకుండా బయో గ్యాస్ ఎ÷-లాంట్‌లకు సరఫరా చేయాలని కోరారు. మరోవైపు, వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చేందుకు పంట మార్పిడి విధానాన్ని రైతులు పాటించాలని కోరారు. కేవలం వరి మీదనే ఆధారపడకుండా ఉద్యానవన పంటలు, చిరుధాన్యాలు, ఆయిల్ పామ్ వంటి లాభదాయకమైన పంటల వైపు రైతులు దృష్టి సారించిన ప్పుడే ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయని తెలిపారు. వీటి సాగు వల్ల రైతులకు ఆదాయం పెరగడమే కాకుండా సమాజానికి పోషక విలువలతో కూడిన ఆహారం అందించిన వారవుతారని చెప్పారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, పండించిన ప్రతి గింజకూ కనీస మద్దతు ధర (ఓ÷ూఖ) కల్పించేందుకు కృతనిశ్చయంతో ఉందని. మద్దతు ధర ప్రకటించడమే కాకుండా, క్షేత్రస్థాయిలో కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన వ్యవస్థను ఏర్పుట చేసిందన్నారు. పాత పద్ధతులకు స్వస్తి పలికి, ఆధునిక సాగు పద్ధతులను అవలంబించడం ద్వారానే వ్యవసాయం పండుగలా మారుతుందని, ఈ మార్పులో రైతులందరూ భాగస్వాములు కావాలని కోరారు.

# చురుకుగా రబీ ధాన్యం సేకరణ

చేశారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా, చిట్యాల మండలం, పెద్దకాపర్తి లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పెదకాపర్తి కేంద్రానికి ఇప్పటివరకు వచ్చిన దాన్యం వివరాలు, హమాలీలు, ,ట్రక్ షీట్లు, మిల్లుల ట్యాగింగ్ చేసిన వాహనాలు,టార్పాలిన్లు, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, కేంద్రం నిర్వాహకుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. కాగా ఇప్పటివరకు ఈ కేంద్రానికి 25 వేల క్వింటాళ్ల దాన్యం వచ్చిందని, ఇందులో 7000 క్వింటాళ్లు కొనుగోలు చేయడం జరిగిందని, ట్యాబ్ ఎంట్రీ కూడా పూర్తి చేశామని, ఇంకా కొనుగోలు కేంద్రంలో 15 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉన్నట్లు అధికారులు వివరించారు. పెదకాపర్తి కేంద్రం పెద్ద సెంటర్ అయినందున అన్ని పెద్ద సెంటర్లలో 10 నుండి 20 వరకు ఎక్స్ట్రా లారీలు ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ సివిల్ సప్లై కమిషనర్ కు వివరించారు. హమాలీల కొరత లేకుండా మిల్లర్లకు ముందే సమాచారం ఇవ్వడం జరిగిందని, ఒక్కొక్క కొనుగోలు కేంద్రంలో 30 వరకు హమాలీలు ఉన్నారని, అదేవిధంగా మిల్లుల్లో సైతం 30 నుండి 35 వరకు హమాలీలను ఉంచడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా పౌరసరఫరాల శాఖ కమిషన్ మాట్లాడుతూ ట్యాబ్ ఎంట్రీ నూటికి నూరు శాతం కావాలని, కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని శుభ్రపరిచేందుకు డ్రయ్యర్లు, శుభ్రపరిచే విధానాలను అడిగి తెలుసుకున్నారు. గన్ని బ్యాగుల వివరాలను, టార్పాలిన్లను అడిగారు. అవసరమైతే ఎక్స్ట్రా టార్పాలిన్లు కొనుగోలు కేంద్రాలలో పెట్టాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. అనంతరం కమిషనర్ వట్టిమర్తిలో ఉన్న సిద్దార్థ రైస్ ఇండస్ట్రీస్ ను సందర్శించి అక్కడ ఎంత మంది హమాలీలు ఉన్నారని అడగగా 35 మంది ఉన్నారని తెలిపారు. ఆన్ లోడింగ్, వెహికల్ రోటేషన్ పెంచాలని చెప్పారు.అంతేకాక సిస్టం ద్వారా ధాన్యం వివరాల అవ÷-లోడింగ్ ,ట్యాబ్ ఎంట్రీ వివరాలను ఆయన పరిశీలించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిరోజు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేస్తున్నామని చెప్పారు. ట్యాబ్ ఎంట్రీ పెండింగ్ ఉన్న కొనుగోలు కేంద్రాలపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని, మిల్లులలో స్థలం లేకుంటే ఇంటర్మీడియట్ గోడౌన్లకు తరలించాలని, ధాన్యం తరలింపు తో పాటు, మరిన్ని వాహనాలు ఏర్పాటు చేయాలని ట్రాన్స్పోర్ట్ శాఖ డిప్యూటీ కమిషనర్ వాణిని సివిల్ సప్లైస్ కమిషనర్ ఆదేశించారు. పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ రోహిత్ సింగ్, జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, పౌరసరఫరాల శాఖ జీఎం నాగేశ్వర రావు, ట్రాన్స్పోర్ట్ డిప్యూటీ కమిషనర్ వాణి, పౌరసరఫరాల శాఖ వెంకటేశం జి ఎం. రాంపతి నాయక్, డీసీఓ పత్యా నాయక్, మార్కెటింగ్ శాఖ ఎడి ఛాయాదేవి, చిట్యాల తహసిల్దార్ విజయ్, తదితరులు ఉన్నారు.

# బెంగాల్లో నేను ఓడిపోలేదు... రాజీనామా చేయను

విలన్ ఎన్నికల సంఘమేనని విమర్శలు గుప్పించారు. 100పైగా సీట్లు లూటీ చేశారని, తాను ఎన్నికల్లో ఓడిపోలేదని చెప్పారు. అందువల్ల తాను రాజీనామా చేసే ప్రసక్తి కూడా లేదన్నారు. లోక్‌భవన్‌కు వెళ్లనని, రాజీనామా చేయమని తనను ఎవరూ ఒత్తిడి చేయలేరని స్పష్టం చేశారు. పశ్చిమబెంగాల్ ఎన్నికల ఫలితాల అనంతరం తొలిసారి మీడియా సమావేశంలో మంగళవారంనాడు మమతాబెనర్జీ మాట్లాడుతూ..ఇసి, బిజెపిలపై ఘాటు విమర్శలు చేశారు. బిజెపి కనుసన్నల్లో ఇసి పనిచేసిందన్నారు. అమిత్ షా, ప్రధాని మోడీలు కలసి కటు÷-రలు చేశారని మండిపట్టారు. 'ఈ ఎన్నికల్లో విలన్‌గా ప్రధాన ఎన్నికల కమిషనర్ వ్యవహరించారు. బెంగాల్‌లో ఈవీఎంలను లూటీ చేశారు' అని మమత ఆరోపించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు పోలింగ్ ముగిసిన తర్వాత కూడా 80 నుంచి 90 శాతం కంటే ఎక్కువ బ్యాటరీని కలిగి ఉండటం ఏమిటని ప్రశ్నించారు. పోలింగ్‌కు రెండ్రోజుల ముందే అధికారులు తమ పార్టీపై దాడులు, కార్యకర్తల అరెస్టులు చేశారని అన్నారు. భవనీపూర్‌లో ఉద్దేశపూర్వకంగానే ఒక ప్లాన్ ప్రకారం తనను ఓడించారని, ఎన్నికల కమిషన్‌ను దుర్వినియోగపరిచి బీజేపీ విజయం సాధించిందని, తన జీవితంలో ఎప్పుడూ ఇలాంటి ఎన్నికలు చూడలేదని అన్నారు. కౌంటింగ్ సెంటర్లలో టీఎంసీ కార్యకర్తలను కొట్టారని, తనను 'సీఆర్‌పీఎఫ్ గూండాలు' పొత్తికడుపులో తన్ని కౌంటింగ్ సెంటర్ నుంచి గెంటేశారని తీవ్రారోపణలు చేశారు. ఎస్ఐఆర్ నుంచి 90 లక్షల ఓట్లను తొలగించారనీ, కోర్టుకు వెళ్లడంతో 32 లక్షల ఓట్లు చేర్చారని, టీఎంసీని ఓడించేందుకు అన్నిరకాలుగా ఎత్తుగడలు పన్ని 100 సీట్ల వరకూ బీజేపీ లూటీ చేసిందని విమర్శించారు. ఈ మొత్తం ఉదంతంలో 'ఇండి' కూటమి తన వైపే ఉందని తెలిపారు. ఎన్నికల ఫలితాల అనంతరం సోనియాగాంధీ, రాహుల్ గాంధీ తనతో మాట్లాడారని, అఖిలేష్ యాదవ్, తేజస్వి యాదవ్, హేమంత్ సోరెన్ తదితరులు ఫోను చేసి సపోర్ట్‌గా నిలిచారని చెప్పారు. 'ఇండి' కూటమిలోనే తాను కొనసాగుతానని కూడా స్పష్టం చేశారు.

# ఏరోస్పేస్ దిగ్గజాలకు తెలంగాణ వ్యూహాత్మక భాగస్వామి

మంగళవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ హార్డ్ వేర్ పార్క్లో రూ.453 కోట్ల పెట్టుబడితో 10 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్న 'ఐటీపీ ఏరో - ఇండియా' మ్యానుఫ్యాక్చరింగ్ ప్లాంట్ కు ఆయన భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... ఆనతికాలంలో ప్రపంచంలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఏరోస్పేస్, డిఫెన్స్ హబ్‌లలో ఒకటిగా తెలంగాణను నిలిపామన్నారు. వరుసగా అయిదేళ్లు కేంద్రం నుంచి 'బెస్ట్ స్టేట్ ఫర్ ఏరోస్పేస్' అవార్డును అందుకోవడం రాష్ట్రంలోని పటిష్ఠమైన ఎకో సిస్టమ్‌కు నిదర్శనమన్నారు. బోయింగ్, జీఈ ఏవియేషన్, సాఫ్రాన్, లాక్హీడ్ మార్టిన్, టాటా వంటి గ్లోబల్ ఏరోస్పేస్ దిగ్గజాలు ఇప్పటికే మన దగ్గర కార్యకలాపాలు నిర్వహిస్తున్నా యన్నారు. తాజాగా... ఈ జాబితాలో స్పెయిన్ దిగ్గజ సంస్థ 'ఐటీపీ ఏరో' కూడా చేరడంతో 'మేడ్ ఇన్ తెలంగాణ' బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తమవుతుందన్నారు. సంప్రదాయ తయారీ రంగంతో పాటు డ్రోన్ టెక్నాలజీ, శాటిలైట్ కమ్యూనికేషన్స్ లాంటి నెక్స్ట్ జనరేషన్ టెక్నాలజీస్ లోనూ రాష్ట్రాన్ని గ్లోబల్ లీడర్‌గా నిలిపేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. అందుకు అవసరమైన... మౌలిక సదుపాయాల కల్పన, ఎకోసిస్టమ్ అభివృద్ధి, ఇన్నోవేషన్, ఆర్ అండ్ డీ, ఇండస్ట్రీ రెడీ వర్క్ ఫోర్స్ తయారీ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. విమాన ఇంజిన్ల తయారీలో వినియోగించే అత్యంత కీలకమైన విడిభాగాలు ఈ 'ఐటీపీ ఏరో ? ఇండియా' నూతన మ్యానుఫ్యాక్చరింగ్ ప్లాంట్ లో ఉత్పత్తి అవుతాయన్నారు. వచ్చే ఏడాది నాటికి ఇక్కడ కార్యకలాపాలు పూర్తిస్థాయిలో ప్రారంభమవుతాయన్నారు. ప్రిసిషన్ ఇంజనీరింగ్, అడ్వాన్స్డ్ మ్యానుఫ్యాక్చరింగ్, క్వాలిటీ కంట్రోల్ తదితర విభాగాల్లో ప్రాథమికంగా 350 మంది నిపుణులకు ఉపాధి లభిస్తుందని, రాబోయే రోజుల్లో ఈ సంఖ్య 600కు పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఐటీపీ గ్రూప్ సీఈవో ఈవా అజూలే, ఎండీ కార్లోస్ అల్జోలా, వైస్ ప్రెసిడెంట్(ఆపరేషన్స్) వాలెంటిస్ గొరోనో, ఐటీపీ ఇండియా ఎండీ సందీప్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలకు ..పాలనకు పొంతన లేదు

ఉద్యోగులకు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద నగదు చెల్లించక పోవడంతో కోర్టు జోక్యం చేసుకుని తీవ్ర వ్యాఖ్యలు చేసే పరిస్థితి వచ్చిందంటే.. ప్రభుత్వాన్ని ఎట్లా నడుపుతున్నారో వాళ్లకే తెలియాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చిన్న పనులు చేసుకునే కాంట్రాక్టర్లకు బిల్లులు అందక గతంలోనే కాదు.. నేడు కూడా వారు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని ఎంపీ ఈటల ఆవేదన వ్యక్తం చేశారు. రెండేళ్లకే కాంగ్రెస్ పార్టీ ప్రజల చేత ఛీ కొట్టించుకునే పరిస్థితులు వచ్చాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం బాగుపడాలంటే ఏకైక మార్గం బీజేపీ అధికారంలోకి రావడం ఒక్కటే మార్గమని ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారన్నారు. పశ్చిమ బెంగాల్‌లో అరాచకం, దుర్మార్గాలు జరిగినా.. ఇది నా జాగీరు అని అహంకారంగా పాలించిన టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీని ప్రజలు ఓడించారని ఎంపీ ఈటల తెలిపారు. తమిళనాడులో స్టాలిన్ మీద ఒక సామాన్యుడు గెలిచాడంటే డీఎంకే ప్రభుత్వంపై ప్రజలకు ఎంత వ్యతిరేకత ఉందో స్పష్టమైందన్నారు. తమిళనాడు ఎన్నికల ఫలితాలు దేశ రాజకీయ పార్టీలకు కనువిప్పు కావాలని తాను కోరుకుంటున్నానని ఆయన తెలిపారు. కుటుంబ రాజకీయాలు నడిపేవారు.. ఈ రాష్ట్రానికి తామే ఓనర్లమనే పద్ధతిలో అన్ని వాళ్లే చేసుకునే వారికి, లక్షల కోట్ల రూపాయలు స్కాంలు చేసి డబ్బులు సంపాదించి.. వాటితో ఎన్నికల్లో గెలవాలని కుట్ర చేసే వారికి తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు అత్యుత్తమ ఉదాహరణ అని ఎంపీ ఈటల రాజేందర్ చెప్పారు. తమిళనాడు ఎన్నికల ఫలితాలు.. చిన్న విషయం కాదన్నారు.దీనిపై లోతుగా ఆలోచించాల్సిన విషయమని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజలు ఎంత అప్రమత్తంగా, ఎంత షార్ప్‌గా ఉన్నారో ఈ ఫలితాలను బట్టి మనకు అర్థమవుతుందని ఎంపీ ఈటల రాజేందర్ చెప్పారు.

## బెంగాల్, అసోంలకు బిజెపి పరిశీలకుల నియామకం

చేసింది. ఈ రెండు రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేయబోతుంది. బెంగాల్ సీఎం ఎవరూ అనేదానిపై ఉత్కంఠ నెలకొంది. ఈ నేపథ్యంలో పశ్చిమ బెంగాల్‌లో ప్రభుత్వ ఏర్పాటుకు సంబంధించి కేంద్ర పరిశీలకుడిగా కేంద్ర హోంమంత్రి అమిత్ షాను బీజేపీ అధిష్టానం నియమించింది . అలాగే, ఒడిశా సీఎం మోహన్ చరణ్ మాఝిని సహ పరిశీలకుడిగా నియమించింది. అమిత్ షా, మోహన్ చరణ్ ఆధ్వర్యంలో బెంగాల్‌లో బీజేపీ ఎమ్మెల్యేలు, అగ్రనేతలు సమావేశమవుతారు. బెంగాల్ బీజేపీ లెజిస్లేటివ్ నేతను ఎన్నుకుంటారు. ముఖ్యమంత్రి అభ్యర్థిని ఎన్నుకోవడం, కొత్త ప్రభుత్వ ఏర్పాటును షా, మోహన్ పర్యవేక్షిస్తారు. బెంగాల్‌లో ఈ నెల 9న కొత్త ప్రభుత్వం ఏర్పాటు కానుంది. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ 207 సీట్లు గెలుచుకుంది. మరోవైపు అసోంకు సంబంధించి ప్రభుత్వ ఏర్పాటుకోసం కేంద్ర పరిశీలకుడిగా కేంద్ర మంత్రి, బీజేపీ మాజీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డాను బీజేపీ నియమించింది. నడ్డాతోపాటు సహపరిశీలకుడిగా హరియాణా సీఎం నయాబ్ సింగ్ సైని వ్యవహరిస్తారు. వీరు ఇద్దరూ అసోంలో బీజేపీ కూటమి ప్రభుత్వ ఏర్పాటు, లెజిస్లేటివ్ పార్టీ లీడర్ ఎన్నికను పర్యవేక్షిస్తారు. అసోంలో బీజేపీ కూటమి 82 సీట్లు గెలుచుకుంది. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ తొలిసారి అధికారం చేపట్టబోతుంది. దీంతో ముఖ్యమంత్రి అభ్యర్థి విషయంలో ఆసక్తి నెలకొంది. బీజేపీ అధిష్టానం ఎవరిని నియమిస్తుందో చూడాలి. ప్రస్తుతానికి సువేందు అధికారి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. అసోంలో ఇప్పటికే బీజేపీ నుంచి సీఎంగా ఉన్న హిమంత బిశ్వ శర్మ అదే పదవిలో కొనసాగుతారు.

## కాళేశ్వరంపై సిబిఐ విచారణ ఎందుకు చేయరు

అలాగే రూ. వేల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం అయిందని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ అవినీతిపై కిషన్ రెడ్డి, బండి సంజయ్ పలుమార్లు ఆరోపణలు చేశారని.. అలాగే సీబీఐ విచారణను కోరారని గుర్తు చేశారు. ఈ అంశంపై అసెంబ్లీలో చర్చ పెట్టి 8 నెలల క్రితం ఈ కేసును సీబీఐకు బదిలీ చేశామని పేర్కొన్నారు. బండి సంజయ్.. చేతిలోని తుపాకీ కాల్చకుండా కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే లాభం ఏమిటి? అంటూ టీపీసీసీ చీఫ్ సూటిగా ప్రశ్నించారు. బండి సంజయ్ లోపాయికారీ ఒప్పందంలో ఉండి ఈ దర్యాప్తునకు అడ్డుపడు తున్నారని మండిపడ్డారు. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మద్దతు లేకుండానే బీజేపీకి ఓట్లు పడ్డాయా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. ఎంపీ సీట్లకి కృతజ్ఞతగా 8 నెలలుగా జరగాల్సిన సీబీఐ దర్యాప్తును అడ్డుకుంటున్నారని తెలిపారు. ఈ కేసు విచారణ ఆలస్యం ఎందుకు అవుతుందో కేంద్ర మంత్రులు సమాధానం చెప్పాలని టీపీసీసీ చీఫ్ డిమాండ్ చేశారు. ల్గ÷తుల విషయంలో బీజేపీ, బీఆర్ఎస్ గతంలో అన్న మాటలు ప్రజలు మర్చిపోలేదన్నారు. రైతులు, పేద ప్రజలకు లాభం చేసిన ప్రభుత్వం తమదే అని చెప్పారు. ధాన్యం కొనుగోలు చెల్లింపులు వేగంగా జరుగుతున్నాయని వివరించారు. పంటల దిగుబడులు కూడా పెరుగుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలో ఎక్కడా రైతులకి ఇబ్బంది లేకుండా అన్ని చర్యలతో కాంగ్రెస్ ముందుకు పోతుందన్నారు. బెంగాల్‌లో బీజేపీకి అనుకూల పరిస్థితులు లేవన్నారు. అక్కడ బీజేపీ గెలిచిందంటే.. అది ఓట్ల చోరీ వల్ల మాత్రమే అని టీపీసీసీ చీఫ్ కుండబద్దలు కొట్టారు. బెంగాల్‌లో ఓటు చోరీ జరిగిందని ఆరోపించారు. తెలంగాణలో కూడా అదే పరిస్థితి జరగొచ్చు అంటూ ఆందోళన వ్యక్తం చేశారు. ఓటు హక్కు కాపాడుకోవాలంటూ తెలంగాణ పౌరులకు ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. అయినా తెలంగాణలో అలాంటి ఆటలు సాగవు అని పేర్కొన్నారు. సర్ పేరిట ఓట్లు దొంగలించడం హేయమైన చర్యగా ఆయన అభివర్ణించారు.

## మక్కల కొనుగోళ్లలో కావాలనే జాప్యం

నష్టపోతున్నారని అన్నారు. కేటీఆర్ వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా జనగామ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలికాయి. అనంతరం జనగామ మండలంలోని యశ్వంతపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కేటీఆర్ సందర్శించారు. అక్కడ రైతులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలులో తీవ్ర జాప్యం జరుగుతోందని రైతులు కేటీఆర్ దృష్టికి తీసుకువచ్చారు. 15 నుంచి 20 రోజులుగా ధాన్యం కొనుగోలు జరగకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై వెంటనే స్పందించిన కేటీఆర్, మార్క్‌ఫెడ్ ఎండీ శ్రీనివాస్ రెడ్డితో ఫోన్‌లో మాట్లాడి, మొక్కజొన్న కొనుగోళ్లను వేగవంతం చేయాలని కోరారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. అలాగే మార్క్‌ఫెడ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రూ.22,000 కోట్ల అప్పులు తీసుకువచ్చిందని కేటీఆర్ ఆరోపించారు. సివిల్ సప్లై కార్పొరేషన్‌లో జరిగిన అక్రమాల కారణంగా అక్కడి నుంచి నిధులు రాకపోవడంతో, మార్క్‌ఫెడ్ నిధులను వాడుకుంటున్నారని చెప్పారు. తాను చెప్పిన లెక్కలు తప్పైతే ప్రభుత్వం రుజువు చేయాలని సవాల్ విసిరారు. రైతులను ఇలాగే ఇబ్బందులకు గురి చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని కేటీఆర్ హెచ్చరించారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, రేపటి వరకు గడువు ఇస్తున్నామని తెలిపారు. లేకపోతే రైతుల తరఫున పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు.

# సంపాదకీయం

## ప్రజల ఆకాంక్షలను బిజెపి గౌరవించాలి !

దేశంలో అత్యధిక రాష్ట్రాలు ఇప్పుడు బిజెపి ఖాతాలో పడ్డాయి. మోడీ నామజపంతో పొంగిపోకుండా ప్రజలకు మార్పును చూపాలి. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలకు పరిష్కారం దక్కాలి. విద్య,వైద్యం,ఉపాధి రంగాలకు పెద్దపీట వేయాలి. బిజెపి రావడం వల్లనే ఈ సమస్యలు పరిష్కారం అయ్యాయని ప్రజలు చర్చించాలి. అప్పుడే మార్పు సాధ్యం అవుతుంది. ఇకపోతే మిగతా రాష్ట్రాల్లో ఎలా ఉన్నా..బెంగాల్లో సరిహద్దులకు కంచె వేస్తామన్న బిజెపి హామీ నెరవేర్చాలి. ఇందుకు తక్షణం నడుం బిగించాలి. అలాగే చొరబాటుదారులను గుర్తించి నిర్దాక్షిణ్యంగా ఏరి పారేయాలి. ఎందుకంటే చొరబాటుదారులు స్థానిక ప్రజలను మించి, పెత్తనం సాగిస్తున్నారు. ఊరూరా జల్లెడ పట్టి వారిని గుర్తించాలి. రోహింగ్యాల విషయంలో ఎలాంటి క్షమాగుణం అవసరం లేదు. భారతదేశం ధర్మసత్రం కాదన్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెంటనే ఇందుకు కార్యాచరణ సిద్ధం చేయాలి. బెంగాల్‌తో పాటు అసోం, ఈశాన్య రాష్ట్రాలను జల్లెడపడితే తప్ప స్థానికంగా గొడవలు సద్దుమణగవు. ఒక్కొకక్కరిని గుర్తించి, వారి ఆధార్, రేషన్ కార్డులు, డ్రైవింగ్ లైసెన్సులు వంటివన్నీ లాగేసుకుని సరిహద్దు దాటించాలి. అలాగే సరిహద్దు కంచెపైనా నిర్ణయం తీసుకోవాలి. ఇవే సమస్యలపై బిజెపి పోరాడింది కనుక ప్రభుత్వం ఏర్పాటు కాగానే ప్రథమ కర్తవ్యం ఇదే కావాలి. యావద్భారతంలో ఆసక్తి రేకెత్తించిన ఐదు అసెంబ్లీల ఎన్నికల ఫలితాలను విశ్లేషిస్తే ప్రజలు మార్పును కోరుకున్నారు. బెంగాల్లో మమతా బెనర్జీ 15 ఏళ్ల రాక్షస పాలనను ప్రజలు తమ ఓటుహక్కుతో తిరస్కరించారు. ఇకపోతే తమిళనాటు విజయ్ గెలవడం ఓ సంచలనమే. ఆయన హామీలు గుప్పించారు. తెలుగు రాష్ట్రాల్లో లాగా బంగారం, మహిళలకు నెలనెలా పెన్షన్ లాంటి చెల్లింపులు తదితర హామీలు గుప్పించారు. ద్రవిడ పార్టీల ఆధిక్యాన్ని సవాలు చేస్తూ.. తమిళనాట సినీ హీరో విజయ్ అరంగేట్రంలోనే అదరగొట్టడంలో హామీల బుట్ట కూడా ఉంది. సినీ ఛరిష్మాకు తోడు, హామీలు కూడా కలసి వచ్చాయి. కనుక గత పాలకుల వైఫల్యాలను ముందు పెట్టుకుని విజయ్ నడుచుకుంటేనే నిలదొక్కు కోగలరు. కేరళలో యూడీఎఫ్ మళ్లీ పీఠమెక్కడంతో.. కామ్రేడ్లకు ఇక దేశంలో ఎక్కడా స్థానం లేకుండా పోయింది. మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు బెంగాల్, త్రిపుర, కేరళలో అవకాశాలు లేనట్లుగానే భావించారు. ఇది వారి స్వయంకృతమనే చెప్పాలి. నేలవిడిచి సాము చేయడం కమ్యూనిస్టులకు అలవాటు. కేరళలో కూడా అదే జరిగింది. పదేళ్ల పినరయ్ విజయన్ అధికారంలో కేరళలో గణనీయమైన మార్పులు గోచరించ లేదు. అస్సాంలో కమలం ముచ్చటగా మూడోసారి జయభేరి మోగించారు. పుదుచ్చేరిలో మళ్లీ సామాన్యుడికే పీఠం దక్కింది. అస్సాం, పుదుచ్చేరి తప్పిస్తే... అంతటా ఓటర్లు మార్పునే కోరుకున్నారు. భారత ప్రజాస్వామ్యంపై నమ్మకం కల్పించిన రోజిది. మన రాజ్యాంగం, రాజ్యాంగ సంస్థలు విజయం సాధించాయి. అని ప్రధాని మోడీ ప్రకటించుకున్నారు. ఒక్కో రాష్ట్రం బిజెపి ఖాతాలో పడుతున్న వేళ ప్రజలకు మేలైన పాలన దిశగా బిజెపి కృషి చేయాలి. లేకుంటే ఈ ఆనందం ఆవిరి కావడానికి కూడా సమయం పట్టదు. గంగోత్రి నుంచి గంగాసాగర్ వరకు కమలం వికసించిందన్న ప్రధాని మోదీ, ప్రజల ఆకాంక్షలను కూడా పట్టించుకోవాలి. దేశంలో అనేకానేక సమస్యలు ఉన్నాయి. వాటిపై కమలనాథులు దృష్టి సారించాలి. ఇద్దరు ముఖ్యమంత్రులు స్టాలిన్, మమతా బెనర్జీ తాము పోటీ చేసిన స్థానాల్లో ఘోర పరాజయం పాలయ్యారు. ఆయా రాష్ట్రాల్లో పలువురు మంత్రులు మట్టికరిచారు. భవానీపుర్‌లో పోటీ చేసిన ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తన ప్రత్యర్థి, ప్రతిపక్ష భాజపా నేత సువేందు అధికారి చేతిలో ఘోర పరాజయం పాలయ్యారు. ఆమెతోపాటు దాదాపు 20 మంది మంత్రులు ఓడిపోయారు. సువేందు అధికారి రెండు చోట్లా విజయం సాధించారు. ఎన్నికల ఫలితాలు వెలువడుతున్న సమయంలో మమతా బెనర్జీ తీవ్ర అసహనానికి గురయ్యారు. చివరి వరకూ వేచి ఉండాలని, విజయం తమదేనని మధ్యాహ్నం సమయంలో వీడియో సందేశంలో పేర్కొన్నారు. ఎన్నికల సంఘం, భాజపాపై తీవ్ర విమర్శలు చేశారు. అయితే సాయంత్రానికి తృణమూల్ పరాజయం పరిపూర్ణమైంది. రాజకీయాల్లో కక్షలు కార్పణ్యాలు తగవు. ప్రజలను ప్రజలుగా చూడలేని వారు అధికారానికి అనర్హులు. బెంగాల్లో ప్రజలకు గత పదిహేనేళ్లుగా స్వేచ్ఛ లేకుండా పోయింది. బెంగాల్ విజయంతో భాజపా స్వతంత్రంగా పాలించే రాష్ట్రాల సంఖ్య 15కు చేరనున్నాయి. అదనంగా బిహార్‌లో జేడీయూ, ఆంధ్రప్రదేశ్‌లో తెదేపా, నాగాలాండ్‌లో నాగా పీపుల్స్ ఫ్రంట్, మేఘాలయ లో నేషనల్ పీపుల్స్ పార్టీ తదితరాలతో కలిపి భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాల సంఖ్య 21కి చేరుతోంది. దాదాపు 75శాతం రాష్ట్రాలు బిజెపి గుప్పిట ఉన్నట్లే. కనుక పాలనలో మార్పు కనిపించాలి. ప్రజలకు బిజెపి పట్ల అనురాగం పెరగాలి. ఇజెపికి ఓటేసినందుకు ప్రజలు ఆనందపడాలి. అందుకు అనుగుణంగా పాలనా పరమైన మార్పులు రావాలి. రాజకీయ పందురాలకు, ఉచిత పథకాలకు దూరంగా ఉండాలి. పన్నుల రూపంలో వచ్చే డబ్బులను అభివృద్ధికే వినియోగించాలి.

## నాలా విస్తరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ





శేరిలింగంపల్లి,మే 5 (విజన్ ఆంధ్ర): ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ధరణి నగర్ నాల విస్తరణ పనులలో భాగంగా పరికి చెరువు అలుగు నుండి ప్రేమ్ సరోవహర్ అపార్టుమెంట్స్ వరకు రూ. 8 కోట్ల 76 లక్షల రూపాయల అంచనావ్యయం తో చెవుడుతున్న నాల విస్తరణ పనులను ఇంజనీరింగ్ విభాగం మరియు టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులతో కలిసి పరిశీలించిన పిఏసి చైర్మన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ నాలల విస్తరణ పనులు చేపట్టడం తో ఎన్నో ఏండ్ల వరద ముంపు సమస్య కు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నామని, ధరణి నగర్ కాలనీ లో నాల విస్తరణ పనులలో భాగంగా అసంపూర్తిగా మిగిలిపోయిన నాల నిర్మాణము పనులు చేపట్టడం జరుగుతుంది అని, నాల విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని,యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఎస్ ఎన్ డి పి ఇంజనీరింగ్ విభాగం డి ఈ ధీరజ్, ఏఈ అరుణ్ నాయకులు దొడ్ల రామ కృష్ణ గౌడ్,జిల్లా గణేష్, కాశినాథ్ యాదవ్, శివరాజ్ గౌడ్,రాజేష్ , సంతోష్, శ్రీధర్ , ఉమేష్ , కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ సభ విజయవంతం చేయండి - నేతల పిలుపు

**పరేడ్ గ్రౌండ్స్ లో బహిరంగ సభను నియోజకవర్గం నుండి ప్రజలు భారీ సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలి**

**నియోజకవర్గ వ్యాప్తంగా చేపడుతున్న ప్రచార కార్యక్రమాలలో భాగంగా వాల్ రైటింగ్ ప్రారంభించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్**



శేరిలింగంపల్లి.మే 5 (విజన్ ఆంధ్ర): భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మూడవసారి ప్రధాన మంత్రి గా బాధ్యతలు చేపట్టాక పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలకు మరియు తెలంగాణ ప్రజలకు సందేశం ఇచ్చేందుకు తొలిసారి మన హైదరాబాద్ విచ్చేయుచున్న సందర్భంగా మే 10 వ తేదీన పరేడ్ గ్రౌండ్స్, సికింద్రాబాద్ లో నిర్వహించబడుతున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమాలలో భాగంగా వాల్ రైటింగ్స్ ను ప్రారంభించిన బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్,ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి కోసం బీజేపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఒకటి, రెండు కాదు ఏకంగా రూ. 7,823 కోట్ల ప్రాజెక్టులను మన మోదీ ప్రారంభించనున్నారని, నరేంద్ర మోదీ ప్రారంభించనున్న ఈ ప్రాజెక్టులతో రాష్ట్రం మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందని, రైల్వే స్టేషన్లు, నేషనల్ హైవేల వల్ల మనకి చాలా సౌకర్యాలు కలగనున్నాయని. మల్కాపూర్ టెర్మినల్‌తో కొత్త ఉద్యోగాలు కూడా రానున్నాయని తెలిపారు, తెలంగాణ అభివృద్ధి కోసం వస్తున్న మన మోదీకి ఘన స్వాగతం పలుకుదామని, మే 10వ తేదీన సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో జరగనున్న మన ప్రధాని మోదీ బహిరంగ సభకు శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు, ప్రతి డివిజన్, కాలనీ, బూత్ల నుండి అందరిని మోదీ సభకు ఆహ్వానించాలని , వాల్ రైటింగ్స్, వాల్ పోస్టర్స్, ఫ్లెక్స్ లతో ప్రచారం నిర్వహించాలని ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చేలా ప్రయత్నించాలని నాయకులు , కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు, ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మైపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు వసంతి యాదవ్, రామరాజు, కేశవులు, మని భూషణ్, నరేందర్ రెడ్డి, ఆంజనేయులు సాగర్ ,రమేష్ ,పద్మా ,కాంచన కృష్ణ, జితేందర్, ఆకుల లక్ష్మణ్, అరుణ్ కుమార్ యాదవ్, మొదలగు వారు పాల్గొన్నారు.

## సభ్యుల సంక్షేమమే లక్ష్యం అడ్మిన్ డీసీపీ అన్నపూర్ణ





శేరిలింగంపల్లి. మే 5 ( విజన్ ఆంధ్ర): సైబరాబాద్ పోలీస్ పరిధిలోని హోం గార్డ్స్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ మొదటి జనరల్ బాడీ మీటింగ్ మంగళవారం నాడు సైబరాబాద్ సీపీ ఆఫీస్ లో ఆడిటోరియం లో నిర్వహించారు. ఈ సమావేశంలో సొసైటీ కార్యకలాపాలు, సభ్యుల సంక్షేమం, భవిష్యత్ ప్రణాళికలు,ఆర్థిక వ్యవహారాలపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ మాట్లాడుతూ,, రాష్ట్రంలోని మొట్టమొదటి గా ఏర్పాటు చేసిన సైబరాబాద్ హోం గార్డ్స్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ మంచి స్థాయిలో పనిచేస్తోందన్నారు. సభ్యులకు అన్ని విషయాలను పారదర్శకంగా తెలియజేయాలనే ఉద్దేశంతోనే ఈ సమావేశం నిర్వహించామని చెప్పారు. సొసైటీకి సభ్యుల నుంచి మంచి సహకారం లభిస్తోందని, ఇదే విధంగా కొనసాగించాలని సూచించారు. సభ్యుల సంక్షేమానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టి, అవసరమైన తీర్మానాలను అమలు చేస్తామని తెలిపారు. సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్ సహకారంతో సొసైటీ విజయవంతంగా నడుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ కోపరేటివ్ సొసైటీ ఇంచార్జి ఎస్సై మల్లేశం తీర్మానాలు ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, అడ్మిన్ ఏడీసీపీ ఎఫ్. రెహమాన్, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ ఏడీసీపీ షమీర్, హోంగార్డ్స్ వెల్ఫేర్ ఆర్ఐ విజయానంద్, సైబరాబాద్ కోపరేటివ్ సొసైటీ ఇంచార్జి ఎస్సై మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## రైతులు వ్యవసాయంలో శాస్త్రవేత్తల అధికారుల సూచనల పాటిస్తూ లాభసాటిగా సాగు చేయాలి - జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మే 05, (విజన్ ఆంధ్ర) రైతులు వ్యవసాయంలో శాస్త్రవేత్తలు, అధికారుల సూచనలు పాటిస్తూ లాభసాటీగా సాగు చేయాలని జిల్లా కలెక్టర్ , మున్సిపల్ చైర్పర్సన్ బండారి అనుష సతీష్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా హార్టికల్చర్ ఆధ్వర్యంలో రైతులకు సాగుపై అవగాహన కల్పించారు. కె ఆర్ కే కాలనీలో గల హార్టికల్చర్ రీసెర్చ్ స్టేషన్లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షిషా,ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ లతో కలిసి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వాతావరణానికి అనుగుణంగా ఏ పంటలు వేయాలి.. ఇలాంటి మందులు వాడాలి అని వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు వివరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ బండారి అనుష సతీష్ మాట్లాడుతూ రైతులు సాంప్రదాయ వ్యవసాయాన్ని అనుసరిస్తున్నారని తెలిపారు. మారుతున్న కాలంతోపాటు మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయాలని సూచించారు. ఈ క్రమంలోనే వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారుల సూచన సైతం పాటించి తమ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలి అన్నారు. ఇలాంటి సందేహాలు ఉన్న నేరుగా కార్యాలయాలకు వచ్చి పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం కూడా రైతుల సంక్షేమానికి కృషి చేస్తుందని, ప్రభుత్వ పథకాలను వినియోగించుకుంటూ రైతులు ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు.

## పదో ఫలితాల్లో సాయి స్మృతి ప్రతిభ.. రైతు కుటుంబానికి గర్వకారణం

### - జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మే 05, (విజన్ ఆంధ్ర) ప్రభుత్వ పాఠశాలలు కూడా ప్రతిభకు వేదికలేనని ఆదిలాబాద్ జిల్లా జైనథ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని యాళ్ల సాయి స్మృతి మరోసారి నిరూపించింది. ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో ఆమె అద్భుత ప్రతిభ కనబరిచి జిల్లాలోని అన్ని జెడ్పీ పాఠశాలల్లో ప్రథమ స్థానంలో నిలిచింది. మొత్తం 600 మార్కులకు గాను 576 మార్కులు సాధించి 96 శాతం ఫలితాన్ని నమోదు చేసింది. సాయి స్మృతి సాధించిన ఘనతపై జిల్లా యంత్రాంగం హర్షం వ్యక్తం చేసింది. మంగళవారం జిల్లా కలెక్టర్ తన క్యాంపు ఆఫీసు లో ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. శాలువాతో సత్కరించి మెమెంటో అందజేసి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సరైన లక్ష్యం, కృషి ఉంటే విజయాలు సాధించడం కష్టమేమీ కాదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనూ నాణ్యమైన విద్య అందుతోందనడానికి సాయి స్మృతి ఫలితాలే నిదర్శనమని పేర్కొన్నారు. ఇతర విద్యార్థులు కూడా ఆమెను స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రైతులను, నిరుద్యోగులను మోసం చేస్తున్న వ్యక్తి అరెస్ట్

**నిందితునిపై ఇప్పటివరకు 4 కేసులు నమోదు.**
**ఆదిలాబాద్ రూరల్, తలమడుగు,**
**టూ టౌన్ పోలీస్ స్టేషన్ లలో కేసులు.**
**బాధితులు నిర్భయంగా జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించవచ్చు.**
**ప్రజలను మోసం చేసే నిందితులపై కఠిన చర్యలు తప్పవు.**
**ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి.**
**( నిందితుని వివరాలు**
**మహమ్మద్ రఫీక్ (42) తండ్రి మహమ్మద్ హనీఫ్,**
**బరంపూర్, తలమడుగు మండలం, ఆదిలాబాద్.)**
**వివరాలలోకి వెళితే...**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 05, (విజన్ ఆంధ్ర) రైతుల వద్ద పలు దఫాలుగా పత్తి పంటను కొనుగోలు చేసి వారికి డబ్బులు చెల్లించకుండా, నిరుద్యోగులకు జాబ్ ఇప్పిస్తానంటూ మోసం చేస్తూ బాధితులకు అన్యాయం చేస్తున్న నిందితుడు మహమ్మద్ రఫీక్ ను సోమవారం ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు అరెస్టు చేయడం జరిగిందని ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. ఇతనిపై ఇప్పటివరకు ఆదిలాబాద్ రూరల్, తలమడుగు మరియు టూ టౌన్ పోలీస్ స్టేషన్ నందు 4 కేసులు నమోదు చేయబడినట్లు తెలిపారు. బాధితుల వద్ద పత్తి పంటను కొనుగోలు చేసి డబ్బులను తిరిగి చెల్లించకుండా ముగ్గురు రైతులను లక్షల్లో మోసం చేయడం జరిగింది. బాధితుల వివరాలు : 1. బి మల్లేష్, లక్ష రూపాయలు మోసపోవడం జరిగింది. (ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్) 2. బి వీరయ్య తంతో గ్రామం 1,60,000 మోసపోవడం జరిగింది.(ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్) 3. బి పోతన్న, కజర్ల గ్రామం, దాదాపు 3,00,000 మోసపోవడం జరిగింది.(తలమడుగు పోలీస్ స్టేషన్) ఉద్యోగం పేరుతో మోసం. 4. మేకల శ్రీధర్ అనే వ్యక్తి వద్ద 2 లక్షల రూపాయలను రెవెన్యూ శాఖలో ఉద్యోగం ఇప్పిస్తానని మోసం చేసి వసూలు చేయడంతో (టూ టౌన్ పోలీస్ స్టేషన్లో) కేసు నమోదు చేయడం జరిగింది. ఈ నలుగురికి దాదాపు లక్షల్లో డబ్బులు ఇవ్వవలసి ఉంది. వారికి తిరిగి చెల్లించకుండా కాలయాపన చేస్తూ, మోసం చేస్తున్న కారణంగా ఇతనిపై పలు దఫాలుగా 4 కేసులు నమోదు చేయడం జరిగిందని ఆదిలాబాద్ డిఎస్పి తెలిపారు. ఇంకా బాధితులు నిర్భయంగా జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించవచ్చని, డయల్ 100 ద్వారా పోలీసు సహాయాన్ని సంప్రదించిన ఎడల మీ స్వగృహం వద్దకు వచ్చి పోలీసు కేసును నమోదు చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు.

## జిల్లాలో ఘనంగా 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం

### ఆదిలాబాద్ హార్టికల్చర్ రీసెర్చ్ స్టేషన్‌లో 'రైతు వారోత్సవాలు'





ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 05, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లాలో వ్యవసాయ రంగ ముఖచిత్రాన్ని మార్చేందుకు ఉద్యాన పంటలే సరైన మార్గమని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా మంగళవారం స్థానిక హార్టికల్చర్ రీసెర్చ్ స్టేషన్‌లో ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'రైతు వారోత్సవాల'ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో వ్యవసాయ రంగ ముఖచిత్రాన్ని మార్చేందుకు ఉద్యాన పంటలే సరైన మార్గమని, రైతులు కేవలం పత్తి, సోయా చిక్కుడు వంటి సాంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా, మార్కెట్లో అధిక డిమాండ్ ఉన్న ఉద్యాన పంటల వైపు దృష్టి సారించాలి. ఆదిలాబాద్ జిల్లా వాతావరణం ఆయిల్ పామ్ సాగుకు ఎంతో అనుకూలం అని, దీని ద్వారా రైతులకు దీర్ఘకాలికంగా స్థిరమైన అధిక ఆదాయం లభిస్తుందన్నారు. ప్రభుత్వం అందించే భారీ సబ్సిడీలను, డ్రిప్ ఇరిగేషన్ సదుపాయాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని, అధునిక సాగు పద్ధతులు, యాంత్రీకరణను జోడించడం ద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఉత్పాదకత సాధించవచ్చన్నారు. హార్టికల్చర్ రీసెర్చ్ స్టేషన్ శాస్త్రవేత్తల సలహాలను రైతులు ఎప్పటికప్పుడు పాటించాలని, ఆయిల్ పామ్ లేదా ఇతర పండ్ల తోటలలో అంతర పంటలుగా కూరగాయలు, అల్లం, పసుపు వంటివి సాగు చేయడం ద్వారా అదనపు ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు. దీనివల్ల రైతుకు ఆర్థిక భరోసా పెరుగుతుందని, ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హత కలిగిన రైతుకు అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలన్నారు. విత్తనాలు, ఎరువుల సరఫరాలో ఎలాంటి జాప్యం జరగకూడదని, రైతులకు అవసరమైన సాంకేతిక సహాయం నిరంతరం అందుబాటులో ఉంచాలని అని అన్నారు. ఈ సందర్భంగా రైతులకు కూరగాయల విత్తనాల కిట్స్, ఆయిల్ ఫామ్ అగ్రిమెంట్ పత్రాలను కలెక్టర్ అందజేసి, సుగంధ ద్రవ్యాల స్టాల్ ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బండారి అనూష, మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి నర్సయ్య, వివిధ మండలాల రైతులు, ప్రజాప్రతినిధులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పశువుల స్మగ్లర్ల బీభత్సం.. అరెస్టు..!

**-భారీ వాహనాలు సీజ్..**

**కేయూసీ పోలీసుల చాకచక్యంపై ప్రశంసలు...**



హన్మకొండబ్యూరోచీఫ్ ( విజన్ఆంధ్ర ) ఏప్రిల్ 5: జాతీయ రహదారిపై చలనచిత్రాన్ని తలపించేలా భారీ ఛేజింగ్ ఎ పశువుల స్మగ్లర్ గురించి సమాచారం ఇచ్చిన యువకుడి కారును ఇన్నోవాతో ఢీకొట్టి, ఇనుప రాడ్‌తో దాడి చేసిన కసాయి ముఠా..బాధితుడి బ్రెజ్జా కారును సైతం పట్టపగలు దోచుకెళ్లిన దుండగులు.. వెంటనే అప్రమత్తమై రంగంలోకి దిగిన కేయూసి పోలీసులు నూతన ఎటెక్నాలజీ సాయంతో గంటల వ్యవధిలోనే నలుగురు నేరస్తుల అరెస్ట్.. చేసినట్లు పోలీసులు తెలిపారు, కంటైనర్ డ్రైవర్. పరారీలో ఉన్నట్లుగా తెలిపారు

నరకయాతన నుంచి బయటపడ్డ మూగజీవాలు..

రక్షించిన 89 గోవులను ధర్మసాగర్ గోశాలకు తరలించిన వైనం.ఎకేయూసీ పోలీసుల చాకచక్యంపై ప్రశంసలు.రూ.20 లక్షల పశువులు, మూడు భారీ వాహనాల సీజ్ చేసిన పోలీసులు.

# మహిళలకు, బాలికలకు ధైర్యం "భరోసా కేంద్రం"

**భరోసా కేంద్రాన్ని మరియు షీ టీమ్స్ కార్యాలయం పరిశీలన.**
**వేధింపులకు గురైన మహిళలు ధైర్యంగా ఫిర్యాదు చేయాలి**
**పోలీస్, వైద్య, న్యాయ సేవలను ఒకే చోట కేంద్రీకరించి, బాధితులకు సమగ్ర సహాయం అందించేలా ఏర్పాటుచేసిన వ్యవస్థ భరోసా సెంటర్**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 05, (విజన్ ఆంధ్ర) ఎలాంటి అవసరమైన మహిళలకు, అతివలకు, విద్యార్థినులకు, చిన్నారులకు భరోసా కేంద్రం ధైర్యాన్ని కల్పించాలని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. మంగళవారం స్థానిక ఆదిలాబాద్ పట్టణంలోని భరోసా కేంద్రాన్ని మరియు షీ టీం కేంద్రాన్ని జిల్లా ఎస్పీ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మహిళలు ఎలాంటి వేధింపులకు గాని, దాడులకు గాని గురైన యెడల వెంటనే డయల్ 100 ద్వారా పోలీసు సహాయాన్ని లేదా భరోసా సెంటర్, షీ టీం ద్వారా పోలీసు సహాయాన్ని పొందవచ్చని తెలిపారు. మహిళలపై చిన్నారులపై జరుగు నేరాలు క్రమేపి తగ్గించడం కోసం కృషి చేయాలని సూచించారు. భరోసా సెంటర్ లో, షీ టీం కేంద్రాలలో భార్యాభర్తల మధ్య సమస్యలతో సతమతమవుతున్న దంపతులకు కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహిస్తూ లేనియెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకొని న్యాయం చేసే విధంగా కృషి చేయాలని తెలిపారు. దాడులకు, వేదింపులకు గురౌతున్న బాలల పట్ల, మహిళల పట్ల మానవతా దృక్పదం తో పని చేయాలి, వారికి సామాజిక అభద్రతా భావం ఏర్పడకుండా ధైర్యం కల్పించాలి. ఎప్పటికప్పుడు న్యాయ సహాయం అందించాలిఅని, వైద్యం, మానసిక ధైర్యం కల్పించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల్లో, పట్టణాలు, కాలనీలలో భద్రత చట్టాల అమలు గురించి, పోలీసు శాఖ తీసుకుంటున్న చర్యల గురించి,అపరిచిత వ్యక్తుల ప్రవర్తన, గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ ల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి అని సూచించారు. రద్దీ ప్రాంతాల్లో ఆకతాయిలపై నిగా ఉంచాలి. విద్యాసంస్థల్లో ఎలాంటి సమస్య వచ్చిన, వేదింపులు జరిగిన సమాచారం వచ్చేలా నిఘా ఉంచాలి అని ఆదేశించారు.

భరోసా సెంటర్ పనితీరు మరియు ఉపయోగం

రక్షణ కల్పించడం: హింస, లైంగిక వేధింపులకు గురైన మహిళలు, పిల్లలకు తక్షణ రక్షణ, భద్రత అందించడం భరోసా కేంద్రాల ముఖ్య లక్ష్యం.

న్యాయపరమైన సహాయం: బాధితులకు న్యాయం జరిగేలా చూడటం, చట్టపరమైన ప్రక్రియలలో సహాయం అందించడం. వైద్య సహాయం: బాధితులకు అవసరమైన వైద్య సేవలు, వైద్య పరీక్షలు అందించేలా సహాయం చేయడం. సమగ్ర సహాయం: పోలీస్, వైద్య, న్యాయ సేవలను ఒకే చోట కేంద్రీకరించి, బాధితులకు సమగ్ర సహాయం అందించేలా వ్యవస్థను ఏర్పాటు చేయడం. శిక్షలను నిరోధించడం: బాధితులను త్వరగా గుర్తించి, వారికి తక్షణ సహాయం అందించడం ద్వారా నేరస్థులకు శిక్ష పడేలా చేయడం. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సీఐలు బి సునీల్ కుమార్,ప్రేమ్ కుమార్, భరోసా సెంటర్ అధికారిని రూపా రాణి, షీ టీం సిబ్బంది వాణిశ్రీ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మవిశ్వాసంతో ఎస్.ఎస్.సి పరీక్షల్లో రానించిన విద్యార్థికి ఎమ్మెల్యే పాయల శంకర్ అభినందనలు..



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 05 , (విజన్ ఆంధ్ర) అంగవైకల్యాన్ని అధిరోహించి ఆత్మవిశ్వాసం తో ముందుకు సాగి ఓ విద్యార్థి పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించాడు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లోని తిరుపెల్లి కాలనీకి చెందిన సాయి చరణ్ కు రెండు చేతులు లేకపోయినా మొక్కవోని ఆత్మ విశ్వాసంతో మోచేయి లతో పరీక్ష రాసి 422 మార్కులు సాధించి అందరి మన్ననలను పొందాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ విద్యార్థి సాయి చరణ్ ను శాలువాతో సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు. సాయి చరణ్ స్ఫూర్తిని ప్రతి ఒక్క విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఆయన ఆత్మవిశ్వాసానికి, మనో ధైర్యానికి ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

## రాష్ట్ర స్థాయి మెగా రైతు మేళా ఘనంగా ప్రారంభం



హన్మకొండ జిల్లా ప్రతినిధి మే 05 ( విజన్ ఆంధ్ర ): హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి మెగా రైతు మేళాను మంగళవారం రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మరియు ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సితక్క లతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రులు మేళాలో ఏర్పాటు చేసిన వివిధ వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, సాంకేతిక స్టాళ్లను సందర్శించి, రైతులతో మమేకమయ్యారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, ప్రభుత్వ రైతు సంక్షేమ పథకాలపై అధికారులు అందిస్తున్న వివరాలను ఆసక్తిగా పరిశీలించారు.రైతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, మేళా ద్వారా రైతులకు అందుతున్న అవగాహన కార్యక్రమాలు వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేస్తాయని మంత్రులు పేర్కొన్నారు.రైతులు కొత్త పద్ధతులను అవలంబించి దిగుబడులు పెంచుకొని, ఆదాయాన్ని మెరుగుపరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కేఆర్ నాగరాజు, నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ రెడ్డి, ప్రజాప్రతినిధులు, రాష్ట్ర స్థాయి అధికారులు, సురేంద్ర మోహన్, యస్మిన్ బాషా,హన్మకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లు చాహాత్ బాజ్ పాయి, డాక్టర్ సత్య శారద, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 10న హైదరాబాద్ లోని పరేడ్ మైదానంలో ప్రధాని బహిరంగ సభను విజయంవంతం చేయండి

### ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, నిజామాబాద్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్యనారాయణ గుప్తా పిలుపు



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 05, (విజన్ ఆంధ్ర) రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో మే 10 వ తేదీన సుమారు మూడు లక్షల మందితో భారీ బహిరంగ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం నుండి ప్రజలను సభకు తరలిస్తామని పేర్కొన్నారు. ప్రతి గ్రామం నుండి స్వచ్ఛందంగా మోడీ సభకు ప్రజలు పాల్గొనాలని కోరారు మహిళా సాధికారత కోసం మహిళా రిజర్వేషన్ బిల్లును ముందుగానే తీసుకొచ్చిన పార్టీ బీజేపీయేనని పేర్కొన్నారు. అయితే కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లుకు వ్యతిరేకంగా వ్యవహరించి, దాని ఆత్మను దెబ్బతీశాయని విమర్శించారు. అదేవిధంగా బీసీలు, ఎస్సీలు, ఎస్టీలకు స్థానాల పెంపు విషయంలో కూడా ప్రతిపక్షాలు సహకరించలేదని ఆ రోపించారు. పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ పరిస్థితి ప్రజల తీర్పుతో స్పష్టమైందని, ముఖ్యమంత్రి కావడం పక్కన పెడితే ఎమ్మెల్యేగా గెలవడానికే కష్టపడాల్సి వచ్చిందని వ్యాఖ్యానించారు. తమిళనాడులో కూడా ఏం కే స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకేకు ప్రజలు గట్టి సందేశం ఇచ్చారని తెలిపారు. ఎన్నికల ఫలితాలు అనుకూలంగా రాకపోవడంతో ఇప్పుడు ప్రతిపక్షాలు ఈవీఎంలు, ఓటింగ్ మెషీన్లు, ఎన్నికల సంఘంపై ఆరోపణలు చేయడం ప్రారంభిస్తాయని ఎమ్మెల్యే విమర్శించారు. తెలంగాణలో ఎప్పుడైనా ఎన్నికలు జరిగినా భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేస్తామని, మరోసారి దేశ ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ నే నిలబెడతామని తెలిపారు. ఈ సందర్భంగా నిజామాబాద్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్య నారాయణ గుప్తా మాట్లాడుతూ, 12 సంవత్సరాల క్రితం భారతదేశం జీడీపీ ర్యాంకింగ్‌లో 12వ స్థానంలో ఉండగా, ప్రస్తుతం ప్రపంచంలో రెండో స్థానానికి చేరుకునే దిశగా వేగంగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. అలాగే పుల్వామా ఘటన అనంతరం దేశ భద్రత కోసం సర్జికల్ స్ట్రైక్స్ వంటి ధైర్యవంతమైన నిర్ణయాలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోనే సాధ్యమయ్యాయని అన్నారు. దేశ భద్రత, అభివృద్ధి, అంతర్జాతీయ స్థాయిలో భారత ప్రతిష్ట పెంపులో బీజేపీ ప్రభుత్వం కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బ్రహ్మానంద్. లాలా మున్నా. జోగు రవి. శ్రీకాంత్ కృష్ణ యాదవ్ దినేష్ మోటోలీయ. సాయి రాకేష్. తదితరకు పాల్గొన్నారు


## హెల్మెట్ ప్రాణాలు కాపాడుతుంది : ఎస్పీ నర్సింహా



సూర్యాపేట మే 05:(విజన్ ఆంధ్ర): ద్విచక్ర వాహనంపై ప్రయాణించే టప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని హెల్మెట్ మన ప్రాణాలు కాపాడుతుందని ఎస్పి నర్సింహా తెలిపారు. సూర్యాపేట ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ జర్నలిస్టుల సంక్షేమంలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ తరపున సెవెన్ స్టార్ సోలార్ ఎంటర్ప్రైజెస్ వారి సౌజన్యంతో ఆయన హెల్మెట్ పంపిణీ చేసి మాట్లాడారు. సమాజంలో జరుగుతున్న ప్రభుత్వ అభివృద్ధి అంశాలు, పోలీసు కార్యకలాపాలు, శాఖల కార్యకలాపాలు ఇతర అంశాల గురించి ఎప్పటికప్పుడు ప్రజలకు, సమాజానికి చేరవేయడంలో జర్నలిస్టులు అనుక్షణం పనిచేస్తున్నారన్నారు. ఎండ వాన చలి అనక పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమంలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో హెల్మెట్స్ అందజేయడం జరిగిందన్నారు. ప్రయాణ సమయంలో ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి ప్రమాదాల సమయంలో ప్రధాన రక్షణ పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, 7 స్టార్ సోలార్ ఎంటర్ప్రైజెస్ అధికారి మల్లేష్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## భారతదేశంలోనే అతి పెద్ద స్టార్టప్ టీ హబ్ (innovation)ను సందర్శించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

**వైయస్సార్ కడప జిల్లాలో త్వరలో ప్రారంభించనున్న స్టార్ట్ అప్ కడప నేపథ్యం లో హైదరాబాద్ గచ్చిబౌలి లోని స్టార్టప్ టీ హబ్ ను సందర్శించి అధ్యయనం చేసిన ఆస్పిరేషన్ డిస్టిక్ బృందం సభ్యులు**



కడప, మే 5 (విజన్ ఆంధ్ర) ప్రపంచంలోనే అతి పెద్ద స్టార్టప్, ఇంక్యుబేటర్(హైదరాబాద్ గచ్చిబౌలిలోని)అయిన టీ హబ్ ను వైయస్సార్ కడప జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి సోమవారం సందర్శించారు వైయస్సార్ కడప జిల్లా లో రాయలసీమ ప్రాంతంలోని యువత కు కొత్త ఆవిష్కరణలకు మరియు ఉపాధి, అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో త్వరలో ప్రారంభించనున్న స్టార్ట్ అప్ కడప ద్వారా కొత్త ఆవిష్కరణలకు వేదిక కానున్న నేపథ్యంలో ఈ అంశంపై మరింతఅధ్యయనం కోసం హైదరాబాద్ గచ్చిబౌలిలోని టీ హబ్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి సందర్శించారు. టీ హబ్ సందర్శన లో భాగంగా స్టార్టప్ ఉత్పత్తులను మార్కెట్లోకి తీసుకువెళ్లడం, వ్యవసాయ,ఆహార ఉత్పత్తుల ప్రాసెసింగ్ కంపెనీలు, ఐటి, రంగాలలో కొత్త వ్యాపార ఆలోచనలతో వ్యాపారాన్ని విస్తరించాలను కొనేవారికి అవసరమైన సహాయ సహకారాలు అనుభవజ్ఞులైన నిపుణుల ద్వారా వ్యాపార మెలుకువలు సంబంధిత అంశాలను టీ హబ్ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ గారికి వివరించారు. జిల్లా కలెక్టర్ వెంట స్టెప్ సీఈఓ విజయ్ కుమార్, ఆస్పిరేషన్ డిస్టిక్ బృందం సభ్యులు కలరు.

## ఈఎంఆర్ఎస్ లో 11 వ తరగతిలో దరఖాస్తులకు ఆహ్వానం ..

### ఎస్టీ విద్యార్థిని విద్యార్థులు మాత్రమే అర్హులు...



కొత్తగూడెం బ్యూరో, మే 06(విజన్ ఆంధ్ర): భద్రాద్రి జిల్లా కొత్తగూడెంలోని రామవరం లో గల, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ఈఎంఆర్ఎస్ నందు , ఈ విద్య సంవత్సరం పదవ తరగతి ఉత్తీర్ణత చెందిన బాల బాలికలు,పదకొండవ తరగతి సీబీఎస్ఈ లో చదువుకొనుటకు, ఆసక్తిగల విద్యార్థిని విద్యార్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తుంది . విద్యార్థులు ఎంచుకోవాల్సిన కోర్సులు, ఎంపీసీ, బైపిసి, సిఇసి ,పలు గ్రూపులలో ఆసక్తి కళా విద్యార్థిని విద్యార్థులు, ఎస్టీ విద్యార్థిని విద్యార్థులు మాత్రమే అర్హులని తెలియజేస్తూ ,ఈనెల 15వ తేదీ లోపు దరఖాస్తులను ఈ ఎం ఆర్ ఎస్ రామవరం పంజాబ్ గడ్డ నందు దరఖాస్తు చేసుకోవాలి. ఆసక్తి గల విద్యార్థిని విద్యార్థులు, ఈ.ఎం.ఆర్.ఎస్ రామవరం నందు దరఖాస్తు ఫారం ను పొంది ,పూర్తి చేసిన దరఖాస్తు ఫారం ను ఈనెల 15వ తేదీ లోపు సమర్పించాల్సి ఉంటుంది .పూర్తి వివరాలకు ఈ.ఎం.ఆర్.ఎస్ ప్రిన్సిపల్ ( 8 2 7 7 0 2 0 0 5 7) ఫోన్ నెంబర్ను సంప్రదించవచ్చు.

## యూపీఎస్సీ కోచింగ్‌కు మైనారిటీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ దరఖాస్తులు ప్రారంభం

కొత్తగూడెం బ్యూరో, మే 06 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్, మైనారిటీల సంక్షేమ శాఖ, హైదరాబాద్ ఆధ్వర్యంలో యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్ష (జూజు-2027) కోసం మైనారిటీ అభ్యర్థులకు ఉచిత కోచింగ్ అందించనున్నారు. 202627 విద్యా సంవత్సరానికి గాను డిజిటలైజ్డ్ క్లాస్‌రూమ్‌లు, ఢిల్లీ నుంచి ప్రసిద్ధ ఫ్యాకల్టీ బోధన, ఇతర రాష్ట్రాల నిపుణుల మార్గదర్శకత్వం, లైబ్రరీ, ఇంటర్నెట్, వై-ఫై సౌకర్యాలతో కూడిన వసతి శిక్షణను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కోచింగ్‌లో రిజర్వేషన్ నిబంధనల ప్రకారం మహిళా అభ్యర్థులకు 33.33 శాతం సీట్లు, అన్ని కేటగిరీలలో వికలాంగులకు 5 శాతం సీట్లు కేటాయిస్తారు. అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా మే 7 నుంచి మే 31, 2026 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు.యుపిఎస్సి (సిఎస్ఈ -2027) యొక్క సివిల్ సర్వీసెస్ ఆప్టిట్యూడ్ టెస్ట్ లో ప్రవేశం కోసం ఆన్ లైన్ లో https://cet.cgg.gov.in/tmreis దరఖాస్తు చేసిన వారికి ప్రవేశ పరీక్షను జూన్ 14, 2026 (ఆదివారం)న జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో నిర్వహించనున్నారు. అభ్యర్థులు డిగ్రీ లేదా ప్రొఫెషనల్ డిగ్రీ ఉత్తీర్ణత కలిగి ఉండాలి. అలాగే తల్లిదండ్రులు లేదా సంరక్షకుల వార్షిక ఆదాయం రూ.5 లక్షలకు మించరాదని స్పష్టం చేశారు. ఈ అవకాశాన్ని మైనారిటీ అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారి కె. సంజీవరావు కోరారు. మరిన్ని వివరాలకు అధికారిక వెబ్‌సైట్ లేదా సంబంధిత శాఖను సంప్రదించాలని సూచించారు. ఇతర వివరముల కొరకు ఫోన్ నెంబర్ 040 23236112 పని దినములలో ఉదయం 10:30 నుండి సాయంత్రం 05:00 గంటల వరకు సంప్రదించవచ్చు అని ఒక ప్రకటన లో తెలియ చేశారు.

## విశేషంగా ఆకట్టుకున్న వార్షిక సంగీత, నృత్య వేడుకలు

### - కూనూరు శ్రీనివాస్ కు " హెచ్ ఎ సి యు" గౌరవ డాక్టరేట్ అవార్డు ప్రధానం

హైదరాబాద్ మే 2026, విజన్ ఆంధ్ర (ఆకెళ్ళ విశ్వనాథ్) : భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ ప్రభుత్వం సహకారంతో ప్రముఖ సంగీత, నృత్య శిక్షణా సంస్థ "సాయి స్వరాణి మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ" వ్యవస్థాపక అధ్యక్షుడు, ప్రముఖ డాన్స్ మాస్టర్, కూనూరు శ్రీనివాస్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన సంస్థ 16వ వార్షికోత్సవ వేడుకలలో చిన్నారుల నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి అలరించాయి. విశేషంగా నిర్వహించిన ఈ సంగీత నృత్య వైభవం కార్యక్రమం సోమవారం నాడు రవీంద్ర భారతి ఆడిటోరియం, సైఫాబాద్ హైదరాబాద్ లో నేత్రపర్వంగా, కనువిందుగా నిర్వహించిన ఈ వార్షిక సంగీత నృత్య వేడుకల కార్యక్రమంలో అకాడమీలో నృత్యాన్ని అభ్యసిస్తున్న విద్యార్థులు ఎంతో శృతిపక్వంగా, లయబద్ధంగా భావ, రాగ, తాళాలకు అనుగుణంగా చక్కటి నృత్యాంశాలను ప్రదర్శించి ప్రేక్షకుల హృదయాలను దోచుకున్నారు. ఈ వేడుకల్లో భాగంగా, సాయి స్వరణి మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ పక్షాన కళా రంగానికి విశిష్ట సేవలందిస్తున్న ప్రముఖులను ఎంపిక చేసి వారిని ఘనంగా సత్కరించారు. ఈ సన్మాన కార్యక్రమాలలో భాగంగా, పదహారేళ్లుగా సంగీతం, నృత్య రంగ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తూ ఎన్నో వేల మంది సంగీత,నృత్య కళాకారులను తయారు చేస్తూ వారిని గొప్ప కళాకారులుగా తీర్చిదిద్దురతున్న కార్యక్రమం నిర్వాహకుడు "సాయి స్వరాణి మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ" వ్యవస్థాపక అధ్యక్షుడు కూనూరు శ్రీనివాస్ ని ప్రోత్సహిస్తూ, కళామతల్లి కి ఆయన చేస్తున్న విశేష సేవలను గుర్తించి, ప్రఖ్యాత థియలాజికల్ ట్రైనింగ్ సెంటర్, స్కిల్స్ డెవలప్మెంట్, పర్సనాలిటీ డెవలప్మెంట్ చేస్తూ వ్యక్తులను మహోన్నతంగా తీర్చిదిద్దుతూ, విద్యా వ్యాప్తికి విశేషంగా కృషి చేస్తూ, సమాజంలోని ప్రతిభా వంతులను, బాధ్యతగా అభివృద్ధి కోసం విశేషంగా సేవలు అందిస్తున్న ప్రముఖులను, సేవామూర్తులను గుర్తించి వారిని మరింతగా ప్రోత్సహిస్తూ ,సముచిత రీతిలో సత్కరిస్తూ గౌరవిస్తున్న 'నాటా అఫీలియేషన్, అమెరికన్ యూనివర్సిటీఅఫిలియేషన్' ఉన్న " హెచ్ ఎ సి యు" సామాజిక సేవా సంస్థ ప్రతివిధులు, బిషప్ డాక్టర్ ఆనంద్, అబ్రహం, చిట్టి బాబు, కీజియా బృందం సంస్థ పక్షాన కూనూరు శ్రీనివాస్ కు గౌరవ డాక్టరేట్ అవార్డు ను అలాగే ఇంటర్నేషనల్ ఐకాన్ అవార్డుని కూడా ప్రధానం చేసి ఘనంగా సత్కరించి, అభినందించారు, తమ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్భంగా కూనూరు శ్రీనివాస్ మాట్లాడుతూ, సంగీత, నృత్య కళల అభివృద్ధికి తాను చేస్తున్న కృషిని చూసి " హెచ్ ఎ సి యు" సేవా సంస్థ, బిషప్ డాక్టర్ ఆనంద్ బృందం తనను ఎంపిక చేసి గౌరవ డాక్టరేట్ ను అందించి సత్కరించడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని అలాగే, కళల వ్యాప్తి గురించి తన అంకిత భావాన్ని, బాధ్యతను మరింత పెంచిందని తెలుపుతూ, హెచ్ ఎ సి యు ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు.






శ్రీ వినాయక నాట్య మండలి సురభి సమర్పణలో తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మకమైన ''తెలంగాణ ప్రజాకళ'' 99 రోజుల సాంస్కృతిక మహోత్సవంలో భాగంగా, రవీంద్ర భారతి పాల్కురికి సోమన్న మూల వేదికపై, ఆర్. వేణుగోపాల్ రావ్ దర్శకత్వం వహించిన "శ్రీ శ్రీనివాస కళ్యాణం" పౌరాణిక నాటకాన్ని అద్భుతంగా ప్రదర్శించారు.




రవీంద్ర భారతి పాల్కురికి సోమన్న మూల వేదికపై నిర్వహిస్తున్న "తెలంగాణ ప్రజాకళ" 99 రోజుల సాంస్కృతిక మహోత్సవంలో సాహిత్య వారంలో భాగంగా సోమవారంనాడు అవధాని చేకూరి శ్రీరామ్ అష్టావధానం హాస్యం జోడించి వివరించి ప్రేక్షకులను నవ్వులలో ముంచెత్తినారు.

## జిల్లా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన అటవీశాఖ అధికారిణి



అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి విజన్ ఆంధ్ర మే 05. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అటవీ అధికారి (DFO) CH. బాలమణి, IFS ఈ రోజు జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ శాఖకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. అటవీ సంరక్షణ, వృక్షారోపణ కార్యక్రమాల అమలు, మరియు ఇతర పరిపాలనా విషయాలపై కలెక్టర్ కు వివరించారు.

## స్వీయ గణన వివరాలను అందరు నమోదు చేసుకోవాలి..



సూర్యాపేట మే 05(విజన్ ఆంధ్ర): స్వీయ గణన చేసుకునేందుకు ఇంకా కేవలం 5 రోజులు మాత్రమేగడువు ఉందని, జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, యువత, మహిళా సంఘాలు, ఐటీ రంగ నిపుణులు మరియు అన్ని వర్గాల వారు స్వీయ గణన పాల్గొని వివరాలను నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ప్రకటనలో కోరారు. తమ వివరాలను నమోదు చేసుకోని వారు వెంటనే నమోదు చేసుకోవాలని సూచించారు. జనగణన సంబంధించి స్వీయ గణన మే 10 వరకు అవకాశం ఉందని, మొదటి దశలో భాగంగా నిర్వహించే గృహ లెక్కింపు మరియు గృహ పరిస్థితుల లెక్కింపు కోసం ప్రజలు తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకునే సౌకర్యం ప్రస్తుతం అందుబాటులో ఉందన్నారు.. జిల్లా ప్రజలు తమ ఇంటి మరియు కుటుంబ వివరాలను ప్రభుత్వ అధికారిక వెబ్ పోర్టల్ https://se.census.gov.in ద్వారా స్వయంగా నమోదు చేసుకోవచ్చుని, మొబైల్ ఫోన్, కంప్యూటర్ లేదా ఇంటర్నెట్ సౌకర్యం ఉన్న ఏ పరికరం ద్వారానైనా ఈ ప్రక్రియను పూర్తి చేయవచ్చుని తెలిపారు.

## సెన్సెస్-2027 శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు మోహన్ రెడ్డి



నిజామాబాద్ మే 05(విజన్ ఆంధ్ర) : నగరంలోని గూపన్పల్లిలో సెన్సెస్ -2027 మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు మోహన్ రెడ్డి సందర్శించారు. అక్కడి శిక్షణలో కల్పిస్తున్న వసతుల పట్ల జిల్లా కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గోపిడి రవీందర్ రెడ్డి, మండల రూరల్ అధ్యక్షులు వరప్రసాద్ , రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు హరిచరణ్ సార్ , మండల అసోసియేట్ అధ్యక్షులు గంగా కిషన్ , ఏ ఎస్ ఓ దీపిక, మాస్టర్ ట్రైనర్స్ శ్రీనివాస్ గౌడ్, విజయరామ్ మరియు ట్రైనీ ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

### రాష్ట్ర స్థాయి మెగా రైతు మేళా కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య



హన్మకొండబ్యూరో ఛీఫ్ ( విజన్ ఆంధ్ర )ఏప్రిల్ 5: హనుమకొండ సుబేదారి ఆర్ట్స్ కళాశాల గ్రౌండ్స్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన మెగా రైతు మేళా కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, దనసరి అనసూయ సీతక్క గారితో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ముందుగా రైతు మేళ సందర్భంగా మైదానంలో ఏర్పాటు చేసిన వివిధ వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, సాంకేతిక స్టాళ్లను సందర్శించి, రైతులతో మమేకమయ్యారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, ప్రభుత్వ రైతు సంక్షేమ పథకాలపై అధికారులు అందిస్తున్న వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ..లి రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న ఈ మెగా రైతు మేళా రైతు అభివృద్ధికి దారితీసే కీలక కార్యక్రమమని తెలిపారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతు ఎలాంటి ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. రైతులు కష్టపడినా కనీస భద్రత ఉండాలని భావించి ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని ఆపకుండా రైతు రుణమాఫీ అమలు చేస్తున్నామని చెప్పారు. రైతు భరోసా, రైతు బీమా వంటి పథకాల ద్వారా రైతులకు ఆర్థిక భద్రత కల్పిస్తూ, రైతు కుటుంబాలను ఆదుకుంటున్నామని వివరించారు. అలాగే రైతుల అవసరాలకు అనుగుణంగా వ్యవసాయ పనిముట్లను అందజేస్తూ, 50 శాతం సబ్సిడీతో సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. రైతులు ఒకే రకమైన పంటపై ఆధారపడకుండా వివిధ రకాల పంటలను పండిస్తూ ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. వ్యవసాయ రంగంలో మహిళలకు ప్రాధాన్యం ఇస్తూ, సన్న బియ్యం ఉత్పత్తికి ప్రోత్సాహం అందిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్న నేపథ్యంలో రైతులు కూడా ప్రభుత్వాన్ని ఆదరించి, ఈ పథకాల ప్రయోజనాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ సారయ్య, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి, కుడా చైర్మన్, ఇనుగాల వెంకట్రామ రెడ్డి,వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేంద్ర మోహన్, హార్టికల్చర్ సెక్రటరీ యాస్మిన్ బాషా, వరంగల్ హన్మకొండ జిల్లాల కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు, జిల్లాల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగ పరస్పర గౌరవంతో జరుపుకోవాలి

### పోలీస్ కమీషనర్ సునీల్ దత్



ఖమ్మం, మే 5(విజన్ ఆంధ్ర ): బక్రీద్ పండుగను మత సామరస్యంతో, పరస్పర గౌరవంతో జరుపుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. బక్రీద్ (ఈద్-ఉల్-అధా) పండుగను పురస్కరించుకొని శాంతియుతంగా జరుపుకునేందుకు ముస్లిం మత పెద్దలు, మసీదు కమిటీ సభ్యులు,ఖురేసి ప్రతినిధులతో పోలీస్ యంత్రాంగం సమన్వయ సమావేశం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... గోవధ చేయవద్దని, కేవలం అనుమతించబడిన జంతువులను మాత్రమే, నిబంధనలకు లోబడి బలి ఇవ్వాలని సూచించారు. అక్రమ పశువుల రవాణాను అరికట్టడానికి అంతర్-రాష్ట్ర చెక్‌పోస్టుల వద్ద 24 గంటల నిఘా ఏర్పాటు చేశామని అన్నారు. పశువులను తరలించేటప్పుడు సరైన ధృవీకరణ పత్రాలు కలిగి ఉండటం తప్పనిసరి అని అన్నారు. ప్రార్థనా స్థలాలు, మసీదుల వద్ద ప్రత్యేక పోలీస్ బందోబస్తు, నిరంతర నిఘా ఉంచనున్నట్లు తెలిపారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వార్తలు, వదంతులు ప్రజలు నమ్మవద్దని, అలాంటి సమాచారాన్ని వ్యాప్తి చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. బలి ఇచ్చిన తర్వాత జంతు వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా, మున్సిపల్ అధికారుల సహకారంతో తొలగించే చర్యలు తీసుకోవాలని మత పెద్దలను కోరారు. ఎక్కడైనా సమస్య ఉన్నట్లయితే సంబంధిత పోలీసులకు, కమాండ్ కంట్రోల్ సెల్ నెంబర్ 8712659111 కు సమాచారం అందిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చారు. జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా భద్రత ఏర్పాట్లు కట్టుదిట్టంగా నిర్వహిస్తున్నామన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే పోలీస్ అధికారులు దృష్టికి తీసుకురావాలని కోరారు. సమావేశంలో ఏసీపీ రమణమూర్తి, మహేష్, సిఐ కరుణాకర్, మోహన్ బాబు, బాలకృష్ణ, ఎస్సై మౌలానా పాల్గొన్నారు.

# చర్ల మండలంలో జిల్లా కలెక్టర్ అంకిత్ విస్తృత పర్యటన

**ధాన్యం కొనుగోలులో జాప్యం వద్దు**
**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో నాణ్యత ముఖ్యం**
**రోగులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశం**





ఎచర్ల, మే 05 (విజన్ ఆంధ్ర): చర్ల మండలంలో జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం మెరుపు పర్యటన నిర్వహించారు, క్షేత్రస్థాయిలో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, ప్రజా సమస్యలను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు, ధాన్యం కొనుగోలు కేంద్రం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు మరియు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.

రైతులకు ఇబ్బంది కలగొద్దు ధాన్యం కేంద్రాల తనిఖీ : సత్యనారాయణ పురంలోని పెద్దపల్లి ముమ్మిడివరం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ కొనుగోలు ప్రక్రియను సమీక్షించారు, కేంద్రంలో టార్పాలిన్లు, హమాలీలు, తాగునీరు వంటి సౌకర్యాలపై ఆరా తీశారు, అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా ముందస్తు రక్షణ చర్యలు చేపట్టాలని, లోడింగ్ ప్రక్రియ వేగవంతం చేసేందుకు అవసరమైన లారీలను వెంటనే ఏర్పాటు చేయాలనీ ట్యాబ్ ఎంట్రీలను ఎప్పటికప్పుడు నమోదు చేస్తూ రైతులకు చెల్లింపుల్లో జాప్యం కలగకుండా చూడాలనీ ఆదేశించారు.

నాణ్యతతోనే ఇందిరమ్మ ఇళ్లు: సత్యనారాయణపురంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను కలెక్టర్ పరిశీలించారు. కాకర్లపూడి విజయలక్ష్మి, చినిగిరి రాజు, కారం నాగరాజు లకు చెందిన ఇళ్ల నిర్మాణ దశలను నాణ్యత కోణంలో తనిఖీ చేశారు.

గ్రామంలో మంజూరైన 27 ఇళ్లలో 25 ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయని, మిగిలిన 2 ఇళ్లను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు,

పునాది నుండి స్లాబ్ వరకు ఇంజనీరింగ్ ప్రమాణాలు పాటించాలని, నిర్మాణ సామగ్రిలో నాణ్యత విషయంలో రాజీ పడవద్దని స్పష్టం చేశారు

ఎవైద్య సేవల్లో అలసత్వం వద్దు సి ఎచ్ సి తనిఖీ : ఎచర్ల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, ఆసుపత్రిలోని వార్డులు, డయాలసిస్ కేంద్రం మరియు మందుల స్టాక్ రూమ్‌ను పరిశీలించారు, ఓపీ విభాగంలో ఉన్న రోగులతో నేరుగా మాట్లాడి అందుతున్న సేవలపై ఆరా తీశారు, రోగులకు అందించే ఆహారం పోషకాలతో కూడి ఉండాలని, ఆసుపత్రి ప్రాంగణం పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు, ఎనీటి సరఫరా విషయంలో ఆసుపత్రిలో నీటి కొరత ఉన్నట్లు గుర్తించిన కలెక్టర్ మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడి నిరంతర నీటి సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు

అత్యవసర సమయంలో 108 అంబులెన్స్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు సకాలంలో సేవలు అందించాలని దిశానిర్దేశం చేశారు, ఈ పర్యటనలో తహశీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో ఈదయ్య, హౌసింగ్ ఏఈ ముకేశ్, సీహెచ్‌సీ సూపరింటెండెంట్ డాక్టర్ సాయి వర్ధన్, డాక్టర్లు రాంప్రసాద్ , రవికుమార్, తిరుపతిరావు , జాన్, మిషన్ భగీరథ ఏఈలు అరుణ్ ,రాము, ఏ ఓ లావణ్య మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నర్సింగ్ విద్యార్థులు సేవాభావంతో ముందుకు సాగాలి

### నర్సింగ్ కళాశాల విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం పాల్గొన్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి






గద్వాల మే 05(విజన్ ఆంధ్ర): నాలుగేళ్ల పాటు చదివి బీఎస్సీ నర్సింగ్ కోర్సును పూర్తి చేసిన విద్యార్థులు ఉద్యోగాలు సాధించాక సేవాభావం, సహానుభూతి, మానవత్వంతో కూడిన సేవలను రోగులకు అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గద్వాలలోని అనంత ఫంక్షన్ హాల్ లో మంగళవారం నిర్వహించిన ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, ఈ నెల 12న ప్రపంచంలో మొదటి నర్స్ ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతిని పురస్కరించుకొని నిర్వహించే అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొదటి బ్యాచ్‌గా నర్సింగ్ విద్యార్థులు చదువు పూర్తి చేసుకుని వెళ్లడం సంతోషంగా ఉందని, వారందరూ ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. కళాశాలలో మొత్తం 87 మంది విద్యార్థులు నర్సులుగా కోర్సు పూర్తి చేస్తున్నందున ఈ సందర్భంగా కలెక్టర్ సహకరించిన వారి తల్లిదండ్రులు, అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులను అభినందిస్తూ వారి కృషిని ప్రశంసించారు. ఆసుపత్రుల్లోనే కాక దీర్ఘకాలికంగా వివిధ వ్యాధులతో బాధపడే వారికి, వయోవృద్ధులకు, చిన్నారులకు వారి ఇండ్ల వద్ద కూడా సేవలందించేందుకు నర్సులకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకుని రోగుల మానసిక పరిస్థితులకు అనుగుణంగా సేవలు అందిస్తే మంచి పేరు తెచ్చుకోవచ్చన్నారు. ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అభివృద్ధి చెందుతున్నప్పటికీ ఆరోగ్య సేవల్లో నర్సింగ్ పాత్రకు ఎలాంటి లోటు ఉండదని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా నర్సింగ్ వృత్తికి విస్తృత అవకాశాలు ఉన్నాయని, విదేశాల్లో కూడా ఉపాధి అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ గద్వాలలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ నర్సింగ్ కళాశాల భవన సముదాయాన్ని త్వరలోనే ప్రారంభించడం జరుగుతుందన్నారు. కేరళ రాష్ట్ర నర్సులను మరిపించేలా జోగులాంబ గద్వాల జిల్లాలో నర్సింగ్ విద్యను అభ్యసించిన విద్యార్థులు తమ సేవలందించాలని పిలుపునిచ్చారు. ఇక్కడ నర్సింగ్ కోర్స్ ను పూర్తిచేసిన విద్యార్థులకు ప్రముఖ ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఉద్యోగాలు ఇవ్వాలని సంబంధిత యాజమాన్యాలను తాను కోరడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే కాక ఎక్కడ ఉద్యోగాలు వచ్చిన చేసేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. జిల్లా పేరు నిలబెట్టేలా ఇక్కడ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులు తమ సేవలందించాలన్నారు. చదువు నేర్పిన గురువులకు, తమ తల్లిదండ్రులకు, జిల్లాకు మంచి పేరు తీసుకొచ్చేలా పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా నాలుగేళ్ల పాటు విజయవంతంగా నర్సింగ్ కోర్సు పూర్తిచేసిన విద్యార్థులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేసి, వారు ఎక్కడ ఉద్యోగాలు చేసిన విజయవంతం కావాలని ఆకాంక్షించారు. అనంతరం ముఖ్య అతిథులు విద్యార్థులకు బహుమతులు, జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ హనుమంతమ్మ, వైస్ ప్రిన్సిపల్ లక్ష్మీదేవి, ఏవో శ్రీధర్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డ్రైవర్ కీ.శే.శంకర్ గౌడ్ కుటుంబానికి ఆర్థిక సహాయం



గద్వాల మే 05(విజన్ ఆంధ్ర): నర్సంపేట డిపోలో ఆర్టీసీ కార్మికుల కోసం ఆత్మబలిదానం చేసుకున్న కీర్తిశేషులు శంకర్ గౌడ్ కుటుంబానికి గద్వాల ఆర్టీసీ డిపో జేఏసీ నాయకులు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అందించిన ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ముందుగా శంకర్ గౌడ్ కు డిపో వద్ద నివాళులర్పించడం జరిగింది. శంకర్ గౌడ్ స్వగ్రామమైన ముత్తైజిపేట గ్రామానికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి వారికి భరోసాని ఇవ్వడానికి మహబూబ్నగర్ రీజియన్ గద్వాల డిపో నుండి జేఏసీ నాయకులు పరమేశ్వరయ్య, శ్రీధర్ రావు, భాస్కర్, గిరిరాజు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సంపేట జేఏసీ నాయకులు లాడే శ్రీకాంత్, కొలిశెట్టి రంగయ్య కూడా పాల్గొన్నారు. అదేవిధంగాగద్వాల ఎమ్మెల్యే బండ్ల.కృష్ణమోహన రెడ్డి కీర్తిశేషులు కోల శంకర్ గౌడ్ కుటుంబానికి లక్ష రూపాయలు చెక్కు ఇచ్చినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండ్లకృష్ణ మోహన రెడ్డి కి కుటుంబ సభ్యులు రుణపడి ఉంటామని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.. ఆర్టీసీ అమరవీరుడు కీర్తిశేషులు శంకరన్నకు జోహార్లు తెలిపారు.

## సిఎంఆర్ డెలివరీ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ జిల్లా, మే 05,(విజన్ ఆంధ్రా); సిఎంఆర్ డెలివరీ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. కలెక్టర్ భవేశ్ మిశ్రా, మంగళవారం సిఎంఆర్ డెలివరీ ప్రక్రియ పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మిల్లులకు కేటాయించిన సిఎంఆర్ లక్ష్యాలను పూర్తిచేయాలని అన్నారు. సిఎంఆర్ కు సంబంధించిన వివరాలను మిల్లర్ల వారిగా సమీక్షించారు. సిఎంఆర్ డెలివరీలో వెనుకబడిన మిల్లర్లు, ప్రక్రియలో వేగం పెంచాలని ఆదేశించారు. అన్ని మిల్లులలో, మిల్లులకు సంబంధించిన అన్ని రకాల రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. రికార్డుల నిర్వహణకు సంబంధించి అధికారులు, మిల్లర్లకు అవగాహన కల్పించాలని వివరించారు. సీఎంఆర్ ప్రక్రియలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, వరి ధాన్యపు సంచులు ఉంచడానికి తగిన గోదాములు ఇతరత్రా ప్రదేశాలు అన్వేషించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే లారీల ద్వారా ధాన్యపు సంచులను తరలించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ధాన్యపు సంచులు కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉండకూడదన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌరసరఫరాల అధికారి రాజేందర్, మేనేజర్ సుధాకర్, రైస్ మిల్లర్లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### ఈవీఎం గోడౌన్‌ను సమగ్రంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

నాగర్‌కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): మే 05 జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోడౌన్‌ను సమగ్రంగా పరిశీలించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోడౌన్ సీల్‌ను అధికారికంగా తెరిచి, అందులో భద్రపరిచిన ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు తదితర ఎన్నికల సామాగ్రిని గదుల వారీగా క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఎన్నికల సామాగ్రి రవాణా, నిల్వ, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సీసీటీవీ పర్యవేక్షణను పెంచడంతో పాటుపరికరాలమెయింటెనెన్స్‌ను సకాలంలో నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. రౌండ్-ది-క్లాక్ భద్రత, సిబ్బంది నియామకం, పర్యవేక్షణ వ్యవస్థలను కట్టుదిట్టం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈవీఎంల భద్రతలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని అధికారులకు స్పష్టం చేసినారు. కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు రవికుమార్, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, బిజెపి నాగేంద్ర గౌడ్ బిఆర్ఎస్ వెంకటయ్య వైఎస్ఆర్సిపి యం.డి.హుస్సేన్ బీఎస్పీ రామకృష్ణ సిపిఐ శివ శంకర్ టిడిపి బాలకృష్ణ తదితరులుసిబ్బంది తదితరులు ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్





గద్వాల మే 05(విజన్ ఆంధ్ర): జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు పడకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. మంగళవారం గద్వాల మండలంలోని చెనుగోనుపల్లి, అనంతపురం1, బసల్ చెరువు ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి, అక్కడి పరిస్థితులను పరిశీలించారు. కేంద్రాల్లో ధాన్యం నిల్వలు అధికంగా ఉండి, లారీలు తక్కువగా ఉండటం వలన కొనుగోలు ప్రక్రియ ఆలస్యమై రైతులు చాలా రోజుల పాటు వేచి ఉండాల్సి వస్తున్నదని గమనించిన కలెక్టర్, అవసరమైన మేరకు అదనపు లారీలు ఏర్పాటు చేసి వెంటనే మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి కేంద్రంకు రోజుకు కనీసం నాలుగు లారీలు పంపించి రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యమును సంబంధిత మిల్లులకు తరలించాలన్నారు. రైతులు ఎండలో ఎక్కువసేపు వేచి ఉండకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ధాన్యం ఎక్కువగా వచ్చిన కేంద్రాలకు ప్రాధాన్యత ఇచ్చి, సమీప మిల్లులకు పంపడం ద్వారా సమయం ఆదా అవుతుందన్నారు. ప్రతి కేంద్రానికి నిర్దిష్టంగా సమీపంలోని మిల్లులను కేటాయించి, అధికారిక ఆదేశాల ప్రకారం మాత్రమే కొనుగోలు చేసిన ధాన్యమును లారీల్లో తరలించాలన్నారు. గన్నీ సంచుల కొరతపై స్పందించిన కలెక్టర్ పాత, దెబ్బతిన్న సంచులను వాడకుండా కొత్త గన్నీలు వెంటనే సరఫరా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కేంద్రాల వారీగా అవసరాన్ని అంచనా వేసి సరిపడా గన్నీలను పంపిణీ చేయాలని సూచించారు. కేంద్రాల్లోని రిజిస్టర్లలో రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోలు, మిల్లులకు రవాణా చేసిన వివరాలు, ఫోన్ నంబర్లు, తదితర తప్పనిసరిగా నమోదు చేయాలని తెలిపారు. ప్రతి రోజూ కేంద్రంలో ఉన్న ధాన్యం నిల్వలు, తేమ శాతం వచ్చిన పరిమాణం, పంపిన లోడ్ల వివరాలను నమోదు చేసి అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఏమైనా సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే వాట్సాప్ గ్రూపుల ద్వారా తెలియజేసి సంబంధిత ఉన్నతాధికారులతో తక్షణ పరిష్కారం పొందాలని ఆయా కేంద్రాల ఇన్చార్జిలకు, అధికారులకు సూచించారు. ఆయా కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబెట్టిన ధాన్యం వర్షం పడితే తడవకుండా సాయంత్రం ఇంటికి వెళ్లే ముందు టార్పాలెన్స్ కప్పి వెళ్లాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల పనితీరును సంబంధిత అధికారులు తరచూ పర్యవేక్షణ చేస్తూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని పేర్కొన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే, అవకతవకలకు పాల్పడితే సంబంధిత కేంద్రాల ఇన్చార్జిలు, అధికారులపై తగు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు. అనంతపురం కొనుగోలు కేంద్రం సమీపంలో ఉన్న రైతువేదికలో ఉంచిన గన్ని సంచులు, టార్పాలెన్స్, తదితర కలెక్టర్ పరిశీలించారు. అలాగే ఆయా కేంద్రాల వద్ద ఆరబెట్టిన ధాన్యంను, లారీల్లో మిల్లులకు తరలిస్తున్న ధాన్యం బస్తాలను పరిశీలించి సంబంధిత రైతులతో మాట్లాడారు. ఈ తనిఖీలో డిఆర్డిఏ ఏపీడి శ్రీనివాస్, డిపిఎం అరుణ, ఏఈఓ లు ఉషశ్రీ, రవి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ గురుకులాల్లో ఇంటర్ ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

కొత్తగూడెం బ్యూరో, మే 06(విజన్ ఆంధ్ర):2026-27 విద్యా సంవత్సరానికి మహాత్మా జ్యోతి బాపులే బీసీ గురుకుల విద్యా సంస్థల సొసైటీ పరిధిలోని జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైంది. పదో తరగతి పూర్తి చేసిన అర్హులైన విద్యార్థులు మే 12, 2026 వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని అధికారులు తెలిపారు. జిల్లాలో మొత్తం ఐదు బాలుర కళాశాలలు, ఆరు బాలికల కళాశాలలు కొనసాగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 146 బాలుర కళాశాలల్లో 12,640 సీట్లు, 144 బాలికల కళాశాలల్లో 12,080 సీట్లు అందుబాటులో ఉన్నట్లు వెల్లడించారు. సీట్ల కేటాయింపు పూర్తిగా పదో తరగతిలో సాధించిన మార్కుల ఆధారంగానే జరుగుతుందని స్పష్టం చేశారు. గత విద్యా సంవత్సరమైన 2025-26లో జిల్లాలో గురుకులాల ఫలితాలు విశేషంగా నిలిచాయి. ఇంటర్ మొదటి సంవత్సరంలో 85.56 శాతం, రెండవ సంవత్సరంలో 87.50 శాతం ఉత్తీర్ణత నమోదైంది. అలాగే మొదటి సంవత్సరంలో గరిష్టంగా 466/470 మార్కులు (దుమ్ముగూడెం గర్ల్స్ కళాశాల), రెండవ సంవత్సరంలో 981 మార్కులు (పాల్వంచ గర్ల్స్ కళాశాల) సాధించడం గమనార్హం. ఎంపీసీ, బైపీసీ వంటి సాధారణ గ్రూపులతో పాటు అగ్రికల్చర్, కంప్యూటర్ గ్రాఫిక్స్, ఫిజియోథెరపీ వంటి వృత్తి విద్యా కోర్సుల్లో కూడా ప్రవేశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే బీసీ గురుకులాల్లో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఆన్లైన్ దరఖాస్తు అవసరం లేకుండా తమ పాఠశాల ప్రిన్సిపల్‌కు నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. దరఖాస్తులు మరియు ఇతర వివరాలకు అధికారిక వెబ్‌సైట్లను సందర్శించవచ్చని, సందేహాల నివృత్తి కోసం హెల్ప్‌లైన్ నెంబర్ 040-23328266ను సంప్రదించాలని సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# సింగరేణిలో ఉన్నవాడికి ఒక రూల్, లేనివాడికి మరో రూల్!

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పుట్ట సుధాకర్ యాదవ్



ఖాజీపేట, మే 5 (విజన్ ఆంధ్ర): ఖాజీపేట టౌన్ మూడు రోడ్ల కూడలి బస్టాండ్ దగ్గర ఖాజీపేట సొసైటీ బ్యాంక్ చైర్మన్ గుర్రంపాటి హరినాథ్ రెడ్డి ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ముఖ్య అతిథిగా పాల్గొన్న మైదుకూరు ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్, ఖాజీపేట టిడిపి మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి చలివేంద్రాన్ని ప్రారంభించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ ఈ వేసవికాలంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం చాలా మంచి శుభపరిణామం అని ప్రజల దాహార్తి తీర్చడంలో ఎంతో ఉపయోగపడుతుందని బాటసారూ లకు, గ్రామీణ ప్రాంతాల నుండి టౌన్ కు వచ్చిన వారికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు చలివేంద్రం ఏర్పాటుచేసిన లక్ష్మారెడ్డిని ఎమ్మెల్యే అభినందించారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు,


## బలిజ పల్లె గంగమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆకేపాటి



రాజంపేట, మే 05 (విజన్ ఆంధ్ర) రాజంపేట పట్టణ సమీపంలో గల బలిజ పల్లె గ్రామంలో ఈనెల 7వ తేదీ జరిగే గంగమ్మ జాతర సందర్భంగా తుమ్మల అగ్రహారం ప్రజలు మహిళలు పోవడానికి వీలుగా రైల్వే అండర్ బ్రిడ్జి పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు ఆ మేరకు పూర్తి చేసిన పనులను రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి మంగళవారం రాజంపేట మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసరెడ్డి, గుంతకల్లు డిఆర్సి సభ్యులు తల్లం భరత్ కుమార్ రెడ్డితో కలిసి పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ బలిజిపల్లె గంగమ్మ జాతరకు ఎలాంటి ఆటంకాలు ఎదురు కాకుండా సకాలంలో అన్ని పనులు పూర్తి చేయాలని అధికారులను కోరారు ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రాజు, విశ్వనాథరెడ్డి, కళ్యాణ్ రెడ్డి, దండు గోపి, సుబ్బరాజు, అమర్, సురేంద్ర యాదవ్, ఓబయ్య, హరికృష్ణ, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు

## అక్రమ క్వార్టర్ ల పై మౌనం & సహకారానికి సంకేతమా? అక్రమంగా ఉన్నవారికి సహకరిస్తుంది ఎవరు?

సింగరేణిలో ఉన్నవాడికి ఒక రూల్, లేనివాడికి మరో రూల్!




కొత్తగూడెం బ్యూరో, మే 06(విజన్ 3):సింగరేణి పరిధిలో అక్రమ క్వార్టర్ల సమస్య రోజురోజుకు మరింత తీవ్రమవుతోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సమస్య ఒక్కరోజులో ఏర్పడలేదని, క్రమంగా నియంత్రణలు సడలడం, పర్యవేక్షణ లోపించడం, బాధ్యతలేని ధోరణి పెరగడం వల్లే ఈ స్థాయికి చేరుకుందని స్థానికులు పేర్కొంటున్నారు. నియమాలు ఉన్నప్పటికీ వాటి అమలు లేకపోవడం వల్ల పరిస్థితి అదుపు తప్పిందని వారు అంటున్నారు. స్థానికుల వివరాల ప్రకారం, ఒకే వ్యక్తి పేరుమీద రెండు క్వార్టర్లు కొనసాగుతున్న ఘటనలు ఉన్నాయని చెబుతున్నారు. కొన్నిసార్లు అద్దె కట్ చేస్తున్నట్లు చూపించి, తరువాత పట్టించుకోకుండా వదిలేస్తున్నారని ఆరోపిస్తున్నారు. అర్హత లేని వ్యక్తులు క్వార్టర్లను అద్దెకు ఇచ్చి డబ్బులు వసూలు చేస్తున్నారని, ఈ వ్యవహారం బహిరంగంగా జరుగుతున్నప్పటికీ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని విమర్శిస్తున్నారు. అక్రమంగా నివసిస్తున్న వారిపై అధికారులు ఖాళీ చేయమని చెప్పకపోవడం, పై అధికారులను సంప్రదించినా ఫలితం లేకపోవడం పట్ల స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంలో రాజకీయ నాయకుల పాత్ర ఉందా? లేక యూనియన్ ప్రతినిధుల ప్రభావమా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇక సింగరేణి కరెంట్ వినియోగంపై కూడా పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. క్వార్టర్లకు మాత్రమే పరిమితమైన విద్యుత్‌ను కొందరు తమ సొంత ఇళ్లకు మళ్లిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీని వల్ల సంస్థకు ఆర్థిక నష్టం కలుగుతోందని చెబుతున్నారు. క్వార్టర్ ఖాళీ చేసిన వెంటనే కరెంట్, వాటర్ కనెక్షన్లు నిలిపివేయాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, సంబంధిత అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదని విమర్శిస్తున్నారు. ఒకవేళ కనెక్షన్లు నిలిపివేసినా, తిరిగి వాటిని ఎవరు కల్పిస్తున్నారు? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. బయట ప్రాంతాల నుంచి వచ్చి సింగరేణి క్వార్టర్లను ఆక్రమిస్తున్న వారిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఫిర్యాదులు చేసినా, కేవలం పేరుకే దర్యాప్తు చేసి వదిలేస్తున్న ఘటనలు ఉన్నాయని చెబుతున్నారు. దీనివల్ల అక్రమాలకు పాల్పడుతున్న వారికి మరింత ధైర్యం వస్తోందని అంటున్నారు. నిజంగా అర్హత కలిగిన సింగరేణి కార్మికులు క్వార్టర్ల కోసం ఎదురు చూస్తుండగా, అక్రమంగా నివసిస్తున్న వారు వాటిని వినియోగించడం అన్యాయమని ఉద్యోగులు వాపోతున్నారు. అక్రమంగా ఆక్రమించిన వారికి క్వార్టర్లు ఇవ్వడం కంటే, అర్హత కలిగిన కార్మికులకు కేటాయిస్తే మంచిదని సూచిస్తున్నారు. లేకపోతే అక్రమంగా నివసిస్తున్న వారిపై సరైన అద్దె వసూలు చేస్తే సంస్థకు ఆదాయం లభిస్తుందని అభిప్రాయపడుతున్నారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో, సంబంధిత ఉ న్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకుని అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు, ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే ఈ సమస్యపై పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరిస్తున్నారు. ముగింపు: సింగరేణి క్వార్టర్లలో జరుగుతున్న ఈ పరిణామాలు కేవలం పరిపాలనా లోపం మాత్రమే కాకుండా, వ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీసే అంశంగా మారుతున్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పరిస్థితిని సరిచేయాల్సిన అవసరం ఉందని భావిస్తున్నారు.

## రైతు సేవలే లక్ష్యంగా పని చేస్తాం

**- ఉన్నత న్యాయస్థానం తీర్పుతో పాత పాలకవర్గానికే బాధ్యతలు**

**- చర్ల పీఏసీఎస్ చైర్మన్‌గా తిరిగి బాధ్యతలు స్వీకరించిన పరుచూరి రవికుమార్**

చర్ల,మే 05 (విజన్ ఆంధ్ర):చర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పి ఏ సి ఎస్) చైర్మన్‌గా పరుచూరి రవికుమార్ మంగళవారం తిరిగి బాధ్యతలు స్వీకరించారు. గత కొంతకాలంగా కొనసాగుతున్న సందిగ్ధతకు తెరదించుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పాత పాలకవర్గమే తిరిగి విధుల్లోకి చేరింది, ,గతంలో పీఏసీఎస్ పాలక వర్గాల పదవీ కాలం ముగియడంతో, ప్రభుత్వం కో-ఆపరేటివ్ శాఖ అధికారులను పర్సన్ ఇన్ ఛార్జ్ (పి ఐ సి)లుగా నియమించింది, అయితే అధికారుల నియామకాన్ని సవాల్ చేస్తూ పలువురు పీఏసీఎస్ చైర్మన్లు ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు, ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం, అధికారుల నియామకాన్ని రద్దు చేస్తూ కీలక తీర్పునిచ్చింది,,న్యాయస్థాన తీర్పు నేపథ్యంలో, నూతన పాలక వర్గాలను నామినేట్ చేసే వరకు సంఘం రోజువారీ కార్యకలాపాలకు ఆటంకం కలగకుండా చూడాలని ప్రభుత్వం నిర్ణయించింది, ముఖ్యంగా ధాన్యం సేకరణ సమయం కావడంతో రైతుల ఇబ్బందులు, ఉద్యోగుల జీతాల చెల్లింపు వంటి విధులను పాత పాలక వర్గమే నిర్వహించాలని అధికారుల ద్వారా కోరింది,,ప్రభుత్వ కోరిక మేరకు



పరుచూరి రవికుమార్ మంగళవారం తిరిగి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమమే తమ ప్రాధాన్యతని, ధాన్యం సేకరణ ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా వ్యవహరిస్తామని తెలిపారు, తమపై నమ్మకంతో తిరిగి బాధ్యతలు అప్పగించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు,

ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ పాలకవర్గ సభ్యులు, సంఘం సిబ్బంది మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

## మండలంలో మరోసారి క్రికెట్ పండుగ

**చిన్న మిడిసిలేరు లో ప్రీమియర్ లీగ్ సి పి ఎల్ సీజన్-6 'కరపత్రిక ఆవిష్కరణ**



చర్ల,మే 5 (విజన్ ఆంధ్ర): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని చిన్న మిడిసిలేరు గ్రామంలో ప్రతి ఏటా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే క్రికెట్ సంబరం చిన్న మిడిసిలేరు ప్రీమియర్ లీగ్ (సి పి ఎల్) సీజన్-6 కు రంగం సిద్ధమైంది, మంగళవారం నాడు ఈ టోర్నమెంట్‌కు సంబంధించిన వాల్ పోస్టర్ (కరపత్రిక)ను ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న పొడియం నాగేశ్వరరావు ,మిడియం రామకృష్ణ లు డిజిటల్ మరియు కాగిత రూపంలో ఘనంగా ఆవిష్కరించారు, ,ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామంలో సుదీర్ఘ కాలంగా క్రికెట్ టోర్నమెంట్లు నిర్వహిస్తున్నప్పటికీ, ఆశించిన స్థాయిలో స్థానిక క్రీడాకారులు వెలుగులోకి రాకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఆరవ సీజన్ ద్వారా గ్రామ యువత అధిక సంఖ్యలో పాల్గొని, తమలోని క్రీడా నైపుణ్యాన్ని నిరూపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.,మరో ముఖ్య అతిథి రామకృష్ణ మాట్లాడుతు మే 8వ తేదీ నుండి సిపిఎల్ సీజన్-6 ప్రారంభం కానుందని క్రీడాకారులందరూ పాల్గొనాలని ,సమయపాలన పాటించాలని కోరారు. ఈ టోర్నమెంట్‌లో చర్ల, దుమ్ముగూడెం మరియు వెంకటాపురం మండలాల పరిధిలోని గ్రామ స్థాయి జట్లు పెద్ద ఎత్తున పాల్గొని, ఈ క్రీడా పండుగను విజయవంతం చేయాలని చిన్న మిడిసిలేరు యువత, క్రీడాభిమానులు కమిటీ సభ్యులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో కాంతారావు చైర్మన్, రాంబాబు వైస్ చైర్మన్, లక్ష్మణ్ ప్రధాన కార్యదర్శి, ఆది కార్యదర్శి, దుర్గారావు కోశాధికారి, ప్రేమ్ సహాయ కోశాధికారి,,కమిటీ సభ్యులు మనోజ్, కెప్టెన్ నాగరాజు, అన్వేష్, మహేష్, గోపి, సాగర్, రాజు, సోమరాజు, చింటూ, ధోని, రాజేష్, వీరు తదితరులు పాల్గొన్నారు.

## మేం ఓడిపోలేదు.. ఓట్ల చోరీకి పాల్పడి ౨౦లక్షల పేర్లు తొలగించి మోసం చేశారు అంటున్న టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ

### స్వతంత్ర ఎన్నికల వ్యవస్థ నీడలో ఇది వాస్తవమైతే సమగ్ర విచారణ జరిపించాలి

**ప్రజాస్వామ్యం పేర జరిగే ఈ అవమానం బాధాకరం**

ఇటీవల పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి, అస్సాం రాష్ట్రాలకు జరిగిన శాసనసభ ఎన్నికల ఫలితాలు 4, మే 2026 సోమవారం రోజున వెలువడిన సందర్భంగా అనేక ప్రశ్నలకు ఆస్కారం ఇవ్వడాన్ని క్షుణ్ణంగా పరిశీలించవలసిన అవసరం ఉంది .సాధారణంగా ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత ప్రజల అభీష్టం మేరకు పరిపాలనలో ప్రభుత్వంలో వచ్చిన మార్పు పట్ల ఆసక్తితో ప్రజలు ప్రజాస్వామ్యవాదులు సంబరాలు జరుపుకుంటే అర్థం ఉంటుంది. కానీ అనేక వాగ్దానాలు, తాయిలాలు గుప్పించి సినిమా నటుడు అయితే ప్రజాకర్షణ భ్రమలో లక్షలాది మందిని సమీకరించి తొక్కిసలాటలో వందలాది మందిని కోల్పోతూ జరుగుతున్న ఎన్నికల ప్రచారం తర్వాత అసలైన పార్టీ ప్రతినిధులు ఎవరు? గత ప్రభుత్వాల కంటే మిన్నగా పరిపాలన చేయగలరా? విద్యా వైద్యాన్ని ప్రభుత్వ రంగంలోనే అమలు చేసి నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టే శక్తి ఉందా? వాళ్ళ ఎన్నికల ప్రణాళికలో ఈ విషయాలను ఎప్పుడైనా ప్రస్తావించినారా? అని చర్చించుకోవడం అవసరం. అలాంటి ""మార్పులకు నాంది పలికిన పార్టీ అధికారంలోకి వస్తే సంతోషపడితే అర్థం ఉంటుంది. ఇది ప్రజల పరంగా రావలసినటువంటి మార్పు, ఆలోచన చర్య కానీ ప్రజల నుండి ఎలాంటి స్పందన లేకపోగా ఎన్నుకోబడినటువంటి రాజకీయ పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు తహతహలాడుతూ, ఇతర పార్టీల పైన విమర్శలు గుమ్మరిస్తూ, తమ ఆధిపత్యాన్ని చలాయించే క్రమంలో ప్రజలు తమకు మద్దతు పలికినట్టు తమ పట్ల పూర్తి విశ్వాసాన్ని ప్రదర్శించినట్లు నమ్మలికే ప్రయత్నం చేస్తూ సంబరాలు జరుపుకోవడం నిజంగా తమను తాము పొగడుకోవడమే అవుతుంది.? "" ఎన్నుకోబడిన పార్టీ యొక్క క్రమశిక్షణ, ప్రణాళిక, మానవీయ విలువలు, సేవా దృక్పథం గుర్తించిన ప్రజలు జరుపుకునే పండుగకు బదులు ప్రజల ఆలోచనలు కప్పిపుచ్చే క్రమములో పోలీసుల పహారా మధ్యన రాజకీయ పార్టీలు పండుగ జరుపుకోవడం అదుపు తప్పితే ఈ పండుగల సందర్భంగా మృత్యు సంఘటనలు జరిగిన కూడా ఆశ్చర్యపోనక్కరలేదు. వాళ్లకు కావాల్సింది స్వప్రయోజనం, స్వార్థం, గెలుపు, ఆకర్షణ, రాజ్యాధికారం మాత్రమే. కానీ ప్రజల యొక్క ప్రయోజనం ఏ నాడు ఏ పార్టీ ఏ ప్రభుత్వం కూడా ఆశించదు. "" ప్రజలు విజ్ఞత కలిగి చైతన్యవంతులై ఆరోగ్యంగా ఉంటే దేశాభివృద్ధి సాధ్యమని ఆ వైపుగా కృషి చేయడం ద్వారా ప్రజల మన్ననలు చూర గొనా- లనే కనీస అవగాహన లేని పాలకులు 80 సంవత్సరాలుగా ఈ దేశాన్ని పరిపాలిస్తున్నప్పటికీ ఏ రాజకీయ పార్టీ కూడా తమ ఎజెండాలో విద్యా వైద్యం ప్రస్తావించకపోవడం. అదే సందర్భంలో ప్రజలు కూడా వాగ్దానాలు, తాయిలాలు అంగీకరించే బదులు తమ ఆరోగ్యం తమ పిల్లల విద్య కోసం డిమాండ్ చేయగలిగితే ఈ దేశంలోని మెజారిటీ ప్రజానీకం సకల సమస్యలకు పరిష్కారం దొరికేది. "" ఐదు రాష్ట్రాలకు జరిగిన ఎన్నికల సందర్భంగా ఏ రాజకీయ పార్టీ అయినా ఈ అంశాలను ప్రస్తావించినట్లు గమనించినారా? లేదు కదా! అంటే అక్కడే ప్రజల పట్ల పాలకుల యొక్క కుట్ర వ్యక్తం అవుతున్నది. ఇదే అంశాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రస్తావించి ""భారత రాజ్యాంగం ప్రకారం విద్యా వైద్యాన్ని ప్రజలకు ఉచితంగా నాణ్యమైన పద్ధతిలో అందించాలని నిర్దేశిస్తూనే ఆ పని ఏ ప్రభుత్వం కూడా తలపెట్టదు. ఎందుకంటే వాళ్ళ ఉనికికే ప్రమాదం అయ్యే ఈ రెండు బలపడితే వాళ్ళ అస్తిత్వమే లేకుండా పోతుందనేది దాని సారాంశం.

**-వడ్డేపల్లి మల్లేశం 9014206412**

## అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ చంద్రకళ బిక్షపతి



ములుగు మే 05 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): మున్సిపాలిటీ పరిధిలోని ములుగు బ్యాంకు కాలనీ అంగన్వాడి కేంద్రంలో మున్సిపల్ చైర్మన్ చింతనిప్పుల చంద్రకళ ఆకస్మిక తనిఖీ చేసి అంగన్వాడీ లబ్ధిదారులకు పౌష్టిక ఆహార పంపిణీ సక్రమంగా జరుగుతుందా అని స్థానిక అంగన్వాడీ టీచర్ని అడిగి తెలుసుకొని ఆమె మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలోని చిన్నారులకు అందిస్తున్న పౌష్టిక ఆహారం గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు అందుతున్న సేవలు, అంగన్వాడి టీచర్లు నిర్వహిస్తున్న విధులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నల్లెల్ల స్వాతి, గుంటోజు పావని, కుత్బుద్దిన్, బైకనీ సునీత, ఓం ప్రకాష్, బ్యాంక్ కాలనీ అంగన్వాడి టీచర్, గర్భిణీ స్త్రీలు బాలింతలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్లు, కండక్టర్ల సేవలకు గౌరవం ప్రగతి చక్ర అవార్డుల సత్కారం



కొత్తగూడెం బ్యూరో మే 06(విజన్ ఆంధ్ర): ఖమ్మం రీజియన్ పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న డ్రైవర్లు, కండక్టర్లు మరియు అద్దె బస్సు డ్రైవర్లకు ప్రగతి చక్ర అవార్డులను ఘనంగా ప్రదానం చేశారు. మొత్తం 56 మంది సిబ్బంది తమ విధుల్లో చూపిన నిబద్ధత, క్రమశిక్షణ, సేవా భావం మరియు ప్రయాణికుల భద్రత పట్ల చూపిన శ్రద్ధకు గుర్తింపుగా ఈ అవార్డులను అందుకున్నారు. ఈ అవార్డుల ప్రదాన కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది. రీజినల్ మేనేజర్ సరీరం, డిప్యూటీ రీజినల్ మేనేజర్ మల్లయ్య ముఖ్య అతిథులుగా పాల్గొని విజేతలకు అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రవాణా రంగంలో సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని, ప్రయాణికుల భద్రత, సమయపాలన, మర్యాదపూర్వక సేవలు సంస్థకు మంచి పేరు తీసుకువస్తాయని అన్నారు. మధిర డిపో మేనేజర్ రామయ్య, సత్తుపల్లి డిపో మేనేజర్ లక్ష్మీనారాయణ, ఖమ్మం డిపో మేనేజర్ శివ ప్రసాద్ కూడా కార్యక్రమంలో పాల్గొని అవార్డు గ్రహీతలను అభినందించారు. వారు మాట్లాడుతూ, సిబ్బంది తమ పనిని కేవలం విధిగా కాకుండా బాధ్యతగా భావించి పనిచేయడం వల్లే ఈ గుర్తింపు సాధ్యమైందని తెలిపారు. ఇక ఎ ఒ లు, పి ఒ లు, ఎం ఎఫ్ లు మరియు అసిస్టెంట్ మేనేజర్లు కూడా పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అవార్డు గ్రహీతలు ఈ గుర్తింపుతో మరింత ఉత్తేజంతో పనిచేస్తామని, సంస్థ అభివృద్ధికి తమ వంతు కృషిని కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం సిబ్బందిలో మరింత ఉత్సాహాన్ని నింపడంతో పాటు, ఇతరులకు కూడా ఆదర్శంగా నిలిచేలా ప్రేరణనిచ్చింది. సంస్థ అభివృద్ధిలో ప్రతి ఉద్యోగి పాత్ర కీలకమని, ఇలాంటి అవార్డులు వారి సేవలను మరింత ప్రోత్సహిస్తాయని అధికారులు స్పష్టం చేశారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..

**పాల్గొన్న పూర్వ విద్యార్థి. నేటి సింగరేణి కాలరీస్ డైరెక్టర్ తిరుమల రావు**

**గొడ్ల కొట్టంలో చదువు కొని సింగరేణి కాలరీస్ డైరెక్టర్ గా ఉన్నత స్థితికి**



ఇల్లెందు మే 5 (విజన్ ఆంధ్ర) మేం చదివిన ఆ రోజుల్లో ఈ స్కూల్ కు భవనం లేదు... నేటి విశాల భవనాలు. క్రీడా మైదానం లేవు. నేను గొడ్ల కొట్టం లో చదువు కున్నాను. టీచర్ల నియంత్రణలో క్రమ శిక్షణ గా చదువు కొని నేడు దేశానికి వెలుగులు అందిస్తున్న సింగరేణి కాలరీస్ లో డైరెక్టర్ గా ఉన్నత స్థితికి వచ్చానని సింగరేణి కాలరీస్ డైరెక్టర్ (ఈ అండ్ ఎం) ఎం తిరుమలరావు అన్నారు.ఇల్లందు మండలం చెన్నంగుల గడ్డ గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మంగళ వారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా పాఠశాల పూర్వ విద్యార్థి యైన ప్రస్తుత సింగరేణి కాలరీస్ డైరెక్టర్ (ఈ అండ్ ఎం) ఎం తిరుమలరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లా డుతూ తన బాల్యంలో అక్షరాభ్యాసం చేసిన పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. ఒకటవ రెండవ తరగ తులు తాము ఎడ్ల కొట్టం లో నే చదువు కున్నామని. అటువంటి పాఠశాల నేడు అంచెలంచెలుగా ఎదిగి ఉన్నత విద్యా ప్రమాణాలు కలిగి ఎందరినో ఉన్నత స్థితికి చేర్చిందని భావోద్వేగానికి గురయ్యారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో పుట్టి పెరిగిన తాను నేడు దేశానికి వెలుగులు విరజిమ్మే సింగరేణి కాలరీస్ లో డైరెక్టర్ స్థాయికి చేరుకున్నానని. బాల్య స్మృతులు గుర్తు చేసుకున్నారు. నేడు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించు కోవడం ద్వారా ఆదివాసీ గిరిజన విద్యార్థులకు నేటి ఉపాధ్యాయులు మంచి నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. హెచ్ ఎం నామా నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పూర్వ ప్రధానోపాధ్యాయులు పోతబోయిన ముత్తా య్య. జి భీముడు నాయక్. జి అంజయ్య. పురుషో త్తం పూర్వ విద్యార్థుల ఆహ్వాన సంఘం నాయకులు బోడ బాల. బోడ రమేష్. భూక్యా హరి. బాణోత్ రవీందర్ హరిలాల్. దేవేందర్ అజ్మీరా రాజేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ తిరుమల రావు ను ఆయనకు చదువు చెప్పిన అలనాటి విశ్రాంత ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థు లు ఘనంగా సన్మానించారు.

## మృతి చెందిన గీత కార్మికుడి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలి



ములుగు మే 05 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల పిడిసిల్ల గ్రామానికి చెందిన నేరెళ్ల మొగిలి గౌడ్ తన విధి నిర్వహణలో భాగంగా ఈ నెల సోమవారం 4తాళ్లు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాద వాశాత్తు జారి కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటనతో మొగిలిగౌడ్ కుటుంబం అనాథపాలైందని తక్షణమే ఆ కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా అందించి మొగిలి గౌడ్ కుటుంబాన్ని ఆదుకోవాలని గుండె బోయిన రవిగౌడ్, శ్రీనివాస్ లు ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## వారి ధాన్యం ను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి

కామారెడ్డి బ్యూరో మే 5 (విజన్ ఆంధ్ర): కామారెడ్డి జిల్లా భిక్కనూరు వద్ద కొనుగోలుకేంద్రాలను జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని, సకాలంలో ఆన్లైన్ డేటా ఎంట్రీ జరిగేలా చూడాలని,హమాలీలు. టర్పాలిన్ సమస్యలు లేకుండా చూసుకోవాలని,రైతులకు అందుబాటులో తాగునీరు సమకూర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఏ అపర్ణ, ఏ ఈ ఓ లు వినోద్, లిఖిత్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## ములుగు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

### ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి




ములుగు మే 05 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ములుగు పట్టణ కేంద్రంలో పత్తిపల్లి రోడ్డు జనరిక్ మెడికల్ షాప్ ముందు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, "ఎండలు మండిపోతున్న ఈ సమయంలో ప్రయాణికులు, పేదలు, కూలీల దాహం తీర్చేందుకు లయన్స్ క్లబ్ ముందుకు రావడం అభినందనీయం. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో అవసరం" అని అన్నారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రతిరోజు ఉదయం 9 నుండి సాయంత్రం 6 గంటల వరకు చల్లని మంచినీరు ఉచితంగా అందిస్తాం. వేసవి కాలం మొత్తం ఈ చలివేంద్రం నడుస్తుంది. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి లయన్ చుంచు రమేష్ కోశాధికారి ఆడెపు రాజు సభ్యులు, లయన్ సానికొమ్ము రవీందర్ రెడ్డి, లయన్ మేరుగురమేస్, లయన్ యేలగందుల మోహన్, మున్సిపల్ కౌన్సిలర్లు, వ్యాపారులు , స్థానికులు పాల్గొన్నారు.

# 30 ఏళ్లుగా తెలుగుదేశం పార్టీ విజయమే లక్ష్యంగా

## నిస్వార్థంగా పార్టీకి సేవలందించిన నాయకుడు డా,,కొంకుల రాంబాబు







బద్వేలు, మే 05 (విజన్ ఆంధ్ర) బద్వేలు నియోజకవర్గంలో రాజకీయాలలోకి వచ్చే నాయకులను ఒకసారి పరిశీలిస్తే కొంతమంది వారి యొక్క అక్రమ ఆస్తులు కాపాడుకోవడానికో లేక సంపాదించు కోవడాన్నీ మనం చూస్తూనే ఉన్నాం. వారి యొక్క ఆశలకు హద్దులు ఉండవు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి జంపింగ్ చేసేవారు కూడా లేకపోలేదు. ఈ దిశలో ఆయా పార్టీలు గెలిచిన ఓడిన పార్టీలను నమ్ముకున్న వారు చాలా అరుదు. మూడు దశాబ్దాల కాలంగా స్వలాభం కోసం చూడకుండా పదవి ఉన్నా లేకున్నా పార్టీ కష్ట కాలంలో సైతం పార్టీ విజయం కోసమే పాటుపడి నమ్ముకున్న కార్యకర్తలను చెదిరిపోకుండా నేటికీ పార్టీ అజెండా ఏ ఊపిరిగా టిడిపి జెండా మోస్తూ సేవల అందిస్తున్న నాయకులు కడప జిల్లా బద్వేలుకు చెందిన టిడిపి సీనియర్ నాయకులు డాక్టర్ కొంకుల రాంబాబు. అని అందరికీ తెలుసు 1976 సం,,ఆగస్టు 13 వ తేదీన ఒక నిరుపేద కుటుంబంలో జన్మించారు విద్యార్థి దశ నుండే వారి సమస్యలను పరిష్కరిస్తూ నాయకత్వ లక్షణాలు పెంపొందించుకున్నారు. రాంబాబుకి స్వర్గీయ నందమూరి తారక రామారావు అంటే ఆరాధ్య దైవం. సినీ చిత్ర రంగంలో హీరో బాలకృష్ణ వీరాభిమాని. విద్యార్థి దశలోనే బద్వేలు పట్టణంలో బాలకృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసి ఆ సంఘం ద్వారా పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారు. రాజకీయ రంగ ప్రవేశం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో టిడిపిలో చేరి అప్పటి మంత్రి స్వర్గీయ బిజివేముల వీరారెడ్డి అనంతరం మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, రితీష్ రెడ్డికి విధేయుడుగా ఉంటూ ఇక్కడ పార్టీ కోసం ఎనలేని కృషి చేశాడు. ఆయన తన బలిజ సామాజిక వర్గానికే కాక అన్ని కులాలు, వర్గాల వారితో సమన్వయం చేసుకొని మంచి నాయకుడుగా గుర్తింపు తెచ్చుకున్నారు. బద్వేలు పట్టణంలో అనేక వ్యాపారాలు స్థాపించి ఆర్థికంగా స్థిరపడ్డారు. టిడిపి పార్టీ సేవలో 1999లో బద్వేల్ మండల తెలుగు యువత అధ్యక్షుడిగా బద్వేల్ బాలుర పాఠశాల విద్యా కమిటీ సభ్యుడిగా జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడిగా బద్వేల్ టిడిపి మున్సిపాలిటీ అధ్యక్షులుగా పలు బాధ్యతలు చేపట్టారు. 2004లో శాసనసభ ఎన్నికలకు సంబంధించి మొట్టమొదటిసారిగా బద్వేలు మెయిన్ బజార్లో తెలుగుదేశం పార్టీ కార్యాలయం స్థాపించిన ఘనత రాంబాబు ది. ఆ ఎన్నికలకు మున్సిపాలిటీ బాధ్యతలు ఆయన చేపట్టారు. 2006 మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించి అన్ని వార్డుల గెలుపు పర్యవేక్షణ బాధ్యతలు చేపట్టారు. గుంటూరులో జరిగిన రైతు గర్జన యువ గర్జనకు తన వర్గం తో భారీ జన సమీకరణతో ఆయన పాల్గొన్నారు. 2009లో బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి లక్కినేని చెన్నయ్య గెలుపు కోసం నియోజకవర్గ స్థాయిలో ముమ్మరంగా పర్యటించారు. అదే సంవత్సరం ప్రత్యేక తెలంగాణ ప్రకటనకు నిరసనగా రాయలసీమ టిడిపి నాయకులతో కలిసి ఉమ్మడి ఆంధ్ర కోసం బస్సు యాత్రను విజయవంతం చేశారు. 2011 మున్సిపాలిటీ పరిధిలోని మేజర్ పంచాయతీ అయినా అనంతరాజుపురం ఉప ఎన్నికల బాధ్యతలు, 2012 ఎన్నికలకు సంబంధించి నెల్లూరు జిల్లా మేజర్ పంచాయతీ దామరమడుగు ఎన్నికల బాధ్యతలు నిర్వహించారు. 2014 శాసనసభ ఎన్నికలకు నారా లోకేష్ చేపట్టిన యువ ప్రభంజనం పర్యటనను స్థానిక నాయకులతో కలిసి విజయవంతం చేశారు. 2014 బద్వేల్ మండల పరిషత్ ఎన్నికలకు సంబంధించి ఎంపీపీ జడ్పిటిసి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేశారు 2014 మున్సిపల్ ఎన్నికల్లో మున్సిపాలిటీ సమన్వయ కమిటీ సభ్యునిగా బాధ్యతలు స్వీకరించి అన్ని వార్డులను గెలిపించుకొని మునిసిపాలిటీ నీ కైవసం చేసుకున్నారు. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు చేపట్టిన వస్తున్న మీకోసం, రైతు పోరు, ఇంటింటికి టిడిపి, రా కదలిరా వంటి కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొన్నారు. పార్టీ అధినేత చంద్రబాబు అరెస్ట్ కు నిరసనగా బద్వేలలో ధర్నాలు ర్యాలీలు వంటి పలు నిరసన కార్యక్రమాలు పట్టణంలో ప్రతిరోజు నిర్వహించారు. ఇలా రాజకీయ రంగంలో ఎదుగుతూ సామాజిక సేవా వ్యాపార రంగంలో ఒక్కొక్క మెట్టు అధిగమించాడు డాక్టర్ కొంకుల రాంబాబు. పట్టణములో మంచి పట్టు కలిగిన రాజకీయ ప్రత్యర్థి తన సామాజిక వర్గానికి చెందిన నాటి కాంగ్రెస్ నేటి వైఎస్సార్ సీపీకి చెందిన నాయకుడికి ప్రత్యామ్నాయంగా టిడిపి తరపున నిలిచి రాజకీయ రంగంలో తగిన గుర్తింపు పొందారు. ప్రజా క్షేత్రంలో అనేక కార్యక్రమాల ద్వారా ముందుంటారు రాంబాబు ఆయన చేసిన సేవలను గుర్తించి 2024 లో హైదరాబాద్ కు చెందిన మనం ఫౌండేషన్ సంస్థ గౌరవ డాక్టరేట్ ఇచ్చి సత్కరించింది. 2014లో జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రాంబాబును పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పరామర్శించారు. అనంతరం బద్వేల్ లో జరిగిన బహిరంగ సభలో రాంబాబుకి పార్టీ పరంగా సముచిత స్థానం కల్పిస్తానని బహిరంగంగా తెలియజేశారు. తమ నాయకుడు రాంబాబుకి నామినేటెడ్ పదవి ఇవ్వటం ద్వారా పార్టీ అధ్యక్షుడు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నట్లు ఉంటుందని అభిమానులు ఆశిస్తున్నారు. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ రాష్ట్ర మరియు జిల్లా నేతల దృష్టిలో రాజకీయ రంగంలో ఆయన తగిన గుర్తింపు తెచ్చుకున్నారు. ఇలా ప్రజలతో పార్టీ నేతలతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉండి తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్న రాంబాబును అధిష్టానం గుర్తించి మరెన్నో పదవులతో ప్రజా సేవలో భాగస్వామ్యులను చేస్తుందని ఆశిద్దాం.

# ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు

## అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు



ములుగు మే 05 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): రైతులకు ఆయిల్ ఫామ్ పంట తో అధిక లాభాలు చేకూరే అవకాశం ఉందని, ఉద్యానవన, ప్రత్యామ్నాయ పంటలపై కూడా రైతులు ఆసక్తి చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు అన్నారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఉద్యానవన శాఖ అధికారి డి. సంజీవరావు అధ్యక్షతన మంగళవారం ములుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన ఉద్యానవన పంటల సాగు, ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం పెరుగుదల, ప్రత్యామ్నాయ పంటల సాగు పై అవగాహన సదస్సు కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు ముఖ్య అతిథిగా హాజరై,రాష్ట్ర గేయాలపనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు మాట్లాడుతూ రైతులు సేద్యం చేసే పంటల డిమాండ్ సప్లై లపై ధర నిర్ణయం అవుతుందని, మార్కెట్లో డిమాండ్ కలిగిన పంటలను సాగు చేయడం ద్వారా మెరుగైన ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు. నిత్యవసర సరుకుగా ఉన్న వంట నూనె నిల్వలను ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నామని, ఆయిల్ పంటకు మంచి డిమాండ్ ఉందని రైతులు ఆయిల్ ఫామ్ పంటపై ఆసక్తి కనబరుస్తూ ఇతర రైతులకు కూడా దాని ప్రయోజనాలను తెలియజేయాలని సూచించారు. ఆయిల్ ఫామ్ సాగు లో అంతర్గత పంటలను కూడా సేద్యం చేసుకోవచ్చని దీని ద్వారా రైతులు రెండు పంటల ద్వారా ఆదాయం లభించే అవకాశం ఉంటుందని, ఒకసారి ఆయిల్ ఫామ్ సాగుబడి చేస్తే 30 సంవత్సరాల వరకు నిరంతర పంట దిగుబడితో ఆదాయం సమకూరుతుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ములుగు మున్సిపాలిటీ చైర్పర్సన్ చింత నిప్పుల చంద్రకళ మాట్లాడుతూ రైతులు ఆయిల్ ఫామ్ పంటపై పూర్తిస్థాయిలో అవగాహన పెంపొందించుకోవాలని రైతులకు సూచించారు. ఆయిల్ ఫామ్ పంటలపై ప్రభుత్వం సబ్సిడీ కూడా అందించి రైతులను ప్రోత్సహిస్తుందని తెలిపారు. ముందుగా ఉద్యానవన శాఖ అధికారి సంజీవరావు మాట్లాడుతూ ములుగు జిల్లా వ్యాప్తంగా 1,069 మంది రైతుకు 3,562.40 ఎకరాల విస్తీర్ణం లో ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్నారని, ఒక ఎకరాకు ప్రభుత్వం వివిధ అంశాలలో 50 వేల రూపాయల వరకు సబ్సిడీ అందిస్తుందని తెలిపారు. ఉద్యానవన పంటలకు కూడా సబ్సిడీ అందిస్తుందని రైతులు పంట మార్పిడికి అంతర్గత పంటలు ఉద్యానవన పంటలపై జిల్లా రైతులు ఆసక్తి కనబరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ డిప్యూటీ డైరెక్టర్ పద్మావతి, ఆత్మ కమిటీ చైర్మన్ చైర్మన్ రవీందర్ రెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షుడు బొల్లెపల్లి రాజేందర్, జిల్లా మత్స్యశాఖ అధికారి సాల్మన్ రాజు, డిసిఓ రామ్మోహన్, కె ఎన్ బయోసైన్స్ కంపెనీ యం డి సుధా రెడ్డి, స్థానిక కౌన్సిలర్లు, రైతులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు".

### జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ పాటేల్

### ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి,



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర) మే05: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక (99 రోజుల కార్యాచరణ) లో భాగంగా నాగర్ కర్నూల్ డివిజన్ పరిధిలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంపు మరియు ప్రత్యామ్నాయ పంటల సాగుపై ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు శ్రీ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి హాజ రై మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో రైతులకు పెద్ద మొత్తంలో రాయితీలను కల్పిస్తూ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తుంది. జనాభా ఆహార అవసరాల కన్నా ఎక్కువ పండిస్తున్న పంటలైన వరి మొక్కజొన్న పత్తి వంటి పంటల నుండి మార్కెట్లో డిమాండ్ ఉండి మంచిఆదాయంవచ్చేటువంటి ఉద్యాన పంటలైన కూరగాయలు పామాయిల్ తోటలు పెంపకం పండ్ల తోటల పెంపకం చేపట్టాలని సూచించారు. ఎప్పటికీ పంట నష్టం జరిగినటువంటి అదేవిధంగా ప్రతి నెల స్థిరమైన ఆదాయం ఇచ్చేటువంటిబాగాలాభదాయకమైనపామాయిల్ తోటలు పెంచాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పామాయిల్ తోటలు సాగు చేస్తులాభాలుఆర్జిస్తున్నటువంటి ఆదర్శ రైతుల వారి అనుభవాన్ని ఇతర రైతులకు వివరించడంజరిగింది. కెవికెపాలెం శాస్త్రవేత్త ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగు వివరాలను తెలియజేశారు. నాగర్ కర్నూల్ డివిజన్ ఉద్యాన అధికారికన్న జగన్ మాట్లాడుతూ ఉద్యాన శాఖ ద్వారా అమలవుతున్న వివిధ రకాల రాయితీ పథకాలను రైతులకు వివరించారు. ప్రతి రైతు పంట మార్పిడి దిశగా ఆలోచన చేసి మార్కెట్లోడిమాండ్ఉన్నటువంటి పంటలు వేయాలని సృష్టించారు. జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూవరి,మొక్కజొన్న వంటి పంటల నుండి ప్రత్యామ్నాయ పంటలుగా ఆయిల్ ఫామ్ సాగు చేయాలని చూపించారు . AD ,అగ్రికల్చర్ మాట్లాడుతూ పళ్ళతోటలు కూరగాయలతో పాటు ఆయిల్ పామ్ సాగు ద్వారా నికరంగా ఎకరానికి లక్ష రూపాయలు ఆదాయం పొందవచ్చు అని వివరించారు. నమ్మకమైన నీటి వస్తున్న ప్రతి రైతు ఆయిల్ పామ్ తోట గురించి ఆలోచించాలని విజ్ఞప్తిచేశారు. ఈకార్యక్రమంలో నాగర్ కర్నూల్ శమార్కెట్ చైర్మన్ రమణ రావు, మున్సిపల్ చైర్మన్ తీగల సురేంద్ర , జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత రావు , కెవికెపాలెం శాస్త్రవేత్త జి ఈశ్వర్ రెడ్డి , జిల్లా వెటర్నరీ ఆఫీసర్ జ్ఞాన శేఖర్ , జిల్లా ఫిషరీ ఆఫీసర్ నరసింహారావు , ఉద్యాన అధికారి కన్నా జగన్, మండల వ్యవసాయ అధికారులు రాజు, సందీప్, వ్యవసాయ ఉద్యాన విస్తరణ అధికారులు, ఆయిల్ పంప్ అభ్యుదయ రైతులు వెంకట్ రెడ్డి నరసింహారెడ్డి రాజేందర్ శ్రీనివాస్ రవీందర్ రెడ్డి, సామ కుర్మయ్య, డివిజన్ లోని వివిధ గ్రామాల నుంచివిచ్చేసినటువంటిప్రజాప్రతినిధులు మరియు రైతులు పాల్గొన్నారు.

# ప్రతి మూడు నెలలకు ఒకసారి జాబ్ మేళా నిర్వహిస్తాం..

**నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం..**
**హైదరాబాద్ తో పాటు స్థానిక కంపెనీల్లోను ప్రాధాన్యం కల్పిస్తాం..**
**అధికారుల సమన్వయంతో మెగా జాబ్ మేళా విజయవంతం..**
**జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**


కరీంనగర్ (విజన్ ఆంధ్ర బ్యూరో) మే 05..కరీంనగర్ జిల్లాలో ప్రతి మూడు నెలలకు ఒకసారి జాబ్ మేళా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తామన్నారు. జిల్లా కేంద్రంతో పాటు ఇతర ప్రాంతాల్లో మూడు నెలలకోసారి జాబ్ మేళాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ కలెక్టరేట్ కాంప్లెక్స్‌లో మంగళవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాను జిల్లా కలెక్టర్ పర్యవేక్షించారు. జాబ్ మేళా నిర్వహణ తీరుపై అధికారులను వివరాల లను తెలుసుకున్నారు. ఎంతమంది యువతీ యువకులు వచ్చారు.. ఏ కంపెనీ అవకాశం కల్పించారు అని ఆరా తీశారు.. వసతుల కల్పన పై వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు అందరూ సమన్వయంతో జాబ్ మేళాను విజయవంతంగా నిర్వహించారని ప్రశంసించారు. రాబోయే రోజుల్లోనూ ఇదే స్ఫూర్తితో మరిన్ని జాబ్ మేళాలను ఏర్పాటు చేద్దామని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లాలో ఉద్యోగులకు వివిధ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని వారి ఆర్థిక అభ్యున్నతికి తోడ్పడుతామని జిల్లా తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మెగా జాబ్ మేళాకు అనూహ్య స్పందన..
పెద్ద ఎత్తున తరలివచ్చిన నిరుద్యోగ యువత..
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా



కరీంనగర్ కలెక్టరేట్ కాంప్లెక్స్‌లో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాకు అనూహ్య స్పందన లభించింది. కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాలకు చెందిన నిరుద్యోగ యువతీ యువకులు భారీ సంఖ్యలో తరలివచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. జిల్లా కలెక్టర్ నేతృత్వంలో వివిధ శాఖల అధికారుల సమన్వయంతో జాబ్ మేళాను అత్యంత పకడ్బందీగా నిర్వహించారు. హాజరైన అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కూలర్లు, తాగునీటి వసతి కల్పించగా, టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేపట్టి అభ్యర్థులకు ఉపశమనం కల్పించారు. ఈ జాబ్ మేళాలో హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ కంపెనీలతో పాటు కరీంనగర్‌కు చెందిన స్థానిక కంపెనీలు కూడా పాల్గొన్నాయి. ఐటీ, నాన్–ఐటీ, హెల్త్‌కేర్, ఆర్గానిక్, డైరీ, అగ్రికల్చర్ తదితర రంగాలకు చెందిన సుమారు 90 కంపెనీలు నియామక ప్రక్రియను నిర్వహించాయి. కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాల నుంచి దాదాపు 3,000 మంది యువతీ యువకులు హాజరుకాగా, వారిలో 997 మంది వివిధ ఉద్యోగాలకు ప్రాథమికంగా ఎంపికయ్యారు. మరో 478 మందిని వివిధ కంపెనీలు తక్షణమే ఉద్యోగాలకు ఎంపిక చేయగా, త్వరలో వారికి నియామక పత్రాలు అందజేయనున్నారు. అభ్యర్థుల సౌకర్యార్థం మొత్తం 95 స్టాల్స్ ఏర్పాటు చేయడమే కాకుండా, సందేహాలు నివృత్తి చేసేందుకు ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేశారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో మెగా జాబ్ మేళా విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కే. మహేశ్వర్, జిల్లా ఉపాధి కల్పన అధికారి తిరుపతిరావు, డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్, పరిశ్రమల శాఖ జీఎం సాల్మన్ రాజు, పీడీ మెప్మా స్వరూపరాణి, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి తదితర అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# సిబ్బంది సమయ పాలన పాటించాలి : జిల్లా కలెక్టర్ హరిత



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి విజన్ ఆంధ్ర మే: 05 ప్రభుత్వ కార్యాలయాలలో పని చేసే అధికారులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని కలెక్టర్ హరిత అన్నారు. మంగళవారం సమీకృత కలెక్టరేట్ భవనంలోని జిల్లా భూ కొలతల అధికారి కార్యాలయం, జిల్లా సహకార శాఖ అధికారి కార్యాలయాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బంది హాజరు రిజిస్టరును పరిశీలించి సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు సిబ్బంది సమయ పాలన పాటించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. సమయ పాలన పాటించని సిబ్బంది పై తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సంబంధిత శాఖల అధికారులు, ఉద్యోగులు తడితరులు పాల్గొన్నారు.

# గోవద చేయవద్దు - ఖమ్మం సీపీ సునీల్ దత్

**అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ లో వద్ద 24 గంటల నిఘా**
**సోషల్ మీడియా లో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయవద్దు**
**వదంతులు వ్యాపిచేసే వారిపై కఠిన చర్యలు**




ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో మే,5 (విజన్ ఆంధ్ర): బక్రీద్ పండుగను మత సామరస్యంతో, పరస్పర గౌరవంతో జరుపుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. బక్రీద్ (ఈద్–ఉల్–అధా) పండుగను పురస్కరించుకొని శాంతియుతంగా జరుపుకునేందుకు ముస్లిం మత పెద్దలు, మసీదు కమిటీ సభ్యులు, ఖురేసి ప్రతినిధులతో పోలీస్ యంత్రాంగం సమన్వయ సమావేశం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... గోవధ చేయవద్దని, కేవలం అనుమతించబడిన జంతువులను మాత్రమే, నిబంధనలకు లోబడి బలి ఇవ్వాలని సూచించారు. అక్రమ పశువుల రవాణాను అరికట్టడానికి అంతర్–రాష్ట్ర చెక్‌పోస్టుల వద్ద 24 గంటల నిఘా ఏర్పాటు చేశామని అన్నారు. పశువులను తరలించేటప్పుడు సరైన ధృవీకరణ పత్రాలు కలిగి ఉండటం తప్పనిసరి అని అన్నారు. ప్రార్థనా స్థలాలు, మసీదుల వద్ద ప్రత్యేక పోలీస్ బందోబస్తు, నిరంతర నిఘా ఉంచనున్నట్లు తెలిపారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వార్తలు, వదంతులు ప్రజలు నమ్మవద్దని, అలాంటి సమాచారాన్ని వ్యాప్తి చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. బలి ఇచ్చిన తర్వాత జంతు వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా, మున్సిపల్ అధికారుల సహకారంతో తొలగించే చర్యలు తీసుకోవాలని మత పెద్దలను కోరారు. ఎక్కడైనా సమస్య ఉన్నట్లయితే సంబంధిత పోలీసులకు, కమాండ్ కంట్రోల్ సెల్ నెంబర్ 8712659111 కు సమాచారం అందిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చారు. జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా భద్రత ఏర్పాట్లు కట్టుదిట్టంగా నిర్వహిస్తున్నామన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే పోలీస్ అధికారులు దృష్టికి తీసుకురావాలని కోరారు. సమావేశంలో ఏసీపీ రమణమూర్తి, మహేష్, సిఐ కరుణాకర్, మోహన్ బాబు, బాలకృష్ణ, ఎస్సై మౌలానా పాల్గొన్నారు.

# ఇల్లందులో రెచ్చిపోతున్న రియల్ మాఫియా...

### వ్యవసాయ భూములే టార్గెట్

### నిమ్మకు నీరే తినట్లుగా ప్రభుత్వ యంత్రాంగం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో(విజన్ ఆంధ్ర) :- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండల పట్టణ పరిధిలో రియల్ ఎస్టేట్ వ్యాపారం విచ్చలవిడిగా కొనసాగుతుంది . ముఖ్యంగా ఈ రియల్ దందా వ్యవసాయ భూములే టార్గెట్ గా జోరుగా క్రయ విక్రయాలు కొనసాగిస్తున్నారని పట్టణంలో. ముఖ్యంగా ఇల్లందు పట్టణం రెండో వార్డ్ నందు గల 537 / 2 / 4 సర్వే నంబర్ నందు గల వ్యవసాయ భూమిని రియల్ ఎస్టేట్ గా మార్చి ప్లాట్ల వారీగా విక్రయించడం జరుగుతుంది. ఏ విధమైన ప్రభుత్వ అనుమతులు లేకుండా భూమి నందు ప్లాట్లు చేసి విక్రయించడం వలన గృహ నిర్మాణాలు సైతం కొనసాగుతున్నాయి. అంతేకాకుండా మండల పరిధిలో సుభాష్ నగర్ నుండి బొజ్జాయిగూడెం వరకు వ్యవసాయ భూములను ప్లాట్లు చేసి విక్రయించడం వలన బహుళ అంతస్తుల నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి . ప్రభుత్వపరమైన అనుమతులు లేని వ్యవసాయ భూముల్లోనిర్మాణాలు కొనసాగుతున్నప్పటికీ , నియంత్రించవలసిన ప్రభుత్వ యంత్రాంగం కళ్ళప్పగించి చోద్యం చూస్తున్నట్లు చూస్తా నిమ్మకు నీరేతినట్లుగా వ్యవహరిస్తుంది వినికిడి. గత దశాబ్ద కాలం వరకు కూడా సుభాష్ నగర్ ప్రాంతం అడవిని తలపించే లాగా ఉండేది . ప్రధాన రహదారి నుండి ఇరుపక్కల రెండు మూడు కిలోమీటర్ల లోతు వరకు గృహ నిర్మాణాలు చేయడం జరుగుతుంది. దీనిలో కొంత ప్రభుత్వ భూములు కూడా అన్యకాంతం అవుతున్నట్లు విమర్శలు వినవస్తున్నాయి . బహుళ అంతస్తుల నిర్మాణాలు జరగడం వలన పెద్ద పెద్ద కంపెనీల షో రూమ్ ల వ్యాపార కూడలిగా మారింది. సుభాష్ నగర్ నుండి ఈ ప్రాంతం మొత్తం 1/70 యాక్ట్ పరిధిలో ఉండటం గమనార్హం...

## 24 గంటల్లో మొక్కజొన్న రైతుల సమస్యలు తీర్చకపోతే జిల్లావ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తాం

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండీ ఫయాజ్ డిమాండ్



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): మే 05 జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డులో మంగళవారం రోజు సిపిఐ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం సందర్శించి మార్కెట్లో ఉన్నటువంటి రైతుల యొక్క సమస్యలపై అడిగి తెలుసుకోవడం జరిగింది దాదాపుగా నెల రోజుల నుండి రైతులు మొక్కజొన్న ధాన్యాన్ని మార్కెట్ కు తీసుకువచ్చి అమ్ముకోవడానికి చాలా అవస్థలు పడుతున్నారని గన్ని బ్యాగులు అందుబాటులో లేవని దళారుల దగ్గర రైతులే ఒక బ్యాగుకు 25 నుంచి 30 రూపాయలు పెట్టి కొంటున్నారని తూకం వేసిన బ్యాగులు దాదాపు లక్షకు పైగా మార్కెట్లో పేర్కొని పోయాయని లారీలు లేక సంచులను కుప్పలుగా వేసి కవర్ల ద్వారా కప్పుకొని నెల రోజులుగా వాటిని ఎండకు వానకు , రాత్రనక పగలనక కాపాడుతూ రైతులు చాలా రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని ఈ సమస్యపై మార్క్ ఫెడ్ డీఎం తో మాట్లాడడం జరిగింది. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించకపోతే రైతులను సమీకరించి సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు మర్యాద వెంకటయ్య, బండి లక్ష్మీపతి, మారడు శివ శంకర్, వంకేశ్వరం శ్రీనివాసులు, యూసుఫ్, రమణ, కొత్త రామస్వామి, శేఖర్, సతీష్, వివిధ గ్రామాల రైతులు పాల్గొనడం జరిగింది.

## హైదరాబాద్ నుండి మే 12 వ తేదీ నుండి జూన్ 12వ తేదీలలో 4 ప్రత్యేక ప్యాకేజీల తో "భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు" ప్రారంభం

### ఐ.ఆర్.సి.టి.సి.అసిస్టెంట్ మేనేజర్ పి.వి.వెంకటేష్

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మే 05, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో స్థానిక రైల్వే స్టేషన్ లో అసిస్టెంట్ మేనేజర్ పి.వి.వెంకటేష్ ప్రెస్ మీట్ నిర్వహించారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీర్థ యాత్రలకు వెళ్ళే వారికోసం రైల్వే శాఖ ప్రత్యేక "భారత్ గౌరవ్ టూరిస్ట్ రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం మే 12 వ తేదీ నుండి జూన్ 12వ తేదీ లలో 4 ప్రత్యేక ప్యాకేజీలను "భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు" ద్వారా హైదరాబాద్ నుండి ప్రారంభిస్తున్నట్లు ఇండియన్ రైల్వే కేటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ లిమిటెడ్ టూరిజం అసిస్టెంట్ మేనేజర్ పి.వి. వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. యాత్రకి సంబందించిన వివరాలు వెల్లడించారు.

ప్యాకేజీ వివరాలు: 1. హరిద్వార్–మాతా వైష్ణోదేవి– రిషికేష్– యాత్ర: ( ఎన్.సి.జెడ్.బి.జి. 57): మధుర– బృందావనం–మాతా వైష్ణోదేవి–హరిద్వార్– రిషికేశ్. ఈ యాత్ర మే 12వ తేదీన ప్రరంభమై మే 21వ తేదీ వరకు ఉంటుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 16,500/– 3 ఏసీ ధర 25,700/– 2 ఏసీ ధర 33,400/– ఉ ంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్ ప్రారంభమై భువనగిరి, జనగాం, కాజీపేట, పెద్దపల్లి, మంచిర్యాల్, బెల్లంపల్లి, సిర్పూర్ కాగజ్ నగర్, బల్హర్ష, వార్దా & నాగ్పూర్ మీదుగా వెళ్తుంది. 2. అరుణాచలం చిదంబరంతో దివ్య దక్షిణ యాత్ర ( ఎస్.సి. జడ్.బి.జి. 58): తిరువణ్ణామలై శిఅరుణాచలంరి – రామేశ్వరం మధురై కన్యాకుమారి త్రిచి తంజావూరు చిదంబరం. ఈ యాత్ర మే 24 వ తేదీన ప్రారంభమై మే 31 వ తేదీ వరకు ఉంటుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 14,500/–, 3 ఏసీ ధర 21,700/–, 2 ఏసీ ధర 27,900/– ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్ ప్రారంభమై జనగాం, కాజీపేట, వరంగల్, మహబూబాబాద్,




ఖమ్మం, మధిర, విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట మీదుగా వెళ్తుంది. 3. బైద్యనాథ్ ధామ్ తో అయోధ్య కాశీ పుణ్య క్షేత్ర యాత్ర యమునా నది పుష్కరాలు ప్రత్యేకం : ( ఎస్.సి. జెడ్బిజి 59): పూరి కోణార్క్ బైద్యనాథ్ ధామ్ వారణాసి అయోధ్య – ప్రయాగరాజ్. ఈ యాత్ర జూన్ 03 వ తేదీన ప్రారంభమై జూన్ 12 వ తేదీ వరకు ఉంటుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 16,700/ –, 3 ఏసీ ధర 26,100/–, 2 ఏసీ ధర 34,100/– ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్ ప్రారంభమై కాజీపేట, వరంగల్, ఖమ్మం, విజయవాడ, గుడివాడ, భీమవరం టౌన్, తణుకు, నిడదవోలు, రాజమండ్రి, సామర్లకోట, తుని, దువ్వాడ, పెందుర్తి, విజయనగరం మీదుగా వెళ్తుంది. 4. సప్త(07)జ్యోతిర్లింగ దర్శన యాత్ర (SCZBG61): ఉజ్జయిన్, ద్వారక, సోమనాథ్, పూణే, నాసిక్, ఛత్రపతి సంభాజినగర్. ఈ యాత్ర జూన్ 16 వ తేదీన ప్రారంభమై జూన్ 26 వ తేదీ వరకు ఉంటుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 17,600/–, 3 ఏసీ ధర 26,700/ –, 2 ఏసీ ధర 34,600/ ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్ ప్రారంభమై కామారెడ్డి, నిజామాబాద్ జం, ధర్మాబాద్, ముద్దేడ్ జం, హజూర్ సాహిబ్ నాందేడ్, పూర్ణ జం మీదుగా వెళ్తుంది....వేసవికాలం ప్రత్యేక హైదరాబాద్ నుంచి దేశీయ విమాన ప్యాకేజీలు: 1. కాశ్మీర్: 5రాత్రులు/6రోజులు (మే 14,21 & జూన్ 11) టికెట్టు ధర: =ం. 42,590/–

2 తమిళనాడు : 6రాత్రులు/7రోజులు (జూన్:07) టికెట్టు ధర: Rs. 37,200/–

3. లడఖ్: 6రాత్రులు/7రోజులు (టూర్ డేట్: జూన్:19) టికెట్టు ధర: Rs. 61,880 /–

4. మధ్య ప్రదేశ్: 4రాత్రులు/5రోజులు (టూర్ డేట్: ఆగష్టు: 26) టికెట్టు ధర: Rs. 30,350 /–

గమనిక : భారత్ గౌరవ్ మరియు దేశీయ విమాన ప్యాకేజీపై ఎల్.టి.సి. వర్తిస్తుంది

హైదరాబాద్ నుంచి అంతర్జాతీయ విమాన ప్యాకేజీలు: నేపాల్, థాయిలాండ్, శ్రీలంక, యూరోప్, మలేషియా సింగపూర్

సౌకర్యాలు: రైలు, బస్సు, హెదీటల్, అన్ని భోజనాలు (ఉదయం అల్పాహారం, భోజనం మరియు రాత్ర భోజనం), వాటర్ బాటిల్ మరియు టూర్ ఎస్కాట్ సేవలతో సందర్శనా స్థలాలు, ప్రయాణ బీమా. కోచ్ కి ఒక సెక్యూరిటీ గార్డ్ అలాగే రైలు లో సీసీ కెమెరాలతో కూడిన భద్రత ఉంటుందని తెలియజేశారు. టికెట్ బుక్ చేసుకోవాలి అనుకునే వారు వివరాలకు 9701360701, 9281030749, 928149584 లకు సంప్రదించాలని. మరిన్ని వివరాలకు www.irctctourism.com వెబ్సైట్ ని సంప్రదించాలని ఐఆర్సిటిసి – టూరిజం ఆదిలాబాద్ అసిస్టెంట్ మేనేజర్ పి.వి. వెంకటేష్ తెలిపారు.

## ఆదాయ వనరుల పెంపుపై స్థానిక సంస్థలు దృష్టి సారించాలి

### రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య

### ఉత్తర తెలంగాణా జిల్లాల స్థానిక సంస్థల ప్రాంతీయ సదస్సు

నిజామాబాద్, మే 05 :(విజన్ ఆంధ్ర )స్థానికంగా అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకుంటూ, ఆదాయ వనరులను పెంపొందించుకునే దిశగా స్థానిక సంస్థలు చిత్తశుద్ధితో కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సూచించారు. అనవసర వ్యయాన్ని తగ్గించుకుని, ఆదాయ వనరుల ద్వారా రాబడిని పెంచుకున్నప్పుడే స్థానిక సంస్థల ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ, వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం ఉత్తర తెలంగాణా స్థానిక సంస్థల ప్రాంతీయ సదస్సు నిర్వహించారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, అధికారులతో రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్య కార్యదర్శి కాత్యాయని, సభ్యుడు ఎస్.సుధీర్ రెడ్డిలతో కలిసి చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సమీక్ష నిర్వహించారు. కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఉత్తర తెలంగాణా జిల్లాల నుండి విచ్చేసిన అదనపు కలెక్టర్లు తమతమ జిల్లాలలో స్థానిక సంస్థల పనితీరు గురించి చైర్మన్ కు వివరించారు. నగర పాలక సంస్థలు, మున్సిపల్ పట్టణాలు, గ్రామ పంచాయతీలలో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, తడి, పొడి చెత్త సేకరణ, పచ్చదనం పెంపు, పన్ను



వసూళ్ళు, స్వయం ఉపాధి పథకాల అమలు, ప్రజల జీవన ప్రమాణాల పెంపు కోసం కొనసాగుతున్న కార్యక్రమాలు, గ్రాంట్స్ రూపంలో సమకూరుతున్న ఆదాయం, ఇతర మార్గాల ద్వారా స్థానిక సంస్థలకు అందుతున్న రాబడి తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ, గ్రామ స్వరాజ్యమే దేశ స్వరాజ్యమని గుర్తు చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని గ్రామీణ ప్రాంతాల ప్రజలను కూడా ప్రజాస్వామ్య పరిపాలనలో భాగస్వాములు చేస్తూ, వారి సామాజిక, ఆర్థిక స్థితిగతుల మెరుగుదలకు స్థానిక సంస్థలు చిత్తశుద్ధితో కృషి చేయాలని హితవు పలికారు. ఆదాయ వనరులు అభివృద్ధి చేసుకుని, పల్లె, పట్టణ ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల కోసం శాస్త్రీయ దృక్పథంతో పని చేయాలని మార్గనిర్దేశం చేశారు. చైతన్యవంతమైన సమాజ నిర్మాణం జరిగి, అన్ని వర్గాల వారు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలన్నదే ఆర్థిక సంఘం ధ్యేయమని చైర్మన్ స్పష్టం చేశారు. ఆర్థిక అసమానతలు, సామాజిక వ్యత్యాసాలు సమసిపోయి, మానవ సంపద, వారి శక్తియుక్తులు సమాజానికి ఉపయోగపడేలా కృషి జరగాలన్నారు. ఈ దిశగా ప్రజలకు, ప్రభుత్వానికి కమిషన్ వారధిగా నిలుస్తూ సామాజిక అభ్యున్నతి కోసం చేపట్టాల్సిన చర్యలపై ప్రభుత్వానికి నివేదిక రూపంలో ఫైనాన్స్ కమిషన్ సూచనలు చేస్తుందని తెలిపారు. అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డులలో ప్రతి నివాస గృహానికి రక్షిత మంచినీరు సరఫరా జరిగేలా, పారిశుధ్య నిర్వహణ పక్కాగా కొనసాగేలా స్థానిక సంస్థలు నిశిత పర్యవేక్షణ చేయాలన్నారు. ఇటీవలే కొత్తగా ఎన్నికైన గ్రామ పంచాయతీల సర్పంచ్ లు, మేయర్లు, చైర్ పర్సన్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు ప్రజలకు మౌలిక సదుపాయాలను మెరుగుపర్చడం, స్థానిక సంస్థల బలోపేతంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. నిధుల కోసం పూర్తిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పైనే ఆధారపడకుండా స్థానికంగా ఆదాయం సమకూర్చే అన్ని వనరులను సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. పన్ను వసూళ్లు, ప్రకటనలపై వచ్చే రాబడి, వృత్తి పన్ను, వ్యాపార వాణిజ్య సముదాయాలు, ఇతర నిర్మాణాలకు సంబంధించి నిర్ణీత రుసుము వసూలు చేస్తూ స్థానిక సంస్థలు ఆర్థిక పరిపుష్టి సాధించేలా కృషి చేయాలని అన్నారు. స్థానిక సంస్థలలో ఆదాయం వనరులు పెంపొందించుకునేందుకు గల అవకాశాలపై ప్రజాప్రతినిధులు, అధికారుల నుండి సలహాలు స్వీకరించారు. వీటిని క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదిస్తామని చైర్మన్ సిరిసిల్ల రాజయ్య వెల్లడించారు. సదస్సులో నిజామాబాద్ నగర మేయర్ ఉమారాణి, ఉత్తర తెలంగాణ జిల్లాల అదనపు కలెక్టర్లు దిలీప్ కుమార్, అశ్విని తానాజీ వాకడే, రాజాగౌడ్, చంద్రయ్య, వెంకటేశ్వర్లు, నిజామాబాద్ జెడ్పీ సీ.ఈ.ఓ సాయగౌడ్, డీపీఓ శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్లు, కమిషనర్ లు, డీఎల్పీఓలు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గంభీరావుపేటకు డిప్యూటీ సీఎం, మంత్రుల రాక



గంభీరావుపేట,రాజన్న సిరిసిల్ల జిల్లా,మే 5 (విజన్ ఆంధ్ర): జిల్లా పర్యటనలో భాగంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గంభీరావుపేట మండల కేంద్రానికి మంగళవారం చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే పుష్పగుచ్ఛం అందజేసి వారికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి.మే 5 (విజన్ ఆంధ్ర): మాదాపూర్ డివిజన్ పరిధిలోని హైటెక్ ఫుడ్ కోర్ట్ నుండి యశోద హాస్పిటల్ వరకు రూ.74.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపడుతున్న సర్వీస్ రోడ్డు విస్తరణ సీసీ రోడ్డు నిర్మాణ పనులను మరియు చెరువుల ఇన్ లెట్ లను, నాలల ను జవీజ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పరిశీలించిన పీఏసీ చైర్మన్ ఈ సందర్బంగా మాట్లాడుతూ హైటెక్ సిటీ ఫ్లై ఓవర్ నుండి యశోద హాస్పిటల్ ముందు ఫ్లై ఓవర్ వరకు నిత్యం ట్రాఫిక్ సమస్య తో వాహనదారులు, సాఫ్ట్వేర్ ఉద్యోగులు, వాహనదారులు ట్రాఫిక్ లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని , దీని దృష్టిలో పెట్టుకొని రూ.74 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపడుతున్న సర్వీస్ రోడ్డు విస్తరణ పనులు చేపట్టడం జరుగుతుంది అని నేటి తో ట్రాఫిక్ సమస్య తీరునని, వాహన దారులకు సాంత్వన చేకూరుని ఎన్నో ఏండ్ల ట్రాఫిక్ సమస్య నేటితో తిరునని, ప్రజల సౌకర్యార్థం ,ప్రజావసరాల దృష్ట్యా ,మెరుగైన జీవన ప్రమాణాల కోసం, ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా సర్వీస్ రోడ్డు విస్తరణ పనులు చేపట్టడం జరుగుతుంది అని, రద్దీ ప్రాంతంలో ప్రజల సౌకర్యార్థం అన్ని హంగులతో రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని, రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకు రావాలని, రోడ్డు విస్తరణ పనులు నాణ్యత ప్రమాణాల తో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని అధికారులకు తెలియ చేసారు. అదేవిధంగా రోడ్డు విస్తరణ పై అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగినది. రోడ్డు విస్తరణ వలన ట్రాఫిక్ తగ్గి ,సమయం , వాహనాల ఇంధనం ఆదా అవుతుంది అని,ప్రజలకు కొంత సాంత్వన చేకూరునని అదేవిధంగా మాదాపూర్ డివిజన్ అభివృద్ధి లో భాగంగా



మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని , ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని ,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని రద్దీ ప్రాంతాలలో ట్రాఫిక్ తగ్గించడానికి కోట్ల రూపాయలు ఖర్చు చేసి అనేక ఫ్లై ఓవర్ లు, రోడ్లు,లింక్ రోడ్లు పూర్తి చేశారని ,గాజ చైర్మన్ గాంధీ గారు తెలియచేసారు, రాబోయే వర్షాకాలం లోపు నాలల పూడిక తీయాలని, నీటి నిల్వ ఉన్న ప్రాంతాలను, గుర్తించాలని, చెరువు ల ఇన్ లెట్ లను పరిశీలించడం జరిగినది.నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని, అవసరం ఉన్న చోట వరద నీటి కాల్వ నిర్మాణం పనులు చేపట్టాలని , వరద నీటి కాల్వ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని, శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన నియోజకవర్గం గా తీర్చిదిద్దుతానాని,గాజ చైర్మన్ గాంధీ తెలిపారు . ఈ కార్యక్రమంలో జవీజ ఇంజనీరింగ్ విభాగం అధికారులు జుజు గోవర్ధన్, ఐజు దుర్గ ప్రసాద్, వర్క్ ఇన్స్పెక్టర్ శర్మ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులను కలిసిన జిల్లా నూతన కార్యవర్గం

నిజామాబాద్ మే 05:(విజన్ ఆంధ్ర ): టిఎన్జీవో కేంద్ర కార్యాలయం హైదరాబాద్ లో ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్, టిఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, టీఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ ఎం . హుస్సేని (ముజీబ్) ను నిజామాబాద్ జిల్లా నూతన కమిటీ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు . 2026– 2029 కాలవ్యవధిగాను, టీఎన్జీవో నిజామాబాద్ జిల్లా ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికై, మొదటిసారిగా కేంద్ర సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను మర్యాదపూర్వకంగా కలిసి, ధన్యవాదాలు తెలిపారు.టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన టీఎన్జీవో నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు నాశెట్టి కుమార్ ను ,జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్ ను ,జిల్లా ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులందరినీ అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రతినిధులను కలిసిన వారిలో టిఎన్జీవో రాష్ట్ర సహాధ్యక్షులు ముత్యాల సత్యనారాయణ గౌడ్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు గైని గంగారం , రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మచ్చారి సతీష్, జిల్లా సహాధ్యక్షులు పెద్దోళ్ల నాగరాజు, కోశాధికారి నిరంజన్ గౌడ్, ఉపాధ్యక్షులు సంజీవయ్య ,జాఫర్ హుస్సేన్, శివకుమార్ గౌడ్, వివిధ యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు సూర్య ప్రకాష్, జ్ఞానేశ్వర్ రెడ్డి,నగేష్, మహేందర్, విశాల్, సునీల్, స్వామి, ఎడ్విన్ వినయ్ రాజ్, రాజు తదితరులు హాజరయ్యారు. అనంతరం టీఎన్జీవోల నూతన కమిటీ ప్రదేశ్ కాంగ్రెస్





కమిటీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. మహేష్ కుమార్ గౌడ్ ను అధ్యక్ష, కార్యదర్శులు శాలువాతో సన్మానించి పూల బొక్కేను అందజేశారు.

## బిజెపిలో చేరిన కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా జాయింట్ సెక్రటరీ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 5 (విజన్ ఆంధ్ర); భారత ప్రధాని నరేంద్ర మోడీ దేశంలో చేస్తున్నటువంటి అభివృద్ధిని చూసి, బిజెపి పార్టీకి ఆకర్షితులై, కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ జాయింట్ సెక్రెటరీ సూర్నేని రాము అతనితో పాటు 60 మంది కాంగ్రెస్ కార్యకర్తలు వివిధ ఖాళీల నుండిఈరోజు మానుకోట జిల్లా కార్యాలయం నందు జిల్లా అధ్యక్షులు వల్లభు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ సభ్యులుమాధవనేని రఘునందన్ సమక్షంలో బీజేపీ పార్టీలో చేరడం జరిగింది. రఘునందన్ బిజెపి కండువ కప్పి, సాధారంగా పార్టీలో చేర్చుకోవడం జరిగింది. సూర్నేని రాముతో పాటు వివిధ కాలనీ కాంగ్రెస్ కార్యకర్తలకు జాయిన్ అవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాధవనేని రఘునందన్ మాట్లాడుతూ తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వంమేనని, యువకులు, విద్యావంతులు, మేధావులు, రైతులు, ప్రజలందరూ కూడా బిజెపికి ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని, దేశం కోసం మోడీ చేస్తున్న అభివృద్ధి పలాలు క్రింది స్థాయి వరకు చేరుతుందని ఈ సందర్భంగా చెప్పడం జరిగింది. అలాగే సూర్నేని రాము



మాట్లాడుతూ మానుకోట జిల్లాలో బీజేపీ పార్టీ అభివృద్ధి కోసం తన వంతుగా కష్టపడుతనని, బిజెపి పార్టీని గ్రామ గ్రామాన తీసుకెళ్లడానికి తన శాయశక్తుల కృషి చేస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు అజ్మీర సీతారాం నాయక్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లింగాల సుధీర్ రెడ్డి రామచంద్ర రావు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ శ్యాంసుందర్ జిల్లా ప్రధాన కార్యదర్శిలు గద్దం అశోక్ చీకటి మహేష్ మదన్ ధార ఇందు భారతి పద్మ రేష్మ 26వ వార్డు కౌన్సిలర్ మాలోతు శ్రీదేవి బాలునాయక్ , చుక్కా శ్యాంప్రసాద్ అజ్మీర శ్రీకాంత్ శైలజ తదితరులు పాల్గొన్నారు

## రైతులు ధాన్యం చెల్లింపులు 48 గంటలలోపు వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయాలి..

### రాష్ట్ర ఆహార పౌరసరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర

సూర్యాపేట మే 05:(విజన్ ఆంధ్ర): రైతులు విక్రయించిన ధాన్యానికి సంబంధించిన చెల్లింపులు 48 గంటలలోపు వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయుటకు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర అన్నారు. మంగళవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని వి సి హాల్ నందు జిల్లాలోవరి ధాన్యం కొనుగోలు పై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో జరుగుతున్న వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ, పిపిసి కేంద్రాల నిర్వహణ, ధాన్యం నిల్వలు, రవాణా, మిల్లింగ్ మరియు సంబంధిత ఏర్పాట్లపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అకాల వర్షాలు వస్తున్నందు వలన పిపిసి కేంద్రాలలో నిల్వ ఉన్న ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించేలా చర్యలు చేపట్టాలని, అందుకు అవసరమైన లారీల కొరత లేకుండా చూసుకోవాలని, అవసరమైతే అదనపు లారీలను ఏర్పాటు చేయాలని సూచించారు.అలాగే పి.పి.సి కేంద్రాల నుండి ధాన్యం తరలింపు, ట్యాగింగ్, అప్డేట్లు తదితర సమాచారాన్ని రియల్ టైమ్లో నమోదు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ



సమావేశంలో జిల్లా కలెక్టర్ జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కార్యక్రమాల పురోగతిని కమిషనర్ కి వివరించి కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు తీసుకుంటున్న చర్యలను తెలియజేశారు. జిల్లా సివిల్ సప్లై అధికారి మోహన్ బాబు , జిల్లా మేనేజర్ శ్రీధర్ రెడ్డి ప్యాడి కొనుగోలు, నిల్వ, తరలింపు మరియు మిల్లింగ్ ఏర్పాట్లపై వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కే నరసింహ, అడిషనల్ డైరెక్టర్ రోహిత్ సింగ్ జనరల్ మేనేజర్ నాగేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్ కొండలరావు, డిఎస్ఓ మోహన్ బాబు, డిఎం శ్రీధర్ రెడ్డి, డి సి ఓ ప్రవీణ్, డిఎంఓ నాగేశ్వర శర్మ, తహసిల్దార్ కృష్ణయ్య, రైతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి 4 లక్షల రూపాయల ఎల్ ఓ సి చెక్కును అందజేసిన ఎం పి డాక్టర్ కడియం కావ్య



హన్మకొండబ్యూరో ఛిఫ్( విజన్ఆంధ్ర) ఏప్రిల్ 5 : హనుమకొండకు చెందిన మహ్మద్ ఆదిల్ అహ్మద్ అనే బాలుడు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుండగా, అతని చికిత్స కోసం వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ప్రత్యేక శ్రద్ధ వహించి రూ.4 లక్షల రూపాయల ఎల్ ఓ సి మంజూరు చేయించారు. మంజూరైన ఎల్ ఓ సి నీ మంగళవారం కనకదుర్గ కాలనీలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆపత్కాలంలో తమకు ఆర్థిక సహాయాన్ని అందించి అండగా నిలిచిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారికి బాధిత కుటుంబ సభ్యులు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## రాష్ట్ర స్థాయి మెగా రైతు మేళా కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి పొంగులేటికి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే నాగరాజు



హన్మకొండబ్యూరోచిఫ్( విజన్ఆంధ్ర )ఏప్రిల్ 5 : హన్మకొండ సుబేదారి ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ గ్రౌండ్స్ నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి మెగా రైతు మేళా– 2026 కార్యక్రమానికి విచ్చేసిన గౌరవ తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణాల, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారిని హన్మకొండ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు శాలువాతో సత్కరించి పుష్ప ఉత్సవం అందజేసి ఘన స్వాగతం పలికిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు,ఎమ్మెల్యే గారి వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆడవాళ్లు... తస్మాత్ జాగ్రత్త..శ్రీ

**-ఉదయాన్నే నగరంలో చైన్ స్నాచిన్**

**-నిందితుడిని గుర్తిస్తే సమాచారం ఇవ్వండి..**



హన్మకొండబ్యూరోఛిఫ్(విజన్ఆంధ్ర ) ఏప్రిల్ 5 : హనుమకొండ నగరంలోని బొక్కలగడ్డలో ఈరోజు ఉదయం చైన్ స్నాచింగ్ కలకలం సృష్టించింది. సిటిజన్ ఫంక్షన్ హాల్ సమీపంలో నడుచుకుంటూ వెళ్తున్న ఓ మహిళను లక్ష్యంగా చేసుకున్న గుర్తుతెలియని వ్యక్తి, వృద్ధురాలి మెడలోని బంగారు గొలుసును లాక్కొని పరారయిన సంఘటన సంబంధించి సిసి కెమెరాల ఆధారం గుర్తించిన చైన్ స్నాచింగ్ పాల్పడిన నిందితుడి చిత్రాన్ని హన్మకొండ పోలీసులు విడుదల చేశారు. గ్రీన్ కలర్ టీ షర్ట్, నల్ల ప్యాంట్, క్యాప్ ధరించిన నిందితుడిని ఎవరైనా గుర్తిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని హన్మకొండ ఇన్స్పెక్టర్ శివ కుమార్ తెలిపారు.

# నిరసన తెలిపిన బీఆర్ఎస్ శ్రేణులు



హన్మకొండబ్యూరోచిఫ్(విజన్ఆంధ్ర ) ఏప్రిల్ 5 : ఉమ్మడి వరంగల్ జిల్లాల్లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటన సందర్భంగా ఏర్పాటు చేసిన గులాబీ తోరణాలను జీడబ్ల్యూఎంసీ సిబ్బంది తొలిగించగా....గులాబీ శ్రేణులు గ్రేటర్ వరంగల్ ప్రధాన కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు, పెద్ద ఎత్తున ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు,రేవంత్ సర్కారు కావాలనే ప్రతిపక్షం గొంతు నొక్కాలని చూస్తోందని విమర్శించారు,గులాబీ జెండా ఎగిరినా, కేసీఆర్ సైన్యం కనబడినా కాంగ్రెస్ ప్రభుత్వం భయపడుతోంది అన్నారు, ఎన్ని అడ్డంకులు సృష్టించిన రైతుల పక్షాన, తెలంగాణ ప్రజల తరపున బీఆర్ఎస్ పోరాడుతుందని స్పష్టం చేశారు.

## లింగుపల్లి, ఐకెపీ వడ్ల కొనుగోలు కేంద్రం సందర్శించిన జెసి



కామారెడ్డి బ్యూరో మే 5 (విజన్ ఆంధ్ర ) : కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం లింగుపల్లి గ్రామంలో రైతులకు కనీస మద్దతు ధర రావడానికి ప్రభుత్వం మహిళా సంఘాల ద్వారా వడ్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని జెయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు రాకుండా చూడాలి. మౌలిక సదుపాయాలు కల్పించాలి. ఎప్పటికీ అప్పుడు కంటా అయినవి రైస్ మిల్లులకు ట్రాన్స్పోర్ట్ చేసి, ట్యాబ్ ఎంట్రీ త్వరగా చేయాలని సెంటర్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై ఆర్ఐ కిష్టయ్య , పంచాయతీ కార్యదర్శి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఏపిఎం శ్రీనివాస్, సీసీ, వి ఓ ఏ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



ఖమ్మం, మే 5 (విజన్ ఆంధ్ర ) : నెలవారి తనిఖీల్లో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గల ఈ.వి.ఎం. గోడౌన్ ను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి తో కలిసి మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ దివాకర టిఎస్లి గోడౌన్ రూం సీల్ ను పరిశీలించి, భద్రతా సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, భద్రతా సిబ్బంది షిఫ్టుల వారీగా డ్యూటీలో ఖచ్చితంగా సమయపాలన పాటించాలని ఆదేశించారు. అనంతరం తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు.

# అక్రిడేషన్ల జారీ ప్రక్రియను పూర్తి చేయండి

**- జిల్లా కలెక్టర్ కు డబ్ల్యూజేఐ విజ్ఞప్తి**



ఖమ్మం, మే 5 ( విజన్ ఆంధ్ర ): కొత్త అక్రిడేషన్ల జారీ ప్రక్రియలో ఎటువంటి జాప్యం లేకుండా త్వరిత గతిన పూర్తి చేయాలని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) ఖమ్మం జిల్లా ప్రతినిధులు జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకరను కోరారు. మంగళవారం ఖమ్మం కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్లో కలెక్టర్ ను కలిసిన యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నారా సుబ్రమణ్యేశ్వర రావు (ఎన్.ఎస్ రావు), జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్, కోకన్వీనర్లు ఎం.ఏ అన్సార్ పాషా, అమరనేని రామకృష్ణ, ఖమ్మం అసెంబ్లీ నియోజక వర్గ కన్వీనర్ కె. కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా నాయకులు జాబిశెట్టి కుటుంబ రావు, ఏనిగండ్ల శ్రీనివాస రావు తదితరులు గత కొన్నేళ్లుగా కొత్త అక్రిడేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న జర్నలిస్టులు నిరాశ చెందకుండా కార్డుల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, వర్కింగ్ జర్నలిస్టులందరికీ న్యాయం జరిగేలా చూడాలని కోరారు.డబ్ల్యూజేఐ ప్రతినిధుల విజ్ఞప్తికి స్పందించిన కలెక్టర్ టి.ఎస్. దివాకర, రెండు రోజులు ఆలస్యమైనా ప్రశాంతంగా అక్రిడేషన్ల జారీ ప్రక్రియను పూర్తి చేస్తామన్నారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హులందరికీ న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.

## పిపిసి కేంద్రాలలో నిల్వ ఉన్న ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించేలా చర్యలు చేపట్టాలి...

**- రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర**



సూర్యాపేట మే 05:(విజన్ ఆంధ్ర) : పిపిసి కేంద్రాలలో నిల్వ ఉన్న ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర అన్నారు. మంగళవారం వరి ధాన్యం కొనుగోలు కార్యక్రమాల పురోగతిని సమీక్షించుటకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి పిల్లలమర్రి కొనుగోలు కేంద్రం ను సందర్శించి, అక్కడ రైతులు మరియు పిపిసి సిబ్బందితో ఇంటరాక్ట్ అయ్యారు. అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు అందిస్తున్న సౌకర్యాలు, కొనుగోలు ప్రక్రియ, మౌలిక వసతులు, ధాన్యం నిల్వ మరియు నిర్వహణ అంశాలను పరిశీలించి తగు సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కే నరసింహ, అడిషనల్ డైరెక్టర్ రోహిత్ సింగ్ జనరల్ మేనేజర్ నాగేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్ కొండలరావు, డిఎస్ఓ మోహన్ బాబు, డిఎం శ్రీధర్ రెడ్డి, డి సి ఓ ప్రవీణ్, డిఎంఓ నాగేశ్వర శర్మ, తహసిల్దార్ కృష్ణయ్య, రైతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభాకార్యాల్లో పాల్గొన్న అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

**- ఘనంగా యువ సర్పంచ్ సురేందర్ జన్మదిన వేడుకలు**



అందోల్ /మెదక్ మే 05(విజన్ ఆంధ్ర ): రేగోడ్ మండలంలోని పెద్ద తాండ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జాదవ్ ధర్మనాయక్ కుమారుని ప్రథనం, కొత్వాన్ పల్లి గ్రామంలో రేగోడ్ మండల పిఏసిఎస్ చైర్మన్ రాజు యాదవ్ ఆహ్వానం మేరకు నూతన వధువును అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆశీర్వదించారు.అనంతరం రేగోడ్ మండలం బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు చౌదర్ పల్లి గ్రామ సర్పంచ్ సురేందర్ జన్మదినం సందర్భంగా వారికీ శాలువాతో సన్మానించి మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. రేగోడ్ మండల పిఏసిఎస్ చైర్మన్ పదవికి సంబందించి మళ్ళీ కోర్టు ద్వారా ఉత్తర్వులు అందుకున్న చైర్మన్ రాజు యాదవ్ కు అభినందనలు తెలిపారు.ముందస్తుగా రాజు యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వరం మాజీ చైర్మన్ వీరా రెడ్డి,రేగోడ్ మండల బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సుంకె రమేష్, మాజీ ఎంపీటీసీ గొల్ల నర్సింలు, సర్పంచ్ సురేందర్,మాజీ సర్పంచ్ నర్సింలు, సిద్ధారెడ్డి,ఏయంసి మాజీ డైరెక్టర్లు సవాద్ భూంరెడ్డి, భాస్కర్,పిఏసిఎస్ డైరెక్టర్ రాములు,గ్రామ అధ్యక్షులు రమేష్, మండల యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## "సామాన్యుడి ఆవేదన" సందేశాత్మక నాటికకు విశేష స్పందన




హైదరాబాద్ మే 2026 విజన్ ఆంధ్ర (ఆకెళ్ళ విశ్వనాథ్) : తెలంగాణ రాష్ట్ర చలనచిత్ర టి.వి. నాటక రంగసంస్థ తెలంగాణ ప్రభుత్వం, హైదరాబాద్ సౌజన్యంతో రాధ ఆర్ట్స్ అసోసియేషన్, హైదరాబాద్ సమర్పణలో "సామాన్యుడి ఆవేదన" సందేశాత్మక నాటిక ప్రదర్శనకు విశేష స్పందన లభించింది. సోమవారం సాయంత్రం "శ్రీ రామానుజాచారి కళ్యాణ మండపము" నెహ్రూనగర్, మల్లాపూర్, హైదరాబాద్ వేదికగా ప్రదర్శించిన ఈ సందేశాత్మక నాటికను ఎం.వి. ఎస్. ఫణింధర్ రచించగా కళ కళకోసం కాదు ప్రజల కోసం అనే నినాదంతో ఏ యుగంలోనైనా చెడుని అంతం చేస్తేనే అందరికీ మంచి చేకూరుతుందని, ఏ యుగంలోనైనా దుర్మార్గాన్ని అంతం చేయడానికి ఒక మంచి శక్తి పనిచేస్తుందనే సందేశాన్ని ఈ నాటక ద్వారా సమాజానికి అందించాలని ఉద్దేశంతో ఈ "సామాన్యుడి ఆవేదన"నాటికను రూపొందించినట్లు తెలుపుతూ, ఈ నాటిక నటన, నిర్వహణ, దర్శకత్వం వహించిన "రక్తకన్నీరు నాగభూషణం", "బళ్ళారి రాఘవ" బిరుదుల గ్రహిత, రవి అండ్ రవి ఆర్ట్స్ కార్యదర్శి, ప్రముఖ రంగస్థల టి.వి. సిని నటుడు, మాడుగుల కృష్ణమోహన్ తన వైవిధ్యమైన నటనతో కళాత్మకంగా పాత్రలో పరకాయ ప్రవేశం చేసి సహజంగా నటించి ప్రేక్షకుల అభిమానాన్ని సంపాదించుకున్నారు. ఈ"సామాన్యుడి ఆవేదన" నాటికలో సహనటులుగా నటచంద్రకళ, సహజ నటి, చలాకి తార బిరుదుల గ్రహిత జి. మనుప్రియ, ప్రముఖ రంగస్థల టి.వి. సిని నటులు ఐరేని రమేష్ గౌడ్, సహజ నటుడు డి. జంగయ్య గౌడ్, ప్రముఖ రంగస్థల కళాకారుడు గోవింద్ సత్యనారాయణ అద్భుతంగా నటించి ప్రేక్షకుల అభినందనలను, ప్రశంసలను పొందారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వారమే పరిష్కరించండి,

**- అదనపు కలెక్టర్ అమరేందర్,**



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర) మే 04 : ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అమరేందర్ అధికారులకు సూచించారు. నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లాకార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమానికి కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ తో కలిసి అదనపు కలెక్టర్ అమరేందర్ ప్రజల నుంచి35, అర్జీలు స్వీకరించారు. అదనపు కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్నినిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని అదనపు కలెక్టరు తెలిపారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ విభాగాల సూపరింటెండెంట్ అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రమ్మ చీరల పంపిణీ



కామారెడ్డి బ్యూరో మే 5 (విజన్ఆంధ్ర) : కామారెడ్డి పట్టణంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో భాగంగా, షబ్బీర్ అలీ నివాసం వద్ద ఉన్న చౌక ధరల దుకాణంలో "ఇంద్రమ్మ చీరల పంపిణీ కార్యక్రమం" ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ లబ్ధిదారులకు స్వయంగా చీరలు అందజేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోంది.ప్రతి కుటుంబానికి అండగా నిలబడి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం మా ప్రభుత్వ ధ్యేయం. ఇంద్రమ్మ చీరల వంటి పథకాలు కేవలం వస్త్రాలు ఇవ్వడం మాత్రమే కాదు, ప్రతి మహిళకు గౌరవాన్ని అందించడమే లక్ష్యం, అని తెలిపారు.అదేవిధంగా రాష్ట్రంలో అమలవుతున్న వివిధ అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల గురించి ప్రస్తావిస్తూ, ఇంద్రమ్మ ఇండ్లు, 2బిహెచ్కే గృహాలు, పెన్షన్ పథకాలు, రైతులకు మద్దతు ఇలా ప్రతి వర్గానికి ఉపయోగపడే విధంగా ప్రభుత్వం పనిచేస్తోంది. కామారెడ్డి జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తాం," అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు సందీప్, మాజీ పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు, కౌన్సిలర్లు షేరు, అన్వార్, వాజీద్, సిద్దిక్, గంప ప్రసాద్ తదితరులతో పాటు, మున్సిపల్ కమిషనర్ సహా పలువురు అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ తో అధిక లాభాలు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు



కామారెడ్డి బ్యూరో మే 5 (విజన్ఆంధ్ర) : కామారెడ్డి జిల్లా జుక్కల్ మండల కేంద్రంలో ఆయిల్ పామ్ తోటలో నిర్వహించిన కార్యక్రమంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు పాల్గొని పంటను పరిశీలించారు.ఉద్యాన పంటల సాగు, ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంపుదల, ప్రత్యామ్నాయ పంటలపై రైతులతో ముఖాముఖి మాట్లాడి అవగాహన కల్పించారు.ఆయిల్ పామ్ పంటలో నాటిన తరువాత సుమారు నాలుగు సంవత్సరాల నుంచి దిగుబడి ప్రారంభమై, ఆర్థిక లాభాలు క్రమంగా పెరుగుతాయని వివరించారు.ఆయిల్ పామ్ సాగు విస్తరణతో వచ్చే లాభాలను తెలియజేసి, రైతులు ఆధునిక పద్ధతులు అవలంబించి తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించాలని సూచించారు.ఆయిల్ పామ్ వేసిన రైతులకు ఎమ్మెల్యే సన్మానించారు. ప్రభుత్వ పథకాల ద్వారా రైతులకు అన్ని విధాలుగా సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.రైతుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం ఇదే ప్రజా ప్రభుత్వం అని ఎమ్మెల్యే తెలిపారు.

## బాధితులను పరామర్శించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ



కామారెడ్డి బ్యూరో మే 5 (విజన్ఆంధ్ర) : కామారెడ్డి పట్టణంలోని సిరిసిల్ల రోడ్డులో పాత బస్సు స్టాండ్ ప్రాంతంలో ఆదివారం రాత్రి షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన అగ్ని ప్రమాదం లో సుమారు 18 దుకాణాలు అగ్నికి అహుతి అయినా సంగతి తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ప్రమాద స్థలిని పరిశీలించి అగ్ని ప్రమాదంలో ఆస్థి కోల్పోయిన వ్యాపారులను ఆదుకోవడానికి తక్షణ సహాయంగా ఆర్థిక సహాయం చేసారు. బాధితులను ప్రభుత్వం ద్వారా తగిన సహాయం అందేలా చర్యలు తీసుకోవలసిందిగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ చైర్మన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు సందీప్, మాజీ పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు, కౌన్సిలర్లు షేరు, అన్వార్, వాజీద్, సిద్దిక్, గంప ప్రసాద్, ఆర్డిఓ, ఎమ్మార్వో, మున్సిపాల్ కమీషనర్, అధికారులు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఫెర్నాండెజ్ ఆసుపత్రిలో అంతర్జాతీయ మిడ్వైఫ్ దినోత్సవం



హైదరాబాద్, మే 05 (విజన్ ఆంధ్ర) : అంతర్జాతీయ మిడ్వైఫ్ దినోత్సవం సందర్భంగా ఫెర్నాండెజ్ ఆసుపత్రి మే 4, 5 తేదీల్లో రెండు రోజుల పాటు తమ ఆసుపత్రి ప్రాంగణాలు, డిజిటల్ మాధ్యమాల ద్వారా ప్రసూతి నుపుణుల(మిడ్ వైఫరీ) ప్రాముఖ్యతను, వారి పని తీరును చాటిచెప్పేలా కార్యక్రమాలను నిర్వహించినట్లు ఫెర్నాండెజ్ ఫౌండేషన్ చైర్పర్సన్, ఎండీ డాక్టర్ ఎవిటా ఫెర్నాండెజ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 'దిస్ ఈజ్ హౌ వి కేర్' అనే థీమ్తో ఈ వేడుకలు నిర్వహించినట్లు చెప్పారు. మిడ్వైఫ్ వృత్తి అనేది కేవలం ప్రత్యామ్నాయం మాత్రమే కాదని, ఇది అత్యంత అవసరం అని పేర్కొన్నారు. ఫెర్నాండెజ్ ఆసుపత్రిలోని అన్ని విభాగాల్లో, మిడ్వైఫ్ల పాత్ర గురించి కుటుంబాలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా 'మిడ్వైఫ్ స్టేషన్లను' ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 'మిడ్వైఫ్–లెడ్ యూనిట్(ఎం.ఎల్.యూ)' ద్వారా ఇప్పటివరకు 2,262 మంది మహిళలకు వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. ఫలితంగా ఆ యూనిట్లో 94 శాతం మందికి సహజ ప్రసవాలు జరిగాయన్నారు. కేవలం 6 శాతం మందికి మాత్రమే సిజేరియన్ ఆపరేషన్లు అవసరమైనట్లు చెప్పారు. ఇప్పటి వరకు ఏపీ, తెలంగాణ, యూపీ, మహారాష్ట్ర, ఒడిశా, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల నుండి 81 మందికి పైగా మిడ్వైఫరీ ఎడ్యుకేటర్లకు శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. అలాగే, తెలంగాణ రాష్ట్రానికి చెందిన 353 మంది ప్రొఫెషనల్ మిడ్వైఫ్లకు శిక్షణ పూర్తి చేసిందన్నారు.

## బీబీపేట సొసైటీ చైర్మన్ గా ఇంద్రసేనారెడ్డి నియామకం



కామారెడ్డి బ్యూరో మే 5 (విజన్ఆంధ్ర) : కామారెడ్డి జిల్లా బీబీపేటలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా ఏదుల్ల ఇంద్రసేనారెడ్డి ని పునర్ని నియమిస్తూ జిల్లా సహకార అధికారి ఉత్తర్వులు జారీ చేశారు, సహకార సంఘం ఎన్నికలు నిర్వహించేంతవరకు చైర్మన్ గా ఉంటారని అన్నారు, చైర్మన్ గా నియమించినందుకు ప్రభుత్వానికి ఇంద్రసేనారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## జనగామ జిల్లా కోర్టులో న్యాయవాదుల గుమస్థల సంగం నూతన కమిటీ ఎన్నిక.




జనగామ, మే05(విజన్ ఆంధ్ర): జనగామ జిల్లా కోర్టులో న్యాయవాదుల గుమస్థల సంగం 20262027 సంవత్సరానికి నూతన కార్యవర్గ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు సమావేశమై పదవులను ఖరారు చేశారు.సంఘ అధ్యక్షుడిగా కోర్నపాక ఉపేందర్, ప్రధాన కార్యదర్శిగా వల్లూరి నరేష్ ఎంపికయ్యారు. ఉపాధ్యక్షుడిగా భైరగోని శ్రీను, కోశాధికారిగా యాట అశోక్ బాధ్యతలు చేపట్టారు. కార్యదర్శిగా వేల్పుల మల్లేష్, కల్చరల్ ఆక్టివిటీ ఇన్చార్జ్గా లకావత్ మహేందర్ను ఎన్నుకున్నారు.ఎగ్జిక్యూటివ్ మెంబర్స్గా శాడా శ్రవణ్, తోకల రమేష్, గూడెపు అశోక్లను నియమించారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు యండి ఖాజా పాషా, పుస్కూరి రఘు, ఎదునూరి పోచయ్య, బైరి శ్రీను పాల్గొన్నారు. అలాగే సభ్యులు తుంగ బాలస్వామి, మల్ల మధు హాజరై నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

# దోమకొండ పిఎసిఎస్ చైర్మన్ గా నాగరాజు రెడ్డి



కామారెడ్డి బ్యూరో మే 5 (విజన్ఆంధ్ర) : ప్రభుత్వ ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా దోమకొండ సొసైటీ అధ్యక్షుడిగా పి నాగరాజు రెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనతో పాటు సభ్యులు అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ప్రభుత్వం ఆదేశాల అనంతరం బాధ్యతలు చేపట్టినట్లు అధ్యక్షులు నాగరాజు రెడ్డి తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పాలన సాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు రేవూరి రఘురాం, పోతుల రాజిరెడ్డి, రామచంద్ర రెడ్డి, అంకత్ నరసింహులు, కార్య నిర్వహణ అధికారి బాల్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**- సాదాబైనామా పరిష్కారంలో జాగ్రత్తగా వ్యవహరించాలి**

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



జనగామ, మే 05(విజన్ ఆంధ్ర): జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం భూ భారతి, సాదాబైనామా పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా మండలాల వారీగా పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియపై క్షుణ్ణంగా సమీక్షించి, పలు సూచనలు చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతిలో గల వివిధ మాడ్యూల్స్ లోని సక్సెషన్, మ్యుటేషన్, ఖాతా సమీకరణ, డేటా కరెక్షన్, అర్బన్ ల్యాండ్, కోర్టు కేసులు, జీపీపీ, పీపీబీ, నాలా తదితరాల పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అలాగే పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలని,ఎప్పటికప్పుడు వస్తున్న దరఖాస్తు లను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అదే విధంగా జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు. సాదాబైనామా కేసులను ప్రత్యేక దృష్టితో పరిశీలించి, ప్రతి దరఖాస్తును సమగ్రంగా ధృవీకరించాలన్నారు. భూ సంబంధిత పత్రాలు, పాత రికార్డులు, ఆదాయ పత్రాలు, తదితర వివరాలను ఖచ్చితంగా పరిశీలించాలన్నారు. దరఖాస్తుదారులకు పారదర్శకంగా సమాచారం అందించి, ఎటువంటి పొరపాట్లు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఫీల్డ్ స్థాయిలో తహసీల్దార్లు స్వయంగా పర్యవేక్షణలు నిర్వహించి, నివేదికలు సమర్పించాలన్నారు. రెవెన్యూ డివిజనల్ అధికారులు సమస్యాత్మక కేసులను జిల్లా స్థాయికి పంపించి, తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, అన్ని మండలాల తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 05 ( విజన్ ఆంధ్ర ) : ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులకు ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో అధికారులతో సమావేశము ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను త్వరితగతిన ప్రారంబించాలని ,రైతు సంక్షేమం దిశగా ప్రభుత్వం చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. రైతులు ధాన్యాన్ని తీసుకువచ్చే సమయంలో నిబంధన ప్రకారం మట్టి గడ్డలు, తప్ప, తేమ ఇతర నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ, తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు , గొనె సంచులు అందుబాటులో ఉంచాలని ,ఇతరమౌళిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు .ధాన్యం నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండే విధంగా పరిశీలించాలని తెలిపారు. రైతులు కేంద్రాలకు తీసుకొచ్చే ధాన్యాన్ని వెంటనే తూకం వేసి, ఆలస్యం లేకుండా, రైతులు వేచి చూసే పరిస్థితి రాకుండా కొనుగోలు చేయాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని తక్షణమే మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు కొనుగోలు చేసిన ధాన్యానికి జిల్లాలోని రైతులు ప్రభుత్వ నాణ్యత ప్రమాణాలకు లోబడి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటాచారి,డి ఆర్ డి ఎ శ్రీనివాస్, డి ఎస్ ఓ సుదర్శన్, డి ఎం సి ఎస్ మోహన్ కృష్ణ,వ్యవసాయ అధికారి రాజా రత్నం, మార్కెటింగ్ ఎం డి రియాజ్,మార్క్ఫెడ్ రేఖ, డి సి ఓ నాగార్జున సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యానవన పంటల సాగుతో అధిక లాభాలు

**- జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 05 ( విజన్ ఆంధ్ర ) : ఉద్యానవన పంటల సాగుతో అధిక లాభాలు సాధించే దిశగా రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో 99 రోజుల పాటు నిర్వహించే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా నిర్వహిస్తున్న రైతు వారోత్సవాలను పురస్కరించుకొని ఆయిల్ ఫామ్ విస్తీర్ణం పథకాలపై ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ మాట్లాడుతూ... రైతులు ఆర్థికంగా బలపడే విధంగా ఉద్యాన పంటలు సాగు చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో లక్ష్యాలకు అనుగుణంగా ఆయిల్ ఫామ్ సాగుకు అధికారులు కృషి చేస్తున్నారని, రైతులు కూడా ఆయిల్ ఫామ్ సాగుకు ముందుకు రావాలని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించేందుకు వీలుగా అశ్వరావుపేట్ ప్రాంత పర్యటనకు రైతులను తీసుకెళ్ళేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆయిల్ ఫామ్ సాగుతో పాటు పండ్లు, పూలు, కూరగాయల పంటల సాగుకు రైతులను సన్నద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. రైతులు అధికారుల సహకారం తీసుకొని అధిక ఆదాయాన్ని ఆర్జించే విధంగా పంటల సాగు చేయాలని కలెక్టర్ తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారం రోజుల్లో పూర్తిస్థాయిలో ప్రారంభిస్తామని అదేవిధంగా . జూన్ నెలలో జొన్నల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. రైతులు భూసార పరీక్షలు చేయించుకుని దానికి అనుగుణంగా పంటల సాగు చేయాలని కలెక్టర్ తెలిపారు. రైతులకు నానో యూరియా, డీఏపీ వాడకంపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వెంకటాచారి, జిల్లా వ్యవసాయ అధికారి రాజా రత్నం, ఉద్యానవన, పట్టు పరిశ్రమల జిల్లా అధికారి సత్తార్, మార్కెట్ కమిటీ చైర్మన్ లు చాపల శ్రీనివాస్, మహేందర్ రెడ్డిలతో పాటు వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# మానవ హక్కులపై షార్ట్ ఫిల్మ్ పోటిల కు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు - జిల్లా కలెక్టర్ హరిత



అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి. విజన్ ఆంధ్ర మే: 05 జిల్లాలో ఆసక్తి కలిగిన వారు మనవ హక్కుల పై షార్ట్ ఫిల్మ్ పోటీలలో పాల్గొనడానికి ఆసక్తి గల వారు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులను జూన్ ఆట వరకు సమర్పించాలని కలెక్టర్ హరిత ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జాతీయ మనవ హక్కుల కమిషన్ ఆద్వర్యంలో 2026 సంవత్సరానికి షార్ట్ ఫిల్మ్ పోటిలకు దేశ పౌరుల నుండి ఆన్ లైన్ ద్వారా ఎంట్రిలను ఆహ్వానించిందని, కావున జిల్లాలోని ఆసక్తి కలిగిన వారు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చున్నారు. ఈ పోటీలకు వయస్సు తో సంబంధం లేదన్నారు. ఆసక్తి కలిగిన వారు ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పోటిలలో వేజేతలకు ప్రధమ బహుమతి 2 లక్షలు, ద్వితీయ బహుమతి లక్ష యాబై వేలు, తృతీయ బహుమతి లక్ష రూపాయలు, వుందని తెలిపారు. ఆసక్తి కలవారు జూన్ ఆట లోపు తమ ఎంట్రిలను google drive ద్వారా hhrcshortfilm@gmail.com కి పంపించాలని కలెక్టర్ తెలిపారు.

## పాల్వంచ పీపీసీని సందర్శించిన జిల్లా కలెక్టర్



కామారెడ్డి బ్యూరో మే 5 (విజన్ఆంధ్ర) : కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలంలోని పీఏసీఎస్ మాచారెడ్డి పరిధిలో కొనసాగు తున్న పాల్వంచ పీపీసీ వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు.

ఈ సందర్భంగా కేంద్రంలో వరి కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుండగా, ఒక లారీ లోడింగ్ పూర్తయినట్లు పరిశీలించారు. జిల్లా కలెక్టర్ డీసీవో, డీఎంసీఎస్, డీసీఎస్ఓ అధికారులకు తూకం ప్రక్రియను వేగవంతం చేయాలని, రైతుల ధాన్యం త్వరితగతిన కొనుగోలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే సరిపడా రవాణా సౌకర్యాలు కల్పించి, రైస్ మిల్లుల వద్ద వాహనాల అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పీపీసీల వద్ద అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించాలని, వరి కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని సూచించారు. వరి కొనుగోలు పూర్తిగా ఎఫ్ఏక్యూ నిబం ధనల ప్రకారం చేపట్టాలని, ధాన్యసేతు యాప్‌లో కొను గోలు వివరాలను నమోదు చేయాలని, రిజిస్టర్లను ఎప్పటికప్పుడు నవీకరించాలని తెలిపారు. అలాగే కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యాన్ని తరలించాలని, అన్‌లోడింగ్ అనంతరం వెంటనే ట్రక్ చిట్స్ తీసుకురావాలని, ట్యాబ్ ఎంట్రీలను ఆలస్యం చేయకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. తూకం వేసిన ధాన్యం, ధాన్య కుప్పలను వర్షాల నుండి రక్షించేందుకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ), డీసీవో, డీసీఎస్ఓ, డీఎంసీఎస్, ఎంఎస్ఓ, ఫీల్డ్ ఆఫీసర్, తహసీల్దార్, డీటీసీఎస్, ఏఈఓ, సర్పంచ్, కార్యదర్శి, పీపీసీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# వేసవి కాలంలో త్రాగునీటి సరఫరా నిరంతరంగా ఉండేలా చర్యలు

**- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**



ఖమ్మం, మే-05( విజన్ ఆంధ్ర ) : త్రాగునీటి సరఫరాపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమన్వయం ఉండాలని, ఫీల్డ్ స్థాయిలో అవసరమైన సమన్వయం చేసి సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. పీక్ సమ్మర్ సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారులు కార్యాలయాలకు పరిమితం కాకుండా ఫీల్డ్‌లోనే ఉండి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించాలని, ఎంపీడీఓలు, ఎంపీఓలు క్రమం తప్పకుండా ఫీల్డ్ విజిట్లు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజాసేవలో స్పందన అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు. త్రాగునీటి సమస్యలు కేవలం ఆర్డబ్ల్యూఎస్ శాఖకు మాత్రమే సంబంధించినవి కావని, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీఓలు, ఎంపీఓలు కూడా బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. కొన్ని ప్రాంతాల్లో మే నెలలో త్రాగునీటి సమస్యలు తలెత్తే అవకాశముండటంతో ముందుగానే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పైప్‌లైన్ లీకేజీలు, నష్టాలను వెంటనే పరిష్కరించాలని, ఏ సమస్య వచ్చినా వెంటనే తెలియజేయాలని సూచించారు. రోడ్డు పనుల సమయంలో పైప్‌లైన్ దెబ్బతిన్నట్లయితే సంబంధిత కాంట్రాక్టర్ ద్వారా ఖర్చు భరింపజేయాలని తెలిపారు. మండలాల వారీగా త్రాగునీటి పరిస్థితిని సమీక్షించిన కలెక్టర్, మొదట మిషన్ భగీరథ నీరు ప్రజలకు చేరేలా చూడాలని, తదుపరి స్థానిక వనరులను వినియోగించాలని, అవసరమైతే బోర్వెల్ ఏర్పాటు చేయాలని, చివరిగా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని దశలవారీ చర్యలు సూచించారు. ఎత్తైన గ్రామాలకు అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటినీ సరఫరా చేయాలని, సమస్య తలెత్తిన వెంటనే స్పందించాలని తెలిపారు. త్రాగునీటి సమస్యలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నాయని, వాటిని సమర్థవంతంగా వినియోగించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన త్రాగునీటి నిధులను జెడ్పీ సీఈఓ సమన్వయంతో అవసరమైన చోట వినియోగించాలని సూచించారు. సరఫరా లేని ఇళ్లను గుర్తించి క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. వేసవి కాలంలో వీధి జంతువులు, చిన్న పక్షులు కూడా నీటి కొరతను ఎదుర్కొంటా యని, గ్రామాలు, మున్సిపాలిటీలలో స్థానిక సంస్థలు చిన్న, చిన్న నీటి గుంతలు (వాటర్ పిట్స్) ఏర్పాటు చేసి వాటికి తగినంత నీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. హీట్ వేవ్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఒఆర్ఎస్ ప్యాకెట్లను పోలీస్ ఎస్‌హెచ్‌ఓలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆసుపత్రులు, కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని తెలిపారు. సన్‌స్ట్రోక్ బాధితుల వివరాలను సేకరించి అవసరమైన చర్యలు తీసుకోవాలని, తగిన ఓఆర్ఎస్ అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. లేబర్ శాఖతో సమన్వయం చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, కోచింగ్ సెంటర్లు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు బయట నిద్రించకుండా అవగాహన కల్పించాలని, మార్కెట్లు, బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు వంటి ప్రజా ప్రదేశాల్లో త్రాగునీరు, ఒఆర్ఎస్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

# కేరళంలో రేవంత్ రెడ్డి మార్క్ రాజకీయం

**- నీ పో మోనే విజయన్ అంటూ మళయాళీ డైలాగ్**

**- ఎన్నికల సమయంలో టార్గెట్ పెట్టుకొని పని చేసే నైజం**

**- కేరళంలో ఎన్నికల ప్రచార బాధ్యతలు అప్పగించిన రాహుల్ గాంధీ**

**- కేరళం పరిస్థితులపై పూర్తిగా అధ్యయనం**

**- రేవంత్ విమర్శలు కేరళం ప్రజలను ఆలోచింపచేశాయి**

**- శివారెడ్డి పెట్ ప్రముఖ వ్యాపారవేత్త సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 05 ( విజన్ ఆంధ్ర ) : కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం ఏ బాధ్యతలు అప్పగించిన తుచ తప్పకుండా పాటించే వ్యక్తి సీఎం రేవంత్ రెడ్డి అని శివారెడ్డి పెట్ ప్రముఖ వ్యాపారవేత్త సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ అన్నారు. కేరళంలో యుడిఎఫ్ కూటమి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ముందే చెప్పిన వ్యక్తి సీఎం రేవంత్ రెడ్డి అని ఆయన కొనియాడారు. మంగళవారం ఆయన విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి మాచన్నగారి గైబులు ముదిరాజ్ తో మాట్లాడారు. ఏ ఎన్నికలు వచ్చినా టార్గెట్ పెట్టుకొని పని చేసే వ్యక్తి రేవంత్ రెడ్డి అని ఆయన ప్రశంసించారు. తెలంగాణ రాష్ట్ర సీఎంపై కాంగ్రెస్ అధినాయకత్వం పూర్తి నమ్మకం పెట్టుకుందని ఆయన గుర్తు చేశారు. కేరళంలో రాహుల్ గాంధీ ప్రచారానికి వెళ్లలేని సమయంలో తన బదులు సీఎం రేవంత్ రెడ్డిని ప్రచారానికి పంపించారని ఆయన స్పష్టం చేశారు. సీఎం ఎన్నికల వ్యూహంపై రాహుల్ గాంధీకి పూర్తి విశ్వాసం ఉండడంతో కేరళం ఎన్నికల ప్రచారానికి పంపించాడని ఆయన అన్నారు. కేరళం ఎన్నికలను తెలంగాణ సీఎం వర్సెస్ కేరళ సీఎంగా మార్చి ప్రచార హోరును జోరెత్తించారని ఆయన చెప్పారు. కేరళం ఎన్నికలకు స్ట్రాటజీ సహాయ సహకారం అందించిన వ్యక్తి సీఎం రేవంత్ అని ఆయన అన్నారు. ఎన్నికల ప్రచారానికి వెళ్ళే ముందు కేరళం పరిస్థితులపై పూర్తిగా అధ్యయం చేశారని ఆయన గుర్తు చేశారు. సీఎం రేవంత్ తో పాటు తన క్యాబినెట్ మంత్రులు సీతక్క శ్రీధర్ బాబు భట్టి పొంగులేటికి పలు కీలక ప్రచార బాధ్యతలను అప్పగిస్తూ విస్తృత ప్రచారం నిర్వహించిన అపర చాణక్యుడు సీఎం రేవంత్ రెడ్డి అని ఆయన కొనియాడారు. నీ పో మోనే విజయన్ అంటూ మలయాలి డైలాగ్ తో ప్రచారంలో హీటెక్కించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందని ఆయన అన్నారు. విజయన్ మీ టైం అయిపోయిందంటూ సీఎం ఘాటుగా విమర్శించారు అని ఆయన గుర్తు చేశారు. ఢిల్లీ కమ్యూనిస్ట్, త్రివేంద్రం కమ్యూనిస్టును తప్పక ఓడించాలని సిఎం సూచించారన్నారు. మోదీ విజయన్ ఒక్కటేనంటూ తీవ్ర విమర్శలు గుప్పించి హస్తం గెలుపుకు బాటలు వేశారని ఆయన అన్నారు. బిజెపి సిపిఎం మధ్య ఒప్పందం ఉండడంతోనే విజయం సర్కార్ జోలికి మోడీ ఎందుకు వెళ్లట్లేదని సీఎం ప్రశ్నించారని ఆయన తెలిపారు. 28 నెలల పాలనపై గణాంకాలతో లేఖ రాసి సీఎం తన చతురతను ప్రదర్శించారన్నారు. విజయన్ పై శబరిమల బంగారం చోరీ కేసులు ఉన్నాయని సీఎం గుర్తు చేశారని ఆయన చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి అగ్రెసివ్ ప్రచారాన్ని కాంగ్రెస్ అధినాయకత్వం కొనియాడుతున్నారని ఆయన అన్నారు.

# ఖమ్మం ప్రెస్ క్లబ్ లో అక్రమాలపై కలెక్టర్ కు ఫిర్యాదు

**- అవకతవకలకు తావులేకుండా అక్రిడిటేషన్లు కేటాయించాలి..**

**- టీడబ్ల్యూజేఎఫ్ వినతిపత్రం**



ఖమ్మం, మే 5( విజన్ ఆంధ్ర ) : ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గత పది సంవత్సరాలుగా జరుగుతున్న ఆర్థిక వ్యవహారాలపై ఆడిటింగ్ చేపట్టడంతో పాటు ప్రెస్ క్లబ్ నిర్వహణ పారదర్శకంగా సాగేందుకు ఎన్నికలు నిర్వహించాలని అలాగే అవకతవకలకు తావులేకుండా అర్హులందరికీ అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్ – హెచ్ – 2843), ఖమ్మం జిల్లా కమిటీ జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకరకు సోమవారం వినతిపత్రాలు సమర్పించింది. గత పది సంవత్సరాలుగా ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఓ రెండు యూనియన్లకు సంబంధించిన జర్నలిస్టులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, ప్రెస్ క్లబ్ నిర్వహణ పారదర్శకంగా ఉండకుండా చేస్తున్నారని తెలిపింది. ప్రెస్ మీట్ నిర్వాహకుల వివరాలు, ఆదాయం, ఖర్చులు వాటికి సంబంధించిన బిల్స్ చూపకుండా అవకతవకలకు పాల్పడుతున్నారని ఆరోపించింది. ప్రశ్నించిన వారిని టార్గెట్ చేస్తూ ప్రజాస్వామ్య బద్ధంగా ఉండాల్సిన ప్రెస్ క్లబ్ ను భ్రష్టు పట్టిస్తున్నారని, ప్రెస్ క్లబ్ పేరు చెప్పుకొని వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించింది. జర్నలిస్టు వృత్తికే మచ్చ తెస్తున్న ఇటువంటి వ్యవహారాలపై చర్యలు తీసుకోవాలని కోరింది. క్లబ్ నియమ నిబంధనల మేరకు ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన ఆడిటింగ్ చేయాల్సిందిగా టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది. ఖమ్మం ప్రెస్ క్లబ్ పై గుత్తాధిపత్యం చెలాయిస్తున్నవారు చివరకు కలెక్టర్ కు ప్రెస్ క్లబ్ పై ఉన్న అధికారమేంటని.. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టే వరకు పరిస్థితి వచ్చిందని టీడబ్ల్యూజేఎఫ్ టీడబ్ల్యూజేఎఫ్ బృందం కలెక్టర్ దృష్టికి తెచ్చింది. ఖమ్మం ప్రెస్ క్లబ్ నిర్వహణ సక్రమంగా సాగాలంటే ఆడిటింగ్ ప్రక్రియ చేపట్టడంతో పాటు నియమ నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని విజ్ఞప్తి చేసింది. అలాగే అక్రిడిటేషన్ ల కేటాయింపులో అవకతవకలకు తావు లేకుండా చూడాలని కోరింది. అనర్హులు ఏ ఒక్కరికీ అక్రిడిటేషన్ కేటాయించొద్దని, అర్హులకు అన్యాయం జరగకుండా చూడాలని టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి చేసింది. నిబంధనల పేరుతో పెద్ద పత్రికలను ఇబ్బందులు పెట్టొద్దని, రకరకాల సర్టిఫికెట్ల పేరుతో అక్రిడిటేషన్ లలో కోత విధించొద్దని కోరింది. డెస్క్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ లు ఇవ్వాలని విజ్ఞప్తి చేసింది. ఈ విషయమై రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి సైతం తీసుకువెళ్లినట్లు టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి చెప్పారు. స్పందించిన కలెక్టర్ డీపీఆర్వో, డీసీవోలకు చర్యల నిమిత్తమై ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దువ్వా సాగర్, ఆవుల శ్రీనివాస్, మానుకొండ రవికిరణ్, మధుశ్రీ, జానీపాషా, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, దగ్గుబాటి మాధవరావు, ఎన్. రామచంద్రమూర్తి, ఫయాజ్, అర్షద్, పాషా, గణేష్, కొరెకొప్పుల రాంబాబు, గోపి, కిరణ్, డి. రవికుమార్, ఉప్పలయ్య, వి. అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫాం సాగుకు రైతులు ముందుకు రావాలి

- జిల్లా కలెక్టర్ హరిత



అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి విజన్ ఆంధ్ర. మే:05 జిల్లాలోని ఆయిల్ ఫాం సాగు కోసం అర్హులైన రైతులు ముందుకు రావాలని ఆదిశగా అధికారులు రైతులకు అవగాహన పరచాలని కలెక్టర్ హరిత అన్నారు. మంగళవారం రోజు సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమములో భాగంగా ఏర్పాటు చేసిన రైతు వారం పై ఆసిఫాబాద్ నియోజక వర్గ స్థాయి సమావేశానికి అదనపు కలెక్టర్ రెవెన్యు యం. డెవిడ్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ కాండే అనిల్, ఆసిఫాబాద్ జైనూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్లు ఇరుకుల్ల మంగ, కుద్మేత విశ్వనాద్ , జిల్లా ఉద్యానవన శాఖ అధికారి నదిం, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటి తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆయిల్ ఫాం సాగుకు అనుకూల మైన వాతావరణం ఉందన్నారు. సాగు నీరు సౌకర్యం కలిగిన రైతులు ఆయిల్ ఫాం సాగుకు ముందుకు రావాలన్నారు. ప్రభుత్వం సబ్సిడీ కుడా అందిస్తుందని తెలిపారు. ఆయిల్ ఫాం సాగులో మొదటి నాలుగు సంవత్సరాలు అంతర్ పంటలను సాగు చేసుకోవచ్చాన్నారు. ఆయిల్ ఫాం సాగు ద్వారా రైతులు అధిక లాబాలను ఆర్జించవచ్చున్నారు. ఆయిల్ ఫాం పంటకు చీడ పురుగులు,పశువులు, కోతుల బెడద ఉండదన్నారు. సంప్రదాయ పంటలైన పత్తి, వరి కాకుండా ప్రత్యాన్మాయ పంటల సాగు పై ద్రుష్టి సారించాలన్నారు. కూరగాయల పంటలను సాగు చేసి అధిక లాభాలను అర్జించవచ్చున్నారు. ప్రస్తుతము ఇతర దేశాల నుండి వంట నూనెలను దిగుమతి చేసుకుంటున్నామని అదే ఆయిల్ ఫాం సాగు పెరిగితే ఇక్కడే వంట నునేలు చౌకగా దొరుకుతాయన్నారు. ప్రతి ఒక్క రైతు తమ కుటుంబానికి సరిపడే పంటలను కూరగాయలను పండించు కోవడం ద్వారా ఎలాంటి అనారోగ్య బారిన పడే అవకాసం ఉండదన్నారు. రైతులు అదిక సంఖ్యలో ఆయిల్ ఫాం సాగుకు ముందుకు రావాలన్నారు. అధికారులు సలహాలు, సూచనలను పరిగనలోనికి తీసుకోవాలన్నారు. అనంతరం ప్రత్యామ్నాయ పంటలను వేసి అందరికి ఆదర్శంగా నిలుస్తున్న రైతులను శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమములో రైతులు , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదాంకు పటిష్ట బద్రత

- జిల్లా కలెక్టర్ హరిత.

అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి విజన్ ఆంధ్ర. మే:05 జిల్లా కేంద్రంలో గల ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను బద్రపరిచిన గోదాం కు పటిష్ట బద్రత కల్పించడము జరుగుతుందని కలెక్టర్ హరిత అన్నారు. మంగళ వారం జిల్లా కేంద్రంలో గల ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను బద్రపరిచిన గోదాం ను నెలవారి తనిఖీలో భాగంగా సందర్శించి సి సి కెమెరాల పని తీరు, గేటుకు వేసిన సిలును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గోదాం వద్ద పటిష్ట బద్రత కల్పించడం జరుగుతుందని 24 గంటల పాటు సి సి కెమెరాల పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమములో ఎన్ని విభాగం సుపరిండేంట్ జమిల్, నాయబ్ తహసిల్దార్ శ్యాంలాల్, తదితరులు పాల్గొన్నారు.

# కిట్స్ వరంగల్, ఈఈఈ సీనియర్ ఫ్యాకల్టీ వీర్లపాటి రామయ్యకు పీహెచ్‌డీ ప్రదానం



హన్మకొండ జిల్లా ప్రతినిధి మే 05 ( విజన్ ఆంధ్ర ) : వరంగల్‌లోని కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్‌డబ్ల్యూ) ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ (ఈఈఈ) విభాగంలో 32 ఏళ్ల బోధన, పరిశోధన అనుభవం ఉన్న సీనియర్ ఫ్యాకల్టీ వీర్లపాటి రామయ్యకు, చెన్నైలోని వెల్ టెక్ రంగరాజన్ డాక్టర్ సగుంతల ఆర్&డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ పీహెచ్‌డీ పట్టాను ప్రదానం చేసినట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి తెలిపారు.మంగళవారం విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో, కిట్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి మాట్లాడుతూ, వీర్లపాటి రామయ్య “డీఈఏమాల్మ్‌క్విస్ట్ ఇండెక్స్ ఉపయోగించి భారతీయ విద్యుత్ పంపిణీ సంస్థల పనితీరు అంచనా“ అనే శీర్షికతో తన పీహెచ్‌డీ సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారని తెలిపారు. ఆయన చెన్నైలోని వెల్ టెక్ రంగరాజన్ డాక్టర్ సగుంతల ఆర్&డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీకి చెందిన ఈఈడీ ప్రొఫెసర్ డాక్టర్ పి. చంద్రశేఖర్ పర్యవేక్షణలో తన పరిశోధనను పూర్తి చేశారు.వీర్లపాటి రామయ్య, డేటా ఎన్వలప్‌మెంట్ అనాలిసిస్ ( డీఈఏ) మరియు మాల్మ్‌క్విస్ట్ ప్రొడక్టివిటీ ఇండెక్స్ ( ఎంపీఐ ) పద్ధతులను ఉపయోగించి భారతీయ విద్యుత్ డిస్కామ్‌ల కార్యాచరణ సామర్థ్యం మరియు ఉత్పాదకతను మూల్యాంకనం చేయడానికి ఈ పరిశోధనను నిర్వహించారు. ముఖ్య ఫలితాలు: చాలా డిస్కామ్‌లు గరిష్ట సామర్థ్య స్థాయిల కంటే తక్కువగా పనిచేస్తున్నాయని, ఇన్‌పుట్‌ను గణనీయంగా అధికంగా వినియోగించుకుంటున్నాయని మరియు అధిక అగ్రిగేట్ టెక్నికల్ & కమర్షియల్ ( ఏటి&సి ) నష్టాలను ఎదుర్కొంటున్నాయని ఈ విశ్లేషణ వెల్లడిస్తుంది. కార్యాచరణ సామర్థ్యంలో మోస్తరు మెరుగుదలలు కనిపించినప్పటికీ, సాంకేతిక పురోగతి క్షీణించింది, దీని ఫలితంగా మొత్తం ఉత్పాదకత పడిపోయింది. విస్తృత ప్రాంతీయ వ్యత్యాసాలు దేశవ్యాప్తంగా సంస్కరణల అమలులో అసమానతలను ఎత్తి చూపుతున్నాయి. సిఫార్సు: భారతదేశంలో ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న డిస్కామ్‌ల కోసం దశలవారీగా, ఏఐ–ఆధారిత డిజిటల్ పరివర్తనను సిఫార్సు చేస్తున్నాము. స్మార్ట్ మీటరింగ్ పైలట్‌లతో ప్రారంభమై, నష్టాల గుర్తింపు మరియు సేకరణ ఆప్టిమైజేషన్‌కు పురోగమించి, చివరకు రియల్–టైమ్ గ్రిడ్ నిర్వహణతో ముగిసే ఈ విధానం, వ్యయ–నష్టాల విషవలయాన్ని ఛేదించడానికి తక్కువ పెట్టుబడితో అధిక ప్రభావాన్ని చూపే మార్గాన్ని అందిస్తుంది. ఇటువంటి ూ×–ఆధారిత జోక్యం లేకుండా, సరఫరా సగటు వ్యయం మరియు వాస్తవ సగటు రాబడి మధ్య అంతరం (ూజూ–ూ== అంతరం) మరియు కార్యనిర్వహణ అసమర్థతలు తీవ్రమవుతాయి. అందువల్ల, ఆర్థిక స్థిరత్వం మరియు సుస్థిర వృద్ధి కోసం వ్యూహాత్మక ూ× స్వీకరణ అత్యవసరం అవుతుంది .సామాజిక ప్రాముఖ్యత: ఈ సిఫార్సులు విశ్వసనీయమైన విద్యుత్ సరఫరాకు, ఆర్థిక నష్టాల తగ్గింపునకు, మరియు సేవా నాణ్యత మెరుగుదలకు మద్దతు ఇవ్వడంతో పాటు, కాన్ఫరెన్స్ ఆఫ్ ది పార్టీస్ (కాపీ 26) కింద భారతదేశం చేసుకున్న వాతావరణ కట్టుబాట్లకు మరియు 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మారాలనే దార్శనిక తకు కూడా దోహదపడతాయి. ఆయన ఇంకా ఇలా అన్నారు.ఈ సందర్భంగా రాజ్యసభ ఎంపీ మరియు కిట్స్ వరంగల్ ఛైర్మన్ కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు, కోశాధికారి పి. నారాయణ రెడ్డి, యాజమాన్య సభ్యులు ఇ. వెంకట్రామ్ రెడ్డి, మరియు మాజీ హుస్నాబాద్ నియోజక వర్గం ఎమ్మెల్యే & కిట్స్ వరంగల్ అదనపు కార్యదర్శి వోడితాల సతీష్ కుమార్ మరియు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి, ఇంధన విధాన రంగంలో, ముఖ్యంగా భారతదేశంలోని విద్యుత్ డిస్కామ్‌ల పనితీరు మూల్యాం కనంపై సమాజానికి మరింత అవసరమైన పరిశోధన చేస్తున్నందుకు ఆయనను అభినందించి, ప్రశంసించారు. ఈ సందర్భంగా, చెన్నైలోని వెల్ టెక్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలో పిహెచ్.డి పట్టా పొందిన వీర్లపాటి రామయ్యకు కిట్స్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. కోమల్ రెడ్డి, పరిపాలనా అధికారి ప్రొఫెసర్ పి. రమేష్ రెడ్డి, నిట్ వరంగల్ ప్రొఫెసర్ డాక్టర్ బి.ఎల్.ఎన్. రాజు, కిట్స్ వరంగల్ అకడమిక్ కౌన్సిల్, డీన్లు అందరూ, విభాగాధి పతులు అందరూ, అధ్యాపకులు, సిబ్బంది మరియు రసాయన శాస్త్ర అసోసియేట్ ప్రొఫెసర్ & పి.ఆర్.ఓ డాక్టర్ డి. ప్రభాకర చారి అభినందనలు తెలిపారు.

# ‘ఉపా‘ కేసులో బద్రి, రాజేందర్‌లకు విముక్తి

**- “నిషేధిత జాబితాలో లేని పార్టీ పేరిట కేసులా?“**
**పులి సత్యనారాయణ నిశిత వాదన**
**“పుస్తకాలు చదవడం నేరమా..?**
**సాహిత్యంపై అక్రమ ముద్ర వేస్తారా..?“**
**- “అక్రమ మైనింగ్‌పై కలం పట్టినందుకే రాజేందర్‌పై కక్ష సాధింపు!“ డా. జిలుకర శ్రీనివాస్**
**- “ప్రశ్నించే గొంతుకైన బద్రీ‘ఉపా‘ ఉచ్చు ఉద్యమకారుడిని అణచివేసే కుట్ర!“**



హన్మకొండ జిల్లా ప్రతినిధి మే 05 ( విజన్ ఆంధ్ర ) అక్రమ నిర్బంధాలు, కక్షపూరిత కేసులు ప్రజాస్వామ్య గొంతుకను నొక్కలేవని మరోసారి నిరూపితమైంది. గత కొంతకాలంగా ఉత్కంఠ రేపిన కంచెర్ల బద్రి, దామెర రాజేందర్‌లపై నమోదైన ఉప (ఉపా) కేసును హనుమకొండ జిల్లా సెషన్స్ కోర్టు కొట్టివేసింది. సాక్ష్యాధారాలు లేని ఆరోపణలతో బనాయించిన ఈ కేసు నిలబడదని స్పష్టం చేస్తూ, గౌరవ న్యాయమూర్తి శ్రీమతి మంత్రి రామకృష్ణ సునీత నిందితులను నిర్దోషులుగా ప్రకటిస్తూ సంచలన తీర్పునిచ్చారు.పోలీసుల కథనం ప్రకారం.. మావోయిస్టు పార్టీ జగన్ వర్గం పేరుతో ఒక వ్యాపారిని బెదిరించి డబ్బులు వసూలు చేయాలని చూశారన్నది ప్రధాన ఆరోపణ. కాళోజీ కూడలిలో తనిఖీలు నిర్వహిస్తుండగా ఉస్మానియా వర్సిటీ పీహెచ్‌డీ స్కాలర్, అప్పటి డీఎస్‌యూ నాయకుడు కంచెర్ల బద్రి, జర్నలిస్టు దామెర రాజేందర్ పారిపోతుండగా పట్టుకున్నామని, వారి వద్ద మావోయిస్టు లెటర్ ప్యాడ్‌లు, విప్లవ సాహిత్యం లభించాయని పోలీసులు ఉపా చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ కేసులో నిందితుల తరఫున ప్రముఖ సీనియర్ న్యాయవాది పులి సత్యనారాయణ, డాక్టర్ జిలుకర శ్రీనివాస్ బలమైన వాదనలు వినిపించారు. “పోలీసులు చెబుతున్న మావోయిస్టు పార్టీ పేరు అసలు నిషేధిత జాబితాలోనే లేదు. ఇక సాహిత్యం అంటారా..? పోలీసులు జప్తు చేశామంటున్న పుస్తకాలు చాలావరకు నా ఆఫీసులోనే ఉన్నాయి. చదవడం నేరం ఎలా అవుతుంది..?“ అని ఆయన ప్రశ్నించారు. “ఇది ముమ్మాటికీ కక్షసాధింపు చర్య. విద్యార్థి సమస్యలపై గళమెత్తుతున్న మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు కంచెర్ల బద్రిని, వరంగల్‌లో సాగుతున్న అక్రమ మైనింగ్‌పై కలం ఎత్తిన జర్నలిస్టు దామెర రాజేందర్‌ను భయభ్రాంతులకు గురిచేయడానికే ఈ తప్పుడు కేసులు మోపారు.“ అని న్యాయస్థానానికి వివరించారు. ఉభయ పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, పోలీసుల ఆరోపణల్లో పసలేదని తేల్చి చెప్పింది. నిందితులపై మోపిన సెక్షన్లకు తగిన ఆధారాలు చూపడంలో ప్రాసిక్యూషన్ విఫలమవడంతో, వారిని నిర్దోషులుగా విడుదల చేస్తూ తీర్పునిచ్చింది.

“సత్యమే జయించింది..!“

తీర్పు అనంతరం కంచెర్ల బద్రి, దామెర రాజేందర్ మాట్లాడుతూ.. ఈ తీర్పును స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా పనిచేస్తున్న వారిపై ‘ఉపా‘ వంటి కఠిన చట్టాలను ప్రయోగించి నోరు నొక్కే ప్రయత్నం చేయడం దుర్మార్గమని, చివరకు న్యాయమే గెలిచిందని అన్నారు. ఈ తీర్పు అక్రమ కేసులకు వ్యతిరేకంగా పోరాడుతున్న పౌర సమాజానికి ఒక పెద్ద ఊరటగా నిలిచింది. కంచెర్ల బద్రి మలిదశ తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించగా, దామెర రాజేందర్ జర్నలిస్టుగా సామాజిక అక్రమాలను ఎండగడుతున్నారు.

# సాగు విధానాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలి..

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**




సూర్యాపేట మే 05:(విజన్ ఆంధ్ర) : జిల్లాల్లో వ్యవసాయ, ఉద్యానవన శాఖల సమన్వయంతో సాగు విధానాల్లో విప్లవాత్మక మార్పులు రావాలని, ముఖ్యంగా రైతులకు అధిక ఆదాయం అందించే పంటలపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖల ఆధ్వర్యంలో పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో నిర్వహించిన రైతు వారం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.వ్యవసాయం కేవలం సాంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా, రైతులకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచే విధంగా ఆధునీకరణ చెందాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. ఉద్యానవన మరియు వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి, క్షేత్రస్థాయిలో రైతుల్లో అవగాహన పెంపొందించాలని ఆయన సూచించారు. ప్రస్తుతం మార్కెట్‌లో ఆయిల్ పామ్‌కు ఉన్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని సాగు విస్తీర్ణాన్ని భారీగా పెంచాలని కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఆసక్తి ఉన్న రైతులను గుర్తించి, ఇప్పటికే సాగు చేస్తున్న తోటలకు ‘ఫీల్డ్ విజిట్‘ చేయించాలని, తద్వారా సాగు పద్ధతులు, వచ్చే లాభాలపై వారికి ప్రత్యక్ష అవగాహన కల్పించాలని సూచించారు. మండలాల వారీగా లక్ష్యాలను నిర్దేశించుకుని, లబ్ధిదారుల జాబితాను తక్షణమే సిద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లాలో నీటి వసతి పుష్కలంగా ఉన్న నేపథ్యంలో, కూరగాయల సాగును లాభసాటిగా మార్చాలని కలెక్టర్ పేర్కొన్నారు. కూరగాయల సాగులో ఆధునిక పద్ధతులు, వ్యవసాయ యంత్రీకరణను జోడించి శ్రమను తగ్గించి దిగుబడిని పెంచాలని తెలిపారు.. కృషి విజ్ఞాన కేంద్రం (కెవికె) ఆధ్వర్యంలో రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా చూడాలన్నారు. నీటి పొదుపుతో పాటు సాగు వ్యయం తగ్గించేందుకు సాంకేతికతను వాడాలని సూచించారు. పర్యావరణానికి మేలు చేసే, తక్కువ ఖర్చుతో కూడిన నానో యూరియా వాడకంపై విస్తృత ప్రచారం చేయాలి. ఇందులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (పీఏసీఎస్) చొరవ చూపి రైతులకు చేరువ చేయాలని కలెక్టర్ తెలిపారు.వరి ఒక్కటే కాకుండా, మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల వైపు రైతులను ప్రోత్సహించాలని , ప్రతి అధికారి క్షేత్రస్థాయిలో రైతులతో సమన్వయం చేసుకుంటూ, వారికి అదనపు ఆదాయం కల్పించడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి మాట్లాడుతూ సాంప్రదాయ పంటలకు స్వస్తి చెప్పి, అధిక ఆదాయాన్నిచ్చే ఆయిల్ ఫామ్ సాగు వైపు రైతులు మొగ్గ చూపాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణరెడ్డి పిలుపునిచ్చారు. ఆయిల్ ఫామ్ ఒకసారి నాటితే దాదాపు 25 నుండి 30 ఏళ్ల వరకు నిరంతర ఆదాయాన్ని ఇస్తుందని తెలిపారు. వరి వంటి పంటలతో పోలిస్తే పెట్టుబడి తక్కువని, కూలీల సమస్య కూడా ఉండదని రైతులకు వివరించారు. రైతులు పండించిన గెలలను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ఇప్పటికే నిర్దేశిత కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకుందని, అంతర్జాతీయ మార్కెట్ ధరలకు అనుగుణంగా రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని, దళారీల ప్రమేయం ఉండదని భరోసా ఇచ్చారు. మార్కెట్ కమిటీ ద్వారా రైతులకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, ఎరువులు మరియు మార్కెటింగ్ సహాయం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. ఆసక్తి ఉన్న రైతులు ఉద్యానవన శాఖ అధికారులను సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా హార్టికల్చర్ నాగయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి, జిల్లా మార్కెట్ అధికారి నాగేశ్వర శర్మ, కెవికె సైంటిస్ట్ నరేష్, తహసిల్దార్ కృష్ణయ్య, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గోవులను రక్షించే క్రమంలో చట్టాలను అతిక్రమించ వద్దు

**- -వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్**

హన్మకొండబ్యూరోచీఫ్( విజన్ఆంధ్ర )ఏప్రిల్ 5 : గోవులఅక్రమ రవాణాను అడ్డుకునే క్రమంలకో చట్టాలను అతిక్రమించ వద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ సూచించారు. మూగ జీవాల అక్రమ రవాణాకు సంబంధించిన నిబంధనలు, చట్టపరమైన అంశాలపై వరంగల్ కమిషనరేట్ పరిధిలోని గో రక్షణ కమిటీలతో వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం కమిషనరేట్ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా మూగ జీవాల అక్రమ రవాణాకు నియంత్రణకై తీసుకోవాల్సి న చర్యలపై గో రక్షణ సమితి సభ్యులను పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ వరంగల్ కమిషనరేట్ పరిధిలో గోవుల అక్రమ రవాణను అడ్డుకునేందుకుగాను వరంగల్ పోలీస్ కమిషనరేట్ సరిహద్దుల్లో ప్రత్యేక చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి నిరంతం వాహన తనిఖీలు నిర్వహించబడుతాయని. ఇందుకోసమని ప్రత్యేకంగా పోలీస్ అధికారులు, సిబ్బందిని నియమించడం జరిగిందని. అదే విధంగా గోవుల అక్రమ రవాణా జరుగుతున్నట్లుగా సమాచారం వుంటే తక్షణే పోలీసులకు సమాచారం అందించాలి కాని గోవులను రక్షించాలనే క్రమంలో గో రక్షణ కమిటీ సభ్యులు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవద్దని. ముఖ్యంగా ఇదే సమయంలో అక్రమంగా గోవుల తరలిస్తున్న వాహనాలను అడ్డుకు నేందుకు రక్షణ కమిటీ సభ్య లు వాహ నాలపై రవాణా చేస్తున్న వాహనాన్ని వెంబడిస్తూ వేగంగా వాహనాలను నడపటం చాలా ప్రమాదకరమని, అలాగే అక్రంగా మూగ జీవాలను తరలిస్తున్న వాహనాలను అడ్డుకునే సమయంలో నిందితులు దాడులకు పాల్పడే అవకాశాలతో పాటు శాంతి భద్రతలు సమస్యలు రావచ్చని, మీరు కూడా ప్రమాదంలో పడే అవకాశాలు వున్నాయని, ఇకపై




స్థానికంగా వున్న గో రక్షణ కమిటీ సభ్యుల ఫోన్ నంబర్లను స్థానిక పోలీసులతో షేర్ చేసుకోవడం ద్వారా నకలీ ఫోన్ కాల్స్‌ను కట్టడి చేయవచ్చని, దీని ద్వారా త్వరితగతిన గోవులను రక్షించే అవకాశం కలుగుతుందని. మూగ జీవాలను అక్రమంగా తరలించే వారిని పట్టుకోవడం పోలీసుల బాధ్యతని, ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తెసుకోబడుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ సమావేశంలో డిసిపిలు అంకిత్‌కుమార్, రాజమహేంద్ర నాయక్, దార కవిత, ట్రైనీ ఐపిఎస్ మనిషా నేహ్రా,ఏసిపిలు జితేందర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, భీంశర్మ, సతీస్‌బాబు, రవీందర్ రెడ్డితో పాటు ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్.ఐలు, గో రక్షణ, బంజరంగ్, విశ్వహిందు పరిషత్‌కు చెందిన ప్రతినిధులు పాల్గోన్నారు.

# రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చని కాంగ్రెస్

**- కాంగ్రెస్ మోసాలను ప్రజలకు తెలిపేందుకే రైతు సదస్సు**
**- బీఆర్ఎస్ నేతలు బండా ప్రకాష్, దయాకర్ రావు, వినోద్, వినయ్ భాస్కర్**



హనుమకొండ జిల్లా ప్రతినిధి మే 05 ( విజన్ ఆంధ్ర ) : రైతుల విషయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీ లు అమలు అన్నింటిని విస్మరించిందని, రైతులను గాలికి వదిలివేసిందని శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాష్ ఆరోపించారు. హంటర్ రోడ్ రైతు సంగ్రామ సదస్సు వేదిక వద్ద మంగళవారం బీఆర్ఎస్ నేతలతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. కేసీఆర్ హయాంలో వ్యవసాయం పండుగగా మారిందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దండగ గా మారింద న్నారు. రాష్ట్రంలో రైతుల పక్షాన బీఆర్ఎస్ పోరాడు తోందన్నారు. రైతు సంగ్రామ సదస్సు కు పోటీగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు మేళాలు ఏర్పాటు చేశార న్నారు, తమ సదస్సుకు అనేక అవరోధాలు అడ్డం కులు సృష్టించారన్నారు. అవగాహన లేని కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ గురించి మాట్లాడుతు న్నారన్నారు. రైతులకు మద్దతుగా సదస్సు పెడుతుంటే మా కార్యకర్తలు కట్టిన పార్టీ తోరణాలు, ఫ్లెక్సీలు తొలగిస్తున్నారన్నారు. ప్రత్యేక తెలంగాణ కోసం బీఆర్ఎస్ పోరాడిందన్నారు. కేసీఆర్ నాయకత్వంలో వ్యవసాయం పండుగలా మారి 3 లక్షల కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిందన్నారు. కేసీఆర్ రైతులను రాజు చేయాలని చూశారన్నారు. రైతుల విషయంలో కాంగ్రెస్ హామీల అమలు అన్ని విస్మరించిందన్నారు. రాష్ట్రంలో పంటల కొనుగోళ్లు లేవని మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ ఆరోపించారు. రైతుల కోసమే రైతు సంగ్రామ నిర్వహిస్తున్నామని దీనికి కేటీఆర్ హాజరవుతున్నారని అన్నారు. కాంగ్రెస్ మోసాలపై బీఆర్ఎస్ పోరాడుతుందని, ప్రజలకు వివరిస్తుంద న్నారు. మాజీ మంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ తెలంగాణ రైతుల గోసను ప్రపంచానికి తెలియజేసేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. రైతు రుణ మాఫీ కి 36,000 కోట్లు అవసరం అయితే 18,000 కోట్లు వేసి చేతులు దులుపుకున్నారన్నారు. కేసీఆర్ రైతు బంధు వరి నాట్ల ముందు ఇచ్చారని, ఇప్పుడు అతీగతీ లేదన్నారు.మొక్కజొన్న పంట కొనుగోళ్లు చేపట్టడం లేదన్నారు.దమ్ముంటే వరంగల్ మార్కెట్ కు రండి అని సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు కొనుగోళ్ల సెంటర్ లకు వెళ్ళారా అని ప్రశ్నించారు. రైతు సమ్మేళనాలు కాదు.. రైతు సంక్షేమానికి పాటు పడాలన్నారు.మాజీ ఎంపీ వినోద్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ఎన్నికల సమయంలో రైతు డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలు గుర్తు చేసేందుకే నిర్వహిస్తున్నా మన్నారు. కేసీఆర్ రైతు బంధు పథకాన్ని కేంద్రం, మోడీ సర్కార్ పీఎం కిసాన్ పథకంగా అమలు చేస్తున్నారన్నారు. కేసీఆర్ పథకాలను కేంద్రం ఇప్పటికే అమలు చేస్తోందన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పథకాల అమలు విస్మరించారన్నారు. ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఆ హామీలు అమలు చేయడంలో నిర్లక్ష్యం చేసిందన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులకు జరిగిన అన్యాయాన్ని ప్రజలకు ప్రజలు వివరిస్తున్నామన్నారు. తెలంగాణ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిం చడానికి బీఆర్ఎస్ పోరాడుతుందన్నారు. రైతు సంగ్రామ సదస్సుకు వచ్చే రైతుల అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు కాంగ్రెస్ పోటీ కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. రాబోయే రోజుల్లో కేసీఆర్ ప్రభుత్వం వస్తుందన్నారు. ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ రైతు సంగ్రామ సదస్సు రేపు ఉదయం 9 గంటలకు ప్రారంభం అవుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం రైతుల పంటలను కొనుగోలు చేయడం లేదన్నారు. పంటల సమయంలో యూరియా ఇవ్వలేదన్నారు. పండిన తర్వాత పంటలను కొనుగోలు చేయడం లేదన్నారు. మొక్కజొన్న రైతులు నెల రోజులుగా పంట కొనుగోళ్ల కోసం కొనుగోలు కేంద్రాల వద్ద ఎదురు చూస్తున్నారన్నారు. మాజీ శాసనసభ్యుల నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ రైతుల సదస్సును విజయవంతంగా నిర్వహిస్తా మన్నారు. పోలీసులను అడ్డుపెట్టుకుని నాయకులను అరెస్ట్ చేసి సదస్సును కార్యక్రమాన్ని ఫెయిల్ చేయాలని చూస్తున్నారన్నారు. ఏది ఏమైనా సదస్సు నిర్వహించి తీరుతామన్నారు. మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూ కేసీఆర్ రైతు పక్షపాతి అన్నారు. రైతులకు కేసీఆర్ ఎంతో చేశారన్నారు. నాడు కాంగ్రెస్ రైతు డిక్లరేషన్ సమయంలో తాను రాహుల్ గాంధీ పాల్గొన్నాన న్నారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ ఉపముఖ్యమంత్రి టి. రాజయ్య, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్,నాగుర్ల వెంకటేశ్వర్లు, మర్రి యాదవ రెడ్డి,వాసుదేవ రెడ్డి, హరిరమదేవి, సాంబారి సమ్మరావు తదితరులు పాల్గొన్నారు.




# నేడు పెన్నోలేసుని బ్రహ్మ రథోత్సవం

ఉరవకొండ మే 5 (విజన్ ఆంధ్ర) : పెనిఖ్నులంలో వెలసిన శ్రీ లక్ష్మి నరసింహాస్వామి వారి బ్రహ్మరథోత్సవం బుధవారం అంగరంగ వైభవంగా భక్తుల నడుమ జరుగనుంది. ఈ రథోస్తవానికి ఆలయ అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఈఓ రమేష్ బాబు తెలిపారు.

# సూర్యప్రభ వాహనం పై నరసింహుడు దర్శనం



**ఉరవకొండ మే 5 (విజన్ ఆంధ్ర ):** మండల పరిధిలోని పెన్నోహోబిలం లో వెలసిన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవంలో భాగంగా మంగళవారం స్వామి వారు సూర్య ప్రభ వాహనం పై భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయం చుట్టూ భక్తులు పెద్ద ఎత్తున హాజరై మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈఓ రమేష్ బాబు, ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.